


# న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com
www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 85 వెల : 4 సోమవారం 10 మార్చి 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

- ఛాంపియన్స్ ట్రోఫీ టీమిండియా కైవసం ఫైనల్లో కివీస్ చిత్తు
- రోహిత్ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆదుకున్న శ్రేయస్, అక్షర్
- దేశవ్యాప్తంగా అంబరాన్నంటిన అభిమానుల సంబరాలు
- టీమిండియాకు ప్రధాని మోడీ, సిఎం రేవంత్ అభినందనలు

ప్రతిష్ఠాత్మకమైన ఐసిసి వన్డే ఛాంపియన్స్ ట్రోఫీని టీమిండియా సొంతం చేసుకుంది. ఆదివారం దుబాయ్ వేదికగా న్యూజిలాండ్‌తో చివరి వరకు ఆసక్తికరంగా జరిగిన ఫైనల్లో భారత్ 4 వికెట్ల తేడాతో జయకేతనం ఎగురవేసింది. ఈ క్రమంలో గతంలో ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో కివీస్ చేతిలో ఎదురైన పరాజయానికి ప్రతీకారం తీర్చుకుంది. 12 ఏళ్ల తర్వాత ఈ టోర్నీలో టీమిండియా విజేతగా నిలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 50 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 251 పరుగులు చేసింది. తర్వాత లక్ష్యఛేదనకు దిగిన టీమిండియా 49 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. దీంతో దేశవ్యాప్తంగా అభిమానులు సంబరాల్లో మునిగి పోయారు. రోడ్లపైకి వచ్చి టపాసులు కాలుస్తూ, స్వీట్లు పంచుకుని ఆనందాన్ని వ్యక్తపరిచారు. భారత విజయంపై రాష్ట్రపతి ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహా పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. టీమిండియాకు అభినందనలు తెలిపారు.




వివరాలు 2లో

బలహీన వర్గాల రిజర్వేషన్లను పురిటిలోనే

# గొంతు నొక్కే కుట్రలు

ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



/హైదరాబాద్, మార్చి 09: బలహీన వర్గాల రిజర్వేషన్లకు సంబంధించి పురిటిలోనే గొంతు నొక్కాలని సాగుతున్న కుట్రలను బీసీలంతా శక్తియుక్తులు ప్రదర్శించి తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చెప్పారు. బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడానికి దేశంలోనే మొట్ట మొదటగా తెలంగాణలో పునాది రాయి పడిందన్నారు. 17వ అఖిల భారత పద్మ శాలి, 8వ తెలంగాణ పద్మశాలి సంఘం

మిగతా 2లో...

## వాణిజ్య సంబంధాల బలోపేతానికే టారిఫ్ కట్స్.. ట్రంప్ ఒత్తిడేం లేదు..!



న్యూఢిల్లీ ,మార్చి 09: భారత్ అధికంగా సుంకాలు వసూలు చేస్తోందన్న విషయాన్ని తాను బహిరంగంగా లేవనెత్తడం వల్లే ఆ దేశం సుంకాలను తగ్గించేందుకు అంగీకరిం చిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పుకోవడంపై భారత్ స్పందించింది. ట్రంప్ వ్యాఖ్యలను భారత అధికారిక వర్గాలు తోసిపుచ్చాయి. సుంకాల తగ్గింపు చర్యలు నిజమే అయినా ట్రంప్ ఒత్తిడి ఈ నిర్ణయం తీసుకోలేదని తెలిపాయి. అభివృద్ధి చెందిన దేశాలతో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకోవడానికే ఈ చర్యలు తీసుకున్నట్లు చెప్పాయి.గతంలో చేసుకున్న ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాల నేపథ్యంలో వరుసగా ఆస్ట్రేలియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, స్విట్జర్లాండ్, నార్వే లాంటి దేశాలపై భారత్ సుంకాలను తగ్గించిందని అధికార వర్గాలు వెల్లడించాయి. ఇప్పుడు ఐరోపా సమాఖ్యతో, యూకేతో పలు

మిగతా 2లో...



## తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారు

/హైదరాబాద్, మార్చి 09:తెలంగాణలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులను ఆ పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. నాలుగు స్థానాల్లో ఒక స్థానాన్ని సీపీఐకి కేటాయించింది. మిగిలిన మూడు స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులుగా అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, విజయశాంతి

మిగతా 2లో...

## 11న బీఆర్ఎస్ శాసనసభా పక్ష సమావేశం



/హైదరాబాద్, మార్చి 09:రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో తెలంగాణ భవన్‌లో మంగళవారం (మార్చి 11) మధ్యాహ్నం ఒంటి గంటకు బిఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం జరగనుంది. ఈ మేరకు ఆదివారం బిఆర్ఎస్ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ప్రధాన ప్రతిపక్ష నేత కె.చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి బిఆర్ఎస్ ఎంఎల్ఎలు, ఎంఎల్సిలు హాజరుకానున్నారు. ఈ నెల 12 నుంచి ప్రారంభం కానున్న రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై సంబంధించి బిఆర్ఎస్ ఎంఎల్ఎలు, ఎంఎల్సిలకు కెసిఆర్ దిశా నిర్దేశం చేయనున్నారు. ఈసారి అసెంబ్లీ సమావేశాలకు ప్రధాన ప్రతిపక్ష నేత కెసిఆర్ హాజరుకావాలని నిర్ణయంతీసుకున్నట్లు సమాచారం.

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా

# దాసోజు శ్రవణ్..



/హైదరాబాద్, మార్చి 09:బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ పేరు ఖరారైంది. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. రేపు ఉదయం దాసోజు శ్రవణ్ నామినేషన్ వేయనున్నారు. నామినేషన్ ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఆదేశించారు.రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతున్నాయి. ఆయా స్థానాలకు ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. 10వ తేదీ వరకు దరఖాస్తుకు అవకాశం కల్పించింది.

## అడ్‌హాక్ జడ్జీల నియామకానికి సిఫార్సులకు కేంద్రం నిరీక్షణ

2లో ▶

## యుద్ధ ప్రతిపాదికన ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక..



# కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్..

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ఒకరి మృతదేహం లభ్యం.. !

అచ్చంపేట, మార్చి 9 : దోమల పెంట ఎస్-ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాదంలో చిక్కుకు న్న 8 మంది కార్మికుల ఆచూకీ కోసం 16 రోజులుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నది. అయితే టన్నెల్ లోపల చివరి భాగంలో టీబీఎం మిషన్ కింద ఒక కార్మికుడి మృతదేహం లభ్యమైందని రెస్క్యూ బృందాల ద్వారా తెలిసింది. ఒక చేయి బయట పడటంతో అట్టి మృతదేహం బయటకు తీయడానికి మట్టిని తవ్వుతున్నారు. సాయంత్రం వరకు మరో రెండు మృతదేహాలు బయటపడే అవకాశాలు కనిపిస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. 12 సంస్థలకు చెందిన రెస్క్యూ బృందాలు మూడు షిఫ్టులుగా టన్నెల్‌లోకి వెళ్లి సహాయక చర్యలు చేపడుతున్నారు. రాత్రి వెళ్లిన రెస్క్యూ బృందానికి ఒక కార్మికుడి మృతదేహం కనిపించడంతో వెలికి తీస్తున్నారు. మరో రెండు మృతదేహాలు అక్కడే ఉండొచ్చని తవ్వకాలు జరుపుతున్నారు. అయితే అధికారులు మృతదేహం లభ్యమైన విషయాన్ని గోప్యంగా ఉంచారు. ఇంకా బయటకు చెప్పడం లేదు. లోపలికి వెళ్లిన రెస్క్యూ బృందం ఒక మృతదేహాన్ని గుర్తించి ఉదయం బయటకు వచ్చినట్లు తెలిసింది. **అంబులెన్సుల ద్వారా నాగర్ కర్నూల్ ఆసుపత్రికి..** బయటకు తీసిన మృతదేహాలను అంబులెన్సుల

మిగతా 2లో...

## చేనేత రుణాల మాఫీ

- చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



/హైదరాబాద్, మార్చి 09:చేనేత కార్మికుల రుణాల మాఫీ చేస్తూ నేతన్నలకు ప్రజాపాలన ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు లక్ష రూపాయలలోపు రుణాలు కలిగి ఉన్న చేనేత కార్మికుల రుణాలను మాఫీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు(జీవోనెం.56) జారీచేసింది. ఈ సందర్భంగా చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ చేనేత పరిశ్రమకు పునర్జీవం కోసం ప్రభుత్వం

మిగతా 2లో...

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## వాణిజ్య సంబంధాల బలోపేతానికే టారిఫ్ కట్స్.. ట్రంప్ ఒత్తిడేం లేదు..!

(మొదటి పేజీ తరువాయి)

ఒప్పందాల కోసం చర్చలు జరుగుతున్నాయని, ఈ క్రమంలోనే అగ్రరాజ్యంతో వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడానికి సుంకాలను తగ్గించాలని న్యూఢిల్లీ నిర్ణయం తీసుకుందని తెలిపారు. అంతేతప్ప అమెరికా భారత్‌పై విధించనున్న సుంకాల భయంతో కాదని అన్నారు.అయితే.. వ్యవసాయ ఉత్పత్తులు మినహా అన్ని వస్తువులపై సుంకాలను తగ్గించాలని అమెరికా భారత్‌ను కోరింది. వాస్తవానికి భారత్‌కు అమెరికా అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. గత ఏడాది ఇరుదేశాల మధ్య వాణిజ్యం రికార్డు స్థాయిలో 118.2 బిలియన్ డాలర్లకు చేరుకుంది. 2030 నాటికి దీన్ని 500 బిలియన్ డాలర్లకు చేర్చాలనే లక్ష్యంతో భారత్ ముందుకు వెళ్తోంది.కాగా భారత్, చైనా సహా పలు దేశాలపై భారీ సుంకాలు విధించనున్నట్లు ట్రంప్ పలుమార్లు చెప్పారు. భారత్‌ను టారిఫ్ కింగ్‌గా అభివర్ణి స్తూ.. భారత్ తన వస్తువులపై భారీగా సుంకాలు విధిస్తోందని ఆరోపించారు. ఏప్రిల్ 2న భారత్, చైనా దేశాలపై తాము విధించే సుంకాలు అమెరికా దశను మార్చనున్నాయని అన్నారు.

## కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్..

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా నాగర్ కర్నూల్ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి సొంత రాష్ట్రాలకు పంపించేందుకు జిల్లా కలెక్టర్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ రఘునాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. రాత్రి రెవెన్యూ అధికారులు నాగర్ కర్నూల్ నందు హాస్పిటల్ కి వెళ్లి అంబులెన్సులను, సిబ్బందిని అలర్ట్ చేశారు.ఆదివారం ఎప్పుడైనా మృతదేహాలు బయటకు వస్తాయని డాక్టర్లు, సిబ్బంది, అంబులెన్సులు రెడీగా ఉండాలని అలర్ట్ చేశారు. టన్నెల్ లోపల భారీగా శిథిలాలు, మట్టి, బురద చేరడంతోపాటు మరో పక్క భారీగా నీళ్లు ఉబికి వస్తుండటంతో రెస్క్యూ ఆపరేషన్‌కు ఇబ్బందిగా మారింది. మృతదేహాలను వెలిగితీసేందుకు అధికారులు, రెస్క్యూ బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నారు.తవ్వుతున్న క్రమంలో దుర్వాసన వస్తుందని చెబుతున్నారు. కేరళకు చెందిన రెండు క్యాడవర్ డాగ్స్ లతో స్క్వాడ్ బృందం టన్నెల్లోకి మరోసారి లోపలికి వెళ్లారు. లోపల క్యాడవర్ డాగ్స్, జీపీఆర్ డేటా ఆధారంగా గుర్తించిన స్థలాల్లో తవ్వకాలు జరుపగా ఒక మృతదేహం లభ్యం కావడంతో మిగిలిన మృతదేహాలను కూడా గుర్తించడానికి మరోసారి క్యాడవ ర్ డాగ్స్ బృందం లోపలికి వెళ్లారు. ఒక మృతదేహం బయట పడటంతో సహాయక చర్యలను మరింత వేగవంతం చేశారు.

## చేనేత రుణాల మాఫీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రయత్నాలు చేపట్టిందని, అందులో భాగంగా తొలిదశలో నేతన్నలకు ఉన్న లక్ష లోపు రుణాలను మాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో చిన్నచూపుకు గురైన చేనేత రంగాన్ని ఏడాది కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి గాడిలో పెట్టేందుకు అనేకమైన విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. చేనేత ఉత్పత్తులను ప్రభుత్వమే కొనుగోలు చేయడం ద్వారా నేతన్నలకు నిరంతర ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని ,దీంతో వారి జీవనోపాధి మెరుగుపడడమే కాకుండా చేనేత పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వ నిర్ణయం దోహదం చేస్తుందన్నారు. చేనేత రంగంలో వస్తున్న సాంకేతిక అంశాలను ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ చేసుకునేవిధంగా కొండ లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ సంస్థను ఏర్పాటుచేసుకోవడంతో పాటు వేములవాడ, రాజన్న సిరిసిల్ల జిల్లాలో యార్న్ డిపో స్థాపించి వాటికి రూ.50 కోట్ల కార్పస్ ఫండ్ మంజూరు చేసిన విషయాన్ని మంత్రి తుమ్మల గుర్తు చేశారు. అదేవిధంగా తెలంగాణ చేనేత అభయహస్త పథకం అమలుచేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నేతన్న చేయూత పథకం ద్వారా రూ,290.09 కోట్లతో 36,133 మంది చేనేత కార్మికులకు లబ్ధి చేకూర్చామని, టెస్కో సంస్థకు రూ.494.48 కోట్లు విడుదల చేసి చేనేత సహకార సంఘాలు, ఎస్ఎస్ఐ, మాక్స్ సంస్థలకు పెండింగ్ చెల్లింపులు చేశామని మంత్రి వివరించారు.

## నేడు గ్రూప్- 1 అభ్యర్థుల ప్రొవిజనల్ మార్కుల వివరాలు వెల్లడి

/హైదరాబాద్, మార్చి 09:రాష్ట్రంలో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి నిర్వహించిన రాత పరీక్షల్లో అభ్యర్థులు పొందిన అభ్యర్థులు సాధించిన ప్రొవిజినల్ మార్కుల వివరాలను టిజిపిఎస్సి సోమవారం ప్రకటించనున్నది. గ్రూప్ -1 పోస్టుల భర్తీకి నిర్వహించిన ప్రధాన పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం ముగిసింది. అభ్యర్థులు సాధించిన మార్కుల ఆధారంగా 1:2 నిష్పత్తిలో మెరిట్ జాబితా వెల్లడికి టిజిపిఎస్సి తుది పరిశీలన కొనసాగి స్తోంది. ముందుగా గ్రూప్ 1 ప్రధాన పరీక్షలలో అభ్యర్థుల మార్కులను వెల్లడించి, ఆ తరువాత అభ్యంతరాలున్న వారి నుంచి రీ కౌంటింగ్‌కు దరఖాస్తులు స్వీకరిస్తుంది. ఆ ప్రక్రియ ముగిసిన తర్వాత 1:2 నిష్పత్తిలో జాబితాను కమిషన్ వెల్లడించనుంది. కాగా, అక్టోబర్ 21 నుంచి 27 వరకు జరిగిన గ్రూప్- 1 ప్రధాన పరీక్షలకు 21,093 మంది అభ్యర్థులు

## బలహీన వర్గాల రిజర్వేషన్లను పురిటిలోనే గొంతు నొక్కే కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

తప్పులెక్కడ ఉన్నాయో చెప్పడం లేదు. విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో రిజర్వేషన్లు వస్తే పరిపాలన బీసీల చేతుల్లోకి వెళుతుందని, వారి హక్కులను కాలరాయాలని అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించి మీ అభ్యున్నతి కోసం పాటుపడుతా, రాజకీయంగా, విద్య, ఉద్యోగ పరంగా పిల్లల భవిష్యత్తు, వృత్తుల కోసం, వృత్తుల్లో నైపుణ్యం పెంచుకోవడం వంటి ఉజ్వల భవిష్యత్తు కోసం అవసరమైన ప్రణాళికలతో వస్తే ప్రభుత్వం అండగా నిలబడుతుంది. మీ హక్కులలో గట్టిగా సమిష్టిగా నిలబడండి. స్వర్గీయ కొండాలక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కోసం సర్వస్వం త్యాగం చేశారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీకి సాధించుకోవడమే కాకుండా దానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టుకున్నాం. ఆసిఫాబాద్ మెడికల్ కాలేజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టాలన్న విజ్ఞప్తిని పరిశీలించి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. తెలంగాణ సాధనలో తెలంగాణ పునర్నిర్మాణంలో పద్మశాలీల పాత్ర మరువలేనిది. ఈరోజు అనేక మందికి రాజకీయ నిలువనీడనిచ్చింది పద్మశాలీలే, రైతన్నలకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నామో నేతన్నలకు కూడా ఈ ప్రభుత్వం అంతే ప్రాధాన్యతనిస్తుంది. రాష్ట్రంలో స్వయం సహాయ సంఘాల్లో 65 లక్షల మంది సభ్యులకు ఏటా రెండు నాణ్యమైన చీరలు ఇవ్వాలని నిర్ణయించాం. అందుకు అవసరమైన రూ.1 కోటి 30 లక్షల చీరలను తయారు చేసే బాధ్యత పద్మశాలీలకు అప్పగించాలని నిర్ణయించాం అన్నారు. గత ప్రభుత్వం బకాయి పెట్టిన బతుకమ్మ చీరల బకాయిలు, కరెంటు బకాయిలు, బీమా డబ్బులను ఈ ప్రభుత్వం చెల్లించిందన్నారు. సోలాపూర్‌లో మన పద్మశాలీ సోదరులే అక్కడ స్థిరపడ్డారు. అక్కడ మార్కండేయ భవన నిర్మాణం కోసం రూ.1 కోటి మంజూరు చేస్తున్నాం అన్నారు. సోలాపూర్, బీవాండి, వర్లి వంటి అనేక ప్రాంతాల్లో మన సిరిసిల్ల సోదరులు స్థిరపడ్డారని పేర్కొంటూ ముఖ్యమంత్రి బీసీలు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం సమిష్టిగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ తో పాటు పద్మశాలీ నేతలు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

పేర్లను ఖరారు చేసినట్టు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యేల కోటా నుంచి ఐదు ఎమ్మెల్సీల ఎన్నికకు ఈ నెల 10వ తేదీలోగా నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంది. ఎమ్మెల్యేల సంఖ్యాబలం ఆధారంగా మూడు కాంగ్రెస్‌కు, ఒకటి బిఆర్ఎస్ కు వస్తాయి. ఐదో స్థానం కోసం ఎంఐఎంతోపాటు మరికొన్ని ఓట్లు అవసరమవుతాయి. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారు ఓట్లు వేస్తే కాంగ్రెస్‌కు నాలుగో సీటు లభించే అవకాశం ఉన్నా సుప్రీంకోర్టులో కేసు నేపథ్యంలో ఈ ఎమ్మెల్యేలు ఎలాంటి వైఖరి తీసుకుంటారన్నది చూడాల్సి ఉంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తమకు ఎమ్మెల్సీ స్థానం ఇవ్వాలని సీపీఐ కోరింది. సీపీఐ అగ్ర నాయకత్వం కూడా కాంగ్రెస్ ముఖ్య నాయకులతో మాట్లాడారు. దీంతో ఆ పార్టీకి ఒక స్థానం కేటాయించారు. అభ్యర్థి ఎంపికపై ఇప్పటికే సీపీఐ రాష్ట్ర కార్యవర్గం చర్చిస్తోంది. ఆ పార్టీ తరపున ఎమ్మెల్సీ ఆశావహుల్లో నెల్లికంటి సత్యం యాదవ్, చాడ వెంకటరెడ్డి ఉన్నారు. సీపీఐ అభ్యర్థిని ప్రకటించే అవకాశముంది.మూడు స్థానాలకు ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించిన టీడీపీ : టీడీపీ లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక విషయంలో ఉత్కంఠకు తెరపడింది. పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర కసరత్తు తర్వాత మూడు స్థానాలకు ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించారు. కావలి గ్రీష్మ(ఎస్సీ), బీద రవిచంద్ర (బీసీ), బీటీ నాయుడు (బీసీ)కు అవకాశం కల్పించారు. సోమవారంతో నామినేషన్ గడువు ముగియనుండటంతో ఎంపికైన అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సిద్ధం చేసుకుంటున్నారు.

## భారత్‌కు యుద్ధం ముప్పు



న్యూఢిల్లీ ,మార్చి 09: రెండు పొరుగు దేశాల నుంచి ఏక కాలంలో భారత్‌కు యుద్ధం ముప్పు పొంచి ఉందని ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో సైనిక సన్నద్ధత, సరిహద్దుల వెంబడి పరిస్థితులు, బంగ్లాదేశ్ తదితర అంశాలపై అడిగిన ప్రశ్నలకు ద్వివేది సమాధానం ఇచ్చారు. భారత్‌కు వ్యతిరేకంగా చైనా, పాకిస్తాన్ కుమ్మక్కు అవుతున్నాయని ఆయన నర్మగర్భంగా వ్యాఖ్యానించారు. ఉగ్రవాదానికి కేంద్ర బిందువు అయిన పాక్ మన పొరుగున ఉన్న ఏ దేశంతోనైనా సన్నిహిత సంబంధాలు పెట్టుకోవడం ఆందోళనకరమని ఆర్మీ చీఫ్ అన్నారు.ఎందుకంటే ఆ దేశాన్ని కూడా పాక్ ఉగ్రవాద చర్యలకు ఉపయోగించుకునే అవకాశం ఉండడమేనని ఆయన అన్నారు. చైనాలో తయారైన సైనిక ఉత్పత్తులను పాక్ వినియోగిస్తోందని, కుమ్మక్కుకు సంబంధించి ఇప్పుడు ఉన్న పరిస్థితి ఇది అని ఆయన చెప్పారు. ఆ రెండు దేశాల మధ్య కుట్రపూరిత సంబంధాలు ఉన్నాయన్న వాస్తవాన్ని భారత్ అంగీకరించక తప్పదని ఆయన స్పష్టం చేశారు. బంగ్లాదేశ్‌కు సంబంధించి ఇప్పుడే ఒక నిర్ణయానికి రావడం తొందరపాటు అవుతుందని ఆయన అన్నారు. అయితే, భారత్, బంగ్లాదేశ్ మధ్య సైనిక బంధం బలంగానే ఉందని ద్వివేది తెలిపారు.

## యుద్ధ ప్రతిపాదికన ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక..



/హైదరాబాద్, మార్చి 09:తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మరింత వేగం పెంచాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా యుద్ధ ప్రతిపాదికన లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు.రెండు, మూడు రోజుల్లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఆదివారం రాత్రి మంత్రి తన నివాసంలో రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లా పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ "ఇందిరమ్మ పాలనలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల ను నిర్మించి ఇవ్వడమే ఈ ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వ లక్ష్యాలకు, ఆలోచనల ప్రకారం కలెక్టర్లు పనిచేయాలి. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో కలెక్టర్లు మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలి. ఇందిరమ్మ ఇండ్ల పథకం పై కలెక్టర్లకు ఏమైనా సందేహాలు ఉంటే నేరుగా తనను సంప్రదించాలి. కాలయాపన చేయకూడదు. లబ్ధిదారుల ఎంపికలో స్థానిక శాసన సభ్యుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకొని కలెక్టర్ లే తుది నిర్ణయం తీసుకోవాలి. ఎంపికలో నిరుపేదలకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలి. నిర్మాణం పూర్తి అయిన 2 బిహెచ్కే ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేయాలి. అసంపూర్తిగా ఉన్న వాటిని కాంట్రాక్టర్లు పూర్తి చేయని పక్షంలో లబ్ధిదారులే పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలి

## ఐసీసీ వన్డే ఛాంపియన్స్ ట్రోఫీ-2025 విజేత ఇండియన్ క్రికెట్ టీంకి అభినందనలు: మంత్రి పొన్నం ప్రభాకర్



/హైదరాబాద్: ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 లో కప్ సాధించిన టీమ్ ఇండియా కు మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు తెలిపారు. దుబాయ్ లో జరిగిన ఫైనల్ భారత్ విజయం సాధించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఛాంపియన్స్ ట్రోఫీ ఆద్యంతం జట్టు సమిష్టిగా పోరాడుతూ విజయం సాధించిందని కొనియాడారు. కెప్టెన్ రోహిత్ శర్మ బృందానికి మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. దుబాయ్ లో న్యూజిలాండ్ తో ఎంతో ఉత్కంఠ భరితంగా సాగిన ఐసీసీ ఛాంపియన్స్ ఫైనల్ మ్యాచ్ లో టీమ్ ఇండియా ఘన విజయం సాధించటం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు.

## అడ్‌హాక్ జడ్జీల నియామకానికి సిఫార్సులకు కేంద్రం నిరీక్షణ



/న్యూఢిల్లీ ,మార్చి 09: పెండింగ్ కేసుల సంఖ్య పెరుగుదల దృష్ట్యా హైకోర్టుల్లో అడ్‌హాక్ న్యాయమూర్తుల నియామకానికి సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చి నెలపైనే కాగా కేంద్ర ప్రభుత్వానికి అభ్యర్థుల పేర్లతో ఆయా హైకోర్టుల నుంచి ఇంకా ప్రతిపాదనలు అందలేదు. 18 లక్షలకు పైగా క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉండడాన్ని సుప్రీం కోర్టు పరిగణనలోకి తీసుకుని తమ మంజూరు సంఖ్యలో పది శాతానికి మించకుండా అడ్‌హాక్ న్యాయమూర్తులను నియమించుకోవడానికి హైకోర్టులకు సుప్రీం కోర్టు జనవరి 30న అనుమతి ఇచ్చింది. కేసుల పెండింగ్‌ను తట్టుకోవడానికి హైకోర్టుల్లో అడ్‌హాక్ జడ్జీలుగా విశ్రాంత న్యాయమూర్తుల నియామకానికి రాజ్యాంగంలోని 224ఎ అధికరణం అనుమతిస్తోంది.అడ్‌హాక్ జడ్జీల నియామకం నిమిత్తం ఆయా హైకోర్టు (హెచ్‌సి) కొలీజియాల నుంచి ఎటువంటి సిఫార్సూ కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖకు అందలేదని అభిజ్ఞ వర్గాలు తెలిపాయి. నిర్దేశిత ప్రక్రియ ప్రకారం, హెచ్‌సి జడ్జీలుగా నియామకానికి అభ్యర్థుల పేర్లతో ఆయా హైకోర్టు కొలీజియాలు సిఫార్సులను న్యాయ మంత్రిత్వశాఖలోని జస్టిస్ విభాగానికి పంపుతాయి. ఆ సిఫార్సులను సుప్రీం కోర్టు కొలీజియానికి పంపే ముందు అభ్యర్థులకు సంబంధించిన ఇతర వివరాలను ఆ విభాగం చేరుస్తుంది. ఆ తరువాత ఎస్‌సి కొలీజియం తుది నిర్ణయం తీసుకుని, ఎంపిక చేసిన వ్యక్తులను న్యాయమూర్తులుగా నియమించేందుకు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తుంది. కొత్తగా నియుక్తుడైన జడ్జీ 'నియామక పత్రం'పై రాష్ట్రపతి సంతకం చేస్తారు. అడ్‌హాక్ జడ్జీల నియామకం ప్రక్రియ దాదాపు ఒకే విధంగా ఉంటుంది. కాకపోతే నియామక పత్రంపై రాష్ట్రపతి సంతకం చేయరు. కానీ, అడ్‌హాక్ జడ్జీల నియామకానికి రాష్ట్రపతి ఆమోదాన్ని కోరతారు.




టీమిండియా చరిత్ర సృష్టించింది. పటిష్టమైన న్యూజిలాండ్‌ను ఓడించి సగర్వంగా ఛాంపియన్స్ ట్రోఫీని సాధించింది (%×అం జం చీఓ%). రోహిత్ శర్మ సారథ్యంలో వరుసగా రెండో ఐసీసీ ట్రోఫీని గెలుచుకుంది. కోట్లాది మంది అభిమానులను మురిపించింది. ఓపెనర్‌గా బరిలోకి దిగిన రోహిత్ శర్మ (83 బంతుల్లో 76) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడి ఛేజింగ్‌ను సులభం చేశాడు. మిడిలార్డర్‌లో శ్రేయస్ అయ్యర్ (48), అక్షర్ పటేల్ (29), కేఎల్ రాహుల్ (34) రాణించడంతో టీమిండియా టార్గెట్‌ను ఛేదించింది252 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియాకు కెప్టెన్ రోహిత్ శర్మ అద్భుతమైన ఆరంభాన్ని అందించాడు. శుభ్‌మన్ గిల్ (31)తో కలిసి తొలి వికెట్‌కు ఏకంగా 105 పరుగులు జోడించాడు. టీమిండియా విజయం లాంఛనమే అనుకున్న దశలో శాంట్నర్ తొలి బ్రేక్ ఇచ్చాడు. గ్లెన్ ఫిలిప్స్ పట్టిన అద్భుతమైన క్యాచ్‌కు గిల్ అవుటయ్యాడు. ఆ వెంటనే కోహ్లీ (1)ని బ్రేస్‌వెల్ వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. ఆ తర్వాత కొద్ది సేపటికే రోహిత్.. రచిన్ బౌలింగ్‌లో స్టంప్ అవుటయ్యాడు.ఆ తర్వాత అయ్యర్, శ్రేయస్ మరోసారి చక్కటి సమన్వయంతో భాగస్వామ్యం నెలకొల్పారు. 60 పరుగులకు పైగా భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ తర్వాత వేగంగా ఆడే క్రమంలో హార్దిక్ పాండ్యా (18) అవుటయ్యాడు. ఆ తర్వాత కేఎల్ రాహుల్ (34 నాటౌట్), జడేజా (9 నాటౌట్) లాంఛనాన్ని పూర్తి చేశారు. న్యూజిలాండ్ బౌలర్లలో శాంట్నర్, బ్రేస్‌వెల్ రెండేసి వికెట్లు పడగొట్టారు. రచిన్ రవీంద్ర, జేమీసన్ ఒక్కో వికెట్ తీశారు. అంతకు ముందు టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 251 పరుగులు చేసింది. డారెల్ మిచెల్ (63), బ్రేస్‌వెల్ (53), రచిన్ రవీంద్ర (37), గ్లెన్ ఫిలిప్స్ (34) కీలక పరుగులు చేశారు. టీమిండియా బౌలర్లలో వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ రెండేసి వికెట్లు దక్కించుకున్నారు. రవీంద్ర జడేజా, మహమ్మద్ షమీ ఒక్కో వికెట్ తీశారు.

# డా.మహానంద చౌదరి ఔదార్యం అభినందనీయం

**రంజాన్ సందర్భంగా పలు ముస్లిం కుటుంబాలకు కిట్లు పంపిణీ హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్**



మిర్యాలగూడ 09 మార్చి,( న్యూస్ 9
నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన డాక్టర్ మహానంద చౌదరీ ఔదార్యం అభినందనీయమని నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్,హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ పేర్కొన్నారు.ప్రతి ఏడాది పలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లు పంపిణీ చేస్తూ ఆయన ఆదర్శంగా నిలుస్తున్నారు. తాజాగా 10 ముస్లిం కుటుంబాలకు తన వంతుగా 8 వేల రూపాయల విలువ చేసే రంజాన్ కిట్లను డాక్టర్ మహానంద చౌదరితో కలిసి ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ ద్వారా అందజేశారు. శనివారం మిర్యాలగూడ పట్ట ణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ముస్లిం మహిళలకు రంజాన్ కిట్లను పంపిణీ చేసిన అనంతరం హమీద్ షేక్ మాట్లాడారు. రంజాన్ ఉపవాస దీక్షలను ముస్లిం సోదరసోదరీమణులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకొవాలని,ప్రతీ ఒక్కరిపై అల్లా అనుగ్రహం ఉండాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీను,జాని పాషా, వహీద్ తోపాటుగా పాల్గొనడం జరిగింది.

# చర్లగుడిపాడు స్వేచ్ఛ లేదు పాడు

**రజకులను అణిచివేతకు గురి చేస్తున్న.. గ్రామ నాయకులు..! హెూం మంత్రి దృష్టికి.. రజక సమస్యలుప్రభుత్వ కార్యాలయంలో.. రజక మహిళలకు అవమానం..?చలో చర్లగుడిపాడు కార్యక్రమం - త్వరలో**



న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-
గురజాల నియోజకవర్గం, చర్లగుడిపాడు గ్రామంలో రజకులు పై జరుగుతున్న దుర్మా ర్గాలు, అక్రమాలు,అణిచివేత పట్ల గల మెత్తిన స్థానిక రజక యువకుడు,స్వతంత్ర అభ్యర్థి కోయ రామారావు గ్రామంలో రజ కులకు జరుగుతున్న అన్యాయాన్ని ఏపీ హెూం మంత్రి, రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న రజక నాయకులందరి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని ఆదివారం కోయ రామారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్ర జల చేత ప్రజల కొరకు ప్రజల కోసం పని చేయాల్సిన పాలకులు వారి అనుమతులు లేనిదే ఎక్కడ ఏ పనులు జరగవు, చేయించుకోలేరన్న చందంగా వ్యవహరి స్తున్నారని విమర్శి ంచారు. ఇక ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు చూడబోతే స్థానిక నాయకులు చెప్పిన మాటే వారికి వేదం అన్నట్టుగా అధికారుల వ్యవహార శైలి ఉందని మండిపడ్డారు . గ్రామంలోని కొందరు నాయకులు రజకులను బెదిరిస్తూ?,భయపెడుతూ? వారి స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నారని మండిపడ్డారు. త్వరలో చలో చర్లగుడిపాడు అనే కార్యక్రమం ద్వారా యావత్ రజక జాతి తరలివచ్చి బాధితులకు అండగా నిలుస్తారని తెలిపారు. రజక నాయకులందరూ కలిసి హెూం మంత్రి వంగలపూడి అనిత దృష్టికి సమస్యను తీసుకు వెళ్లిన అనంతరంమరిన్నివిషయాలుతెలియజేస్తామనిఅన్నారు

# నేతాజీ మెమోరియల్ పాఠశాల యొక్క 1990-91వ, పూర్వ విద్యార్థుల సమ్మేళనం





మిర్యాలగూడ 09 మార్చి,( న్యూస్ 9 )
నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో గల నేతాజీ మెమోరియల్ ప్రైవేట్ పాఠశాల యొక్క 1990-91వ,సంవత్సరపు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఆదివారం ఘనంగా నిర్వహించి ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆనాటి విద్యార్థిని,విద్యార్థులు శ్రీపతి శ్రీనివాస్ వరలక్ష్మి, రఘునాథం,చంద్రశేఖర్,రామచంద్ర రావు, శంకర్ సార్,జగదీశ్వర్ విద్యాసాగర్, నామాల రవి,వినయ్ శ్రీనివాస్, కుమార్, పరశురాం,రవి,వినయ్, నాగేంద్ర ప్రసాద్, అదృష్టరావు, చంద్రశేఖర్ ,మంజుల ,అరుణ, శ్రీదేవి, చంద్రకళ,సునీత, మల్లేశ్వరి, శ్రీదేవి, లక్ష్మి, నాగలక్ష్మి,నీరజ,గౌరీ శంకర్, నాగరాజు,నాగేందర్ ఆనాటి మరియు ప్రస్తుత అధ్యాపక బృందంతో పాటుగా తదితరులు పాల్గొనడం జరిగింది.

# నరసరావుపేటలో పలు నూతన ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబ





న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-
నరసరావుపేట పట్టణంలో 60 అడుగుల రోడ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన షాజ్ బిర్యానీ ఫ్యామిలీ రెస్టారెంట్ ను నరసరావుపేట శాసన సభ్యులు చదలవాడ అరవింద బాబు ప్రారంభించారు.నరసరావుపేట పట్టణంలో పల్నాడు రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆవుల వారి విందు భోజనం ఫ్యామిలీ రెస్టారెంట్ ను నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు ప్రారంభించారు. ఆవుల వారి ఆధ్వర్యంలో యువతతో కలిసి ఉత్సాహంగా ఎమ్మెల్యే చదలవాడ ను ఘనంగా ఆహ్వానించారు.నరసరావుపేట పట్టణం గుంటూరు రోడ్ లో నరసరావుపేట తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరి శేఖర్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహా సోలార్ పవర్స్ ప్రారంభోత్సవానికి నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు పాల్గొని ప్రారంభించారు.చిలకలూరిపేట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన లీలావతి హాస్పటల్ ను నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు పాల్గొని ప్రారంభించారు హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ కృష్ణదేవరాయలు కాపు కళ్యాణ మండపం శంకుస్థాపన కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు వారి సతీమణిసుధారాజేశ్వరితో పాల్గొని మండపం నిర్మాణ శంకుస్థాపన చేశారు. మం డపం కమిటీ సభ్యులను ఎమ్మెల్యే చదల వాడఅభినందించారు. మండప నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని కోరారు.

# అరోగ్య సలహాలు,వేసవి కాలంలో వచ్చే వ్యాధులు అనారోగ్య సమస్యలు జాగ్రత్తలు

**ఆరోగ్య అవగాహన కర్త: జోరిగే సైదా కోటేశ్వరరావు**



న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరగడంతో పలు రకాల ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. దాహం, డీహైడ్రేషన్, వడదెబ్బ, జీర్ణ సమస్యలు, చర్మ వ్యాధులు వంటి సమ స్యలు వేడికి సంబంధించిన ప్రతికూల ప్రభా వాలుగా కనిపిస్తాయి.వేసవి కాలంలో ఎక్కువగా వచ్చే ఆరోగ్య సమస్యలు1 .డీహైడ్రేషన్ వడదె బ్బఅధిక ఉష్ణోగ్రతల వల్ల శరీరంలో నీటి శాతం తగ్గిపోతుంది, దాంతో శరీరానికి అవసరమైన ఎలక్ట్రోలైట్స్ లోపించి అలసట, తలనొప్పి, వడదెబ్బ వచ్చే అవకాశం ఉంటుంది.ఎండలో ఎక్కువసేపు ఉన్నప్పుడే కాకుండా, తగినంత నీరు తాగకపోయినా డీహైడ్రేషన్ సమస్య ఏర్పడుతుంది. 2,ఆస్తమా ఊపిరితిత్తుల సమస్యలువేసవిలో గాలి పొల్యూషన్ ఎక్కువగా ఉండడం వల్ల ఆస్తమా శ్వాసకోశ వ్యాధులు ఎక్కువగా ప్రభావితం అవుతాయి.ధూళి, పొగ, పొల్యూషన్ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఉండటాన్ని నివారించాలి.ఆస్తమా ఉన్నవారు తమ వెంట ఇన్హేలర్ మెడిసిన్స్ తప్పనిసరిగా ఉంచుకోవాలి. 3,చర్మ సమస్యలు అలర్జీలు చెమట అధికంగా కారడం వల్ల చర్మం మురికతో ముడిపడి ఫంగల్ ఇన్ఫెక్షన్లు, రాషెస్ ఏర్పడతాయి.శోభి మచ్చలు (తినియా వెర్సి కలర్) వేసవిలో అధికంగా ప్రబలతాయి.యూవీ రేడియేషన్ కారణంగా చర్మం కమిలిపోవడం, సన్‌బర్న్, మచ్చలు ఏర్పడే ప్రమాదం ఉంది.విరేచనాలు కలరా.వేసవిలో భోజనం త్వరగా పాడవడం, నీటి కాలుష్యం పెరగడం వల్ల విరేచనాలు, కలరా వంటి సమస్యలు వస్తాయి.రహదారి పక్కన ఉన్న ఆహారం, కలుషితమైన నీరు తాగడం వల్ల బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశముంది. మూత్రనాళ ఇన్ఫెక్షన్లు కిడ్నీ సమస్యలువేసవిలో నీటి తగ్గుదల వల్ల మూత్రంలో మలినాలు పేరుకుని యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్లు సోకే అవకాశంఉంటుంది.తగినంత నీరు తాగకపోతే కిడ్నీ రాళ్లు ఏర్పడే అవకాశం కూడా ఎక్కువ. వేసవి జాగ్రత్తలు నివారణ చర్యలురోజూ కనీసం 3-4 లీటర్ల నీరు తాగాలి. ఒకసారి ఉడికించిన లేదా ఫిల్టర్ చేసిన నీరు తాగాలి. పొడిగా, వేడిగా ఉండే ఆహారాన్ని తగ్గించి, పండ్లు, కూరగాయలు ఎక్కువగా తినాలి. పొల్యూషన్ ఎక్కువగా ఉన్న ప్రదేశాలకు వెళ్లినప్పుడు మాస్క్ ధరించడం ఉత్తమం. పొడిపోతే ఊపిరితిత్తుల సమస్యలున్నవారు వైద్యుల సూచనల ప్రకారం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఎక్కువ నీరు తాగాలి, ఎక్కువ ఉప్పు ఉన్న ఆహారాన్ని తగ్గించాలి. ఎండలో ఎక్కువసేపు ఉండడం వల్ల సన్‌బర్న్, డీహైడ్రేషన్ సమస్యలు వస్తాయి, కాబట్టి సన్‌స్క్రీన్ వాడడం, హాట్ టైమ్‌లో బయటికి వెళ్లకుండా ఉండటం మంచిది. హైడ్రేటింగ్ ఫుడ్స్ (కాకర, దోసకాయ, ముజ్జిగ, కొబ్బరి నీరు) తినడం వల్ల వేడి తగ్గుతుంది."ఆరోగ్యమే మహాభాగ్యం" వేసవిలో ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, సరైన జాగ్రత్తలు తీసుకుని ఆరోగ్యంగా ఉండండి.

# సావిత్రిబాయి పూలే 128వ,వర్ధంతిని విజయవంతం చేయండి

**ఈ నెల 10న,సోమవారం ఉదయం 10:30 గంటలకు మిర్యాలగూడ బీసీ భవనంలో జరిగే కార్యక్రమానికి పెద్ద ఎత్తున బీసీ బహుజనలు హాజరు కావాలి - బీసీ జేఏసీ కో- కన్వీనర్ దాసరాజు జయరాజు పిలుపు.**




మిర్యాలగూడ 09 మార్చి,( న్యూస్ : 9 )
సావిత్రిబాయి పూలే 128వ,వర్ధంతి సందర్భంగా నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ జ్యోతిరావు పూలే బీసీ భవన్ లో సోమవారం ఉదయం 10:30 గంటలకు ఘ నంగా చదువుల తల్లి, సంఘసంస్కర్త, మహిళా అభ్యున్నతకి,బడుగు-బలహీన వర్గాల పేదల బ్రతుకుల్లో వెలుగులు నింపి తన జీవితాన్ని సంఘసేవకే త్యాగం చేసిన ఆ మహాతల్లికి మిర్యాలగూడ జేఏసీ ఆధ్వర్యంలో ఘణ నివాళులు అర్పించటానికి తలపెట్టిన ఈ కార్యక్రమానికి బిసి బంధువులందరూ పెద్ద సంఖ్యలో హాజరై ఘన నివాళులు అర్పించాలని బడుగు బలహీన వర్గాల ప్రజలకు బీసీ జేఏసీ కో- కన్వీనర్ దాసరాజు జయరాజు విజ్ఞప్తి చేయడం జరిగింది. అలాగే ఈ మధ్యకాలంలో బీసీ హక్కుల కొరకు పోరాటం చేసే వారిపై చోటు చేసుకుంటున్న అనేక అణిచివేత సంఘటనలపై పలు అంశాలను చర్చించటానికి మరియు బీసీ వాదంతో భవిష్యత్తులో బలమైన ఉద్యమ కార్యాచరణ కొరకు ఏ విధంగా ముందుకు కొనసాగాలి అనే అంశాలపై చర్చించడానికి బీసీల వాదనను బలపరిచి రాబోయే రోజుల్లో బీసీ బహుజన రాజ్యం సాధించుకోవడానికి మేధావుల సలహా సూచనలు అందించడానికి తప్పకుండా బీసీ బహుజనలుహాజరుకావాలని విజ్ఞప్తి చేయడంజరిగింది.

# దాతల సహకారంతో పేదలకు అన్నదానం



**1416 వ రోజుగా పేదలకు అన్నదానం**




వేములవాడ :
తెలంగాణలో ప్రసిద్ధపుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంతో పాటు పట్టణంలోని ప్రముఖ ఆలయాల ముందు యాచకులకు, అన్నార్తులకు, అభాగ్యులకు, పేదలకు దాతల సహకారంతో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యాన్నదానం కార్యక్రమం కొనసాగుతుంది.దాతల సహకారంతో 1416 వ రోజుగా ఆదివారం వేములవాడ పట్టణంలోని లక్ష్మీగణపతి కాంప్లెక్స్ వద్ద, రాజన్న, భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అన్నదాతలు నరాల మల్లేశం- అరుణ దంపతులు, నరాల మహేష్- సరిత దంపతులు, నరాల శ్రీహిత, నరాల శ్రీ సహర్ష్, శాశ్వత అన్నదాతలు జువ్వాడి స్నేహలత- వెంకటేశ్వర రావు దంపతులు, ప్రతాప స్వప్న- సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్- జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ- సాంబశివు దంపతులు, దేవరాజు -ఉమ బాల చందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు ప్రజ్ఞ -శరత్ చంద్ర దంపతులు, శిరీష- సాయిచంద్ర దంపతులు, శర్వాణి- రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ల సహాయ సహకారాలతో అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్ట్ ప్రతినిధులు వెల్లడించారు. పేదలకు అన్నదాన కార్యక్ర మానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించా లని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.
ఈ అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వొడ్యాల వేణు, నాగుల చంద్రశేఖర్, పొలాస రాజేందర్ చల్లా సత్తయ్య, సగ్గు రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

# సీఐటీయూ అంటేనే కార్మికులకు భరోసా

- **కార్మికుల పక్షాన ఎర్రజెండా**
- **సీఐటీయూ ద్వారానే కార్మికులకు న్యాయం**
- **సీఐటీయూలో భారీగా కార్మికులు చేరికలు**
- **సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు, కిర్బీ యూనియన్ అధ్యక్షులు చుక్కా రాములు**






పటాన్ చెరు : కార్మికుల కష్ట సుఖాలలో ఎర్రజెండా అండగా ఉంటుందని, సీఐటీయూ అంటేనే కార్మికులకు ఒక భరోసా అని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు, కిర్బీ యూనియన్ అధ్యక్షులు చుక్కా రాములు అన్నారు. ఆదివారం పటాన్ చెరు పట్టణంలోని శ్రామిక భవన్ లో జరిగిన కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాలకు చెందిన కార్మికులు సీఐటీయూలో చుక్కా రాములు సమక్షంలో పెద్ద ఎత్తున చేరారు. ఈ సందర్భంగా జసీఐటీయూ ద్వారానే కార్మికులు హక్కులు సాధించుకోవడం జరుగుతుందని అన్నారు. చారిత్రాత్మకమైన వేతన ఒప్పంధాలు సీఐటీయూ ద్వారానే సాధ్యమవుతుందని ఆయన చెప్పారు. కిర్బీ పరిశ్రమలో కూడా సీఐటీయూ ద్వారా అనేక చట్టపరమైన సౌకర్యాలు సాధించడం జరిగిందని, భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలు సాధించడం జరుగుతుందని కార్మికులకు భరోసా ఇచ్చారు. కార్మికులందరూ ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రాజయ్య, యూనియన్ నాయకులు వివిఎస్ రాజు, తలారి శ్రీనివాస్, మల్లేష్, లక్కన్, మహేశ్వర్ రెడ్డి, రాములు, ప్రవీణ్, మధు, రాజేష్, వెంకట్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సోషల్ మీడియాలో జాతీయవాద ప్రభావం కీలకం





కరింనగర్ : సోషల్ మీడియా సంగమం ప్రోగ్రాం లో వక్తలు నవత దేశ్ పాండే, ప్రదీప్ కుమార్ సోషల్ మీడియాలో జాతీయవాద ప్రభావం కీలకంగా మారిందని ప్రముఖ యూట్యూబర్, జర్నలిస్ట్ నవత దేశ్ పాండేఅన్నారు.సమాచార భారతి కల్చరల్ అసోసియేషన్ కరింనగర్ శాఖ ఆధ్వర్యంలో సోషల్ మీడియా సంగమం ప్రోగ్రాం ఆదివారం స్థానిక పాండురంగ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో 'భారతీయ సమాజంలో స్త్రీ" అనే అంశం పై జర్నలిస్ట్ నవత మాట్లాడారు. ఆడవారిని గౌరవించే సుసాంప్రదాయం కేవలం హిందూధర్మంలోనే ఉందని ,భారతీయ మహిళలు ప్రపంచంలోని అన్ని సాంప్రదాయాలలోని మహిళల కన్నా ఆదర్శవంతమైనవారని చెప్పారు.ప్రస్తుతం భారతీయ సంస్కృతీ సాంప్రదాయాల మీద సామాజిక మాధ్యమాలలో విషప్రచారం జరుగుతోందని , దానిని ఎదుర్కోడానికి ప్రతీ మహిళ వీరనారి ఝాన్సీలక్ష్మీభాయి లాగా శక్తిస్వరూపిణిలా మారి తప్పుడు ప్రచారాల్ని.తిప్పికొట్టాలని, భారతీయ మూలాలను మరవకూడదని తెలిపారు.ఆడవారంటే వంటింటి కుందేళ్లు కాదని, వారు విజ్ఞానగనులని వేదకాలం నుండి నిరూపింపబడుతుందన్నారు. వేదకాలం నుండి మహిళలకు అపారమైన గౌరవం ఉండేదని, మగవాడు ఆచరించే ప్రతి ధర్మకార్యం లోను సమానమైన స్థానం స్త్రీ కి ఉందన్నారు.దీనివల్ల సాన్నిహిత్యం పెరిగి స్నేహం దృఢమవుతోందని,అందుకే ఆమెకు అర్థాంగి అనే పేరు సార్థకమైందని, ఆనాటి ఈ మహోన్నతభావనే ఈనాటికి స్త్రీలపై ఉత్తమమైన ప్రభావాన్ని చూపించి తన బాధ్యతలను అభ్యుదయ పథంలో ప్రకాశిస్తోందని తెలిపారు. అతి పవిత్రమైన వేదాలలో మంత్రద్రష్టలుగా స్త్రీలు ఉన్నారన్నారు. "యత్రనా ర్యస్తుపూజ్యంతే రమంతే తత్రదేవతా." అన్న మనుస్మృతి ప్రకారం ఎక్కడైతే స్త్రీలు గౌరవింపబడతారో అటువంటి చోట దేవతలు నివసిస్తారన్న వాక్యాన్ని పరమప్రమాణంగా స్వీకరించిన ఈ భారతీయ సమాజంలో అనాదిగా స్త్రీలు పూజింప బడుతూ, గౌరవింపబడుతూ, సమాజంలో వారి పాత్రను అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. పురాణకాలం నుంచి ఈనాటి వరకు ఎటువంటి సవాలునైనా స్వీకరిస్తూ తను దేనికీ తక్కువ కాదని నిరూపించుకుంటోంది మహిళ.,మహిళలో జాతీయవాద భావజాలం మరింత పెరగాలని ఆశిస్తున్నానని ఆమె ఈ సందర్భంగాపేర్కొన్నారు.సమాచార భారతి సంయుక్త కార్యదర్శి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ సోషల్ మీడియా యాక్టివిస్టుల కలయికే ఈ సోషల్ మీడియా సంగమం ముఖ్యోద్దేశమని తెలిపారు. నెట్వర్కింగ్, ట్రెండ్ సెట్టింగ్ లక్ష్యంగా నిత్య శక్తితో ముందుకుసాగాలని పిలుపునిచ్చారు.సోషల్ మీడియా లోని అసత్య కథనాలని సరైన నిజాలతో తిప్పికొట్టడంలో సోషల్ మీడియా కార్యకర్తలు క్రియాశీలంగా ఉండాలని తెలిపారు.అలాగే,సోషల్ మీడియా ద్వారా కంటెంట్ అందించేవారంతా ఆ కంటెంట్ ప్రభావం సమాజంపై ఏ విధంగా ఉంటుందనేది ఆలోచించి, దేశానికి మేలు చేసే రీతిలో ప్రధాన స్రవంతి మీడియాని సైతం ప్రభావితం చేసేలా పనిచెయ్యాలని సూచించారు. సమాజం పట్ల బాధ్యతను గుర్తెరిగేలా మీడియాను నడిపించగలగాలన్నారు. ప్రతి ఒక్కరూ మన దేశం, మన సమాజం, మన సంస్కృతి అనే దృష్టికోణంతో శక్తిమంతమైన కథనాలు ఇవ్వాలని తెలియజేస్తూ, సోషల్ మీడియాలో కంటెంట్ క్రియేటర్లు కథనాన్ని ఆసక్తి కలిగించేలా మొదలుపెట్టడం, వీలైనంత క్లుప్తతను పాటించడం వంటి అంశాలపై దృష్టి సారించాలని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో తడిగొప్పుల శంకరయ్య,పురాణం రాము,గీకూరి శ్రీనివాస్ ,సామల కిరణ్,కట్టావేణుగోపాల్,ఎలగందుల సత్యనారాయణ, విమల్ , బాలరాజు తదితరులతో పాటు అనేక మంది కార్యకర్తలు , సోషల్ మీడియా బాధ్యులు పాల్గొన్నారు.

# రోడ్ల దుస్థితిపై గ్రామస్తులు మరియు రైతులు రోడ్డు పై ధర్నా

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామంలో రోడ్ల దుస్థితి పై గ్రామస్తులు మరియు రైతులు రోడ్డు పై ధర్నాకు బైఠాయించారు.ఎన్ని సార్లు అధికారులకి, నాయకుల కి ఈ రోడ్ల గురించి మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామస్తుల ధర్నాతో భారీగా నిలిచి పోయిన వాహనాలు. తెలంగాణ ఆంధ్ర ను కలిపే సరిహద్దు అవ్వడం వల్ల పెద్దపెద్ద భారీ వాహనాలు ప్రయాణించడం వల్ల రోడ్లన్నీ మోకాలు లోతు గుంతలుగా ఏర్పడి వాహ నదారుల నడ్డి విరుగుతున్నాయి. దుమ్ము,దూళి అధికంగా వచ్చి ఇల్లు పొలాలు నాశనం అవుతున్నా యని, ఆఖరికి తినే అన్నం కంచంలో కూడా మట్టి పడి అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఈ రోజు రోడ్డు గురించి క్లారిటీ వచ్చేవరకు రోడ్డు పై నుండి కదిలే ప్రసక్తే లేదంటూ అల్టిమేటంజారీ

# రాజుపాలెం మండలం రెడ్డిగూడెం ప్రధాన రహదారిపై బైకును ఢీ కొట్టిన లారీ



**న్యూస్9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**ఘటన స్థలంలోనే ద్విచక్ర వాహనంపై ఉన్న వ్యక్తి మృతి.మృతుడు పిడుగురాళ్ల మండలం జూలకల్లు గ్రామానికి చెందిన జరపాలా సంధ్యానాయక్ (33)గా గుర్తింపు.హైకోర్టులో పనిచేస్తున్న మృతుడు సంధ్యానాయక్.బైక్ పై స్వగ్రామానికి వెళుతున్న సంధ్యా నాయక్ బైక్ ను ఢీ కొట్టిన లారీ. మృతదేహాన్ని సత్తెనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలింపు.లారీ డ్రైవర్ని అదుపులోకి తీసుకొని కేసునమోదుచేసుకొనిదర్యాప్తుచేస్తున్నపోలీసులు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి రాజగోపుర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం

## పాల్గొన్న ఆది శ్రీనివాస్ ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శన





**వేములవాడ** చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర దేవాలయంలో ఆదివారం ఆలయ రాజగోపురం ప్రాణ ప్రతిష్ట శ్రీశ్రీ త్రిదండి దేవనాథ్ జీయర్ స్వామి దివ్య హస్తాలతో , వేదమంత్రాలతో సాంప్రదాయ బద్దంగా ప్రత్యేక పూజలు, ప్రవచనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ విద్యాలయం చిన్నారుల నృత్య ప్రదర్శనలు భక్తులనువిశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని స్వామికి మొక్కులు సమర్పించారు. ఆలయ చైర్మన్ మాదాడి కిషన్ రావు కార్యక్రమానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఆలయ ప్రధాన అర్చకులు కందాలై వెంకటరమణాచార్యులు, అర్చక బృందం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖులు నాగం కుమార్, అల్లాడి రమేష్, గొట్టె ప్రభాకర్, చింతపంంటి రామస్వామి, సిరికొండ శ్రీనివాస్ చిర్రం తిరుపతి, తిప్పని శ్రీనివాస్, పొన్నాల శ్రీనివాస్ రావు, ఈసరి శ్రీనివాస్, తదితరులు, భక్తులు పాల్గొన్నారు.

# పేట డివిజన్ ఆఫీస్ నందు గా బాధ్యతలు స్వీకరించిన:వై. ఏడుకొండలు



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** చిలకలూరిపేట లో విద్యుత్ శాఖ ఏడిఇ గా చేసిన వై. ఏడుకొండలు పదోన్నతిపై గుం టూరు టౌన్ 2 ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా,టిడ్కో గృహ సముదాయం వద్ద గల డివిజన్ ఆఫీస్ నందు బాధ్యతలు చేపట్టారు.చిలకలూరిపేట లో లోగడ లోవోల్టేజ్ సమస్యలను పరిష్కరించి ట్రాన్స్ఫార్మర్ లు ఎక్కడికక్కడ పెట్టించి ట్రా న్స్ఫార్మర్ల కొం డలు గా పేరు తెచ్చుకున్నారు. టౌన్ లో ఇం డోర్ సబ్ స్టేషన్స్ సుబ్బయ్య తోట, కృష్ణనగర్ సబ్ స్టేషన్స్ తిమ్మాపురం, అవిసా యపాలెం సబ్‌స్టేషన్స్ పెట్టించుటకు అప్పటి మంత్రివర్యులుప్రత్తిపాటిపుల్లారావు శాంక్షన్ చేయించారు.

# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ అనంత పద్మ స్వామి కళ్యాణ మహోత్సవం



ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**రామచంద్రాపురం :** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమెలలో శనివారం రాత్రి నిర్వహించిన శ్రీ లక్ష్మీ అనంత పద్మ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు, కళ్యాణ మహోత్సవం వేలాది మంది భక్తుల సమక్షంలో వేద మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా జరిగాయి. పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. రాష్ట్రంలోనే ప్రముఖ ఆలయంగా విరజిల్లుతున్న అనంత పద్మనాభ స్వామి దేవాలయం మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, అమీన్పూర్ మాజీ జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, మల్లా రెడ్డి, రవీందర్ రెడ్డి, కొమరయ్య, స్థానిక సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవాతత్పరుడు చిన్ని శ్రీనివాస్ ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లుపంపిణీఅభినందనీయం



హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ వాఖ్య

**మిర్యాలగూడ 09 మార్చి,( న్యూస్ 9 )** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన వ్యాపారవేత్త చిన్ని శ్రీనివాస్ సహృద్భావంతో సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ సమాజంలో ఆదరశ్యంగా నిలుస్తున్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లోనూ పలు నిరుపేద కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఆపదలో ఉన్న అభాగ్యులకు అపద్భాందవుడయ్యారు. సరస్వతీ పుత్రులకు తన వంతుగా ఆర్థిక సహకారం అందజేస్తూ విద్యా వ్యాప్తికి విశేష కృషి చేస్తున్నారు. సర్వమత సౌభ్రాతృత్వాన్ని చాటుతూ అందరితో మమేకమవుతూ సేవా కార్యక్రమాల ద్వారా అన్ని వర్గాల ప్రజల మన్ననలను పొందు తున్నారు. తాజాగా, పలు ముస్లిం కుటుంబాలకురంజాన్ కిట్లను పంపిణీ చేశారు.శనివారం స్థానిక విద్యా నగర్ కాలనీలో చిన్ని శ్రీనివాస్ ఆర్థిక సహకారంతో ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ రంజాన్ కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హమీద్ షేక్ మాట్లాడారు.చిన్ని శ్రీనివాస్ ప్రతి ఏడాది కొంతమంది ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లను అందజేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని అభినందించారు. రంజాన్ ఉపవాసదీక్షలను ముస్లిం సోదరసోదరీమణులంతా భక్తి,చేపట్టాలనిఆకాంక్షించారు పవిత్ర సర్వమత సౌభ్రా తృత్వాన్ని చాటుతూ అందరితో మమే కమవుతూ సేవా కార్యక్రమాల ద్వారా అన్ని వర్గాల ప్రజల మన్ననలను పొందు తున్నారు. తాజాగా, పలు ముస్లిం కుటుం బాలకు రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. రంజాన్ మాసంలో పలు ముస్లిం కుటుంబాలకు శక్తివంచన లేకుండా సాయం అందించేందుకు దాతలు ముందుకు రావాలని హమీద్ షేక్ పిలుపునిచ్చారు.

# జిల్లా స్థాయి ఉపాధి హామీ శిక్షణ కార్యక్రమం పాల్గొన్నా ఎంపీ, ఎమ్మెల్యే

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
నరసరావుపేట పట్టణం టౌన్ హాల్ నందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుపై జిల్లా స్థాయిలో క్షేత్ర సహాయకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు, నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు, ఐఏఎస్ మైలవరపు కృష్ణ తేజ పాల్గొన్నారు. అనంతరం పంచాయతీరాజ్ శాఖ నిధులతో కొత్తపాలెం నుండి కోటప్పకొండ వరకు చేపట్టిన రోడ్ ను పరిశీలించారు. ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు మరియు ఐఏఎస్ మైలవరపు కృష్ణతేజ కోటప్పకొండలోని త్రికోటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.ఈ నరసరావుపేట నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు, ఐఏఎస్ మైలవరపు కృష్ణ తేజ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.



# చర్లగుడిపాడు స్వేచ్ఛ లేదు పాడు

**రజకులను అణిచివేతకు గురి చేస్తున్న.. గ్రామ నాయకులు..! హెూం మంత్రి దృష్టికి.. రజక సమస్యలుప్రభుత్వ కార్యాలయంలో రజక మహిళలకుఅవమానం చలో చర్లగుడిపాడు కార్యక్రమం త్వరలో**



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** గురజాల నియోజకవర్గం, చర్లగుడిపాడు గ్రామంలో రజకులు పై జరుగుతున్న దుర్మార్గాలు, అక్రమాలు,అణిచివేత పట్ల గల మెత్తిన స్థానిక రజక యువకుడు,స్వతంత్ర అభ్యర్థి కోయ రామారావు గ్రామంలో రజకులకు జరుగుతున్న అన్యాయాన్ని ఏపీ హెూం మంత్రి, రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న రజక నాయకులందరి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని ఆదివారం కోయ రామారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల చేత ప్రజల కొరకు ప్రజల కోసం పనిచేయాల్సిన పాలకులు వారి అనుమతులు లేనిదే ఎక్కడ ఏ పనులు జరగవు, చేయించుకోలేరన్న చందంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇక ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు చూడబోతే స్థానిక నాయకులు చెప్పిన మాటే వారికి వేదం అన్నట్టుగా అధికారుల వ్యవహార శైలి ఉందని మండిపడ్డారు . గ్రామంలోని కొందరు నాయకులు రజకులను బెదిరిస్తూ?, భయ పెడుతూ? వారి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల చేత ప్రజల కొరకు ప్రజల కోసం పనిచేయాల్సిన పాలకులు వారి అనుమతులు లేనిదే ఎక్కడ ఏ పనులు జరగవు, చేయించుకోలేరన్న చంద ంగా వ్యవహ రిస్తున్నారని విమర్శి ంచారు. స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నారని మండి పడ్డారు. త్వరలో చలో చర్లగుడిపాడు అనే కార్యక్రమం ద్వారా యావత్ రజక జాతి తరలివచ్చి బాధితులకు అండగా నిలుస్తారని తెలిపారు. రజక నాయకులందరూ కలిసి హెూం మంత్రి వంగలపూడి అనిత దృష్టికి సమస్యను తీసుకు వెళ్లిన అనంతరం మరిన్ని విషయాలు తెలియజేస్తామని అన్నారు.

# టన్నెల్ లో విషాదం ఇంజినీర్ మృతదేహం గుర్తింపు



**కర్నూలు జిల్లా :**రాష్ట్రంలో తీవ్ర విషాదాన్ని నింపిన ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. రెస్క్యూ సిబ్బంది టన్నెల్ లోని టీబీఎం (టన్నెల్ బోరింగ్ మెషీన్) ముందు భాగంలో ఓ మృతదేహాన్ని గుర్తించారు. మృతదే హానికి కుడి చేయి, ఎడమ కాలు మాత్రమే కనిపించగా, చేతికి ఉన్న కడియాన్ని బట్టి అతను ఇంజినీర్ గుర్ప్రీత్ సింగ్ గా గుర్తిస్తున్నట్టు అధికార వర్గాలు పేర్కొన్నాయి. అతడి మృతదేహాన్ని సాయంత్రం నాటికి పూర్తిగా వెలికి తీసే పనులు జరుగుతున్నాయి.- మరిన్ని మృతదేహాల అనుమానంరెస్క్యూ బృందం ఇంకా అన్వేషణ కొనసాగిస్తుండగా, టన్నెల్ లో మరిన్ని మృతదేహాలు చిక్కుకొని ఉండే అవకాశముందని భావిస్తున్నారు. టీబీఎం మెషీన్ చుట్టుపక్కల శీఘ్రంగా శోధన చర్యలు చేపట్టారు.- కొనసాగుతున్న రక్షణ చర్యలుఈ ప్రమాదానికి గల కారణాలపై పరిశీలన జరుగుతున్నప్పటికీ, ప్రాణ నష్టం మరింత పెరగకూడదనే దృష్టితో అధికారులు అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. మిగిలిన మృతదేహాల కోసం గాలింపు చర్యలు వేగవంతం చేశారు. అధికారుల ప్రకారం, పూర్తి వివరాలు అధికారికంగా త్వరలో ప్రకటించనున్నారు.నాగర్ కర్నూలు జిల్లాలో ఎస్ ఎల్ బీ సీ టన్నెల్ కూలిన ఘటన విషాదకరంగా మారింది. ఈ ప్రమాదంలో 8 మంది కార్మికులు గల్లంతయ్యారు. వారి కోసం రాష్ట్ర ప్రభుత్వ బలగాలు, రెస్క్యూ మేనేజ్మెంట్లు నిరంతరం శ్రమిస్తున్నప్పటికీ, ఇప్పటి వరకు స్పష్టమైన ఆచూకీ లభించలేదు. రాష్ట్ర ప్రభుత్వం ర్యాట్ హెూల్ మైనర్స్, సింగరేణి బృందాలు, కేంద్ర బలగాలను రంగంలోకి దింపినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. చివరి ప్రయత్నంగా కేరళ నుంచి క్యాడవర్ డాగ్స్‌ను రప్పించారు. బెల్జియన్ మాలినోస్ జాతికి చెందిన ఈ కుక్కలు 15 మీటర్ల లోతులో ఉన్న మనుషుల అవశేషాలను గుర్తించే సామర్థ్యం కలిగి ఉంటాయి. ప్రమాద స్థలానికి 100 మీటర్ల దూరంలోని డీ-2 పాయింట్‌లో ఈ కుక్కలు మనుషుల ఆనవాళ్లను గుర్తించినట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఒక మృతదేహం బయటపడడంతో అంతటా విషాదం నెలకొంది.

# ఫస్ట్ ప్లేస్: ఏపీలో బీపీ కేసులు కోనసీమ జిల్లా.. షుగర్ లో క్రిష్ణా

**అమరావతి:క్రిష్ణా జిల్లా :**ఏపీలో బీపీ పేషెంట్లు.. షుగర్ రోగుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ముందస్తు జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు వీలుగా ఏపీలో మూడు సర్వేలు నిర్వహిస్తున్నారు. బీపీ.. షుగర్.. క్యాన్సర్ కు సంబంధించి ఏపీలో ఎంత మందిఇబ్బంది పడుతున్న వైనాన్ని గుర్తించేందుకు నిర్వహిస్తున్న ఈ సర్వేల్లో రెండు సర్వేల ఫలితాలు వెలుగు చూశాయి. అందులో షాకింగ్ నిజాలు బయటకు వచ్చాయి.ఈ రిపోర్టు ప్రకారం ఏపీలో 14.73 శాతం మంది బీపీతో.. 11.78 శాతం మంది షుగర్ తోనూ బాధ పడుతున్నట్లుగా గుర్తించారు. బీపీలో కోనసీమ జిల్లా మొదటిస్థానంలో ఉండగా.. షుగర్ వ్యాధిలో క్రిష్ణా జిల్లా మొదటి స్థానంలో ఉన్నట్లుగా గుర్తించారు. రాష్ట్రంలోని 18 ఏళ్లు దాటిన వారు 4.09 కోట్ల మంది ఉండగా.. వీరి నుంచి సేకరించిన సమాచారంతో ఈ వివరాలు బయటకు వచ్చాయి. ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రత్యేక ప్రశ్నావళి ద్వారా కుటుంబ సభ్యుల వివరాల్ని సేకరించి.. పరీక్షలు చేస్తున్నారు. అనుమానిత లక్షణాలు ఉన్న వారిని స్థానిక వైద్యాధికారి మరోసారి టెస్టులు చేసి నిర్ధారిస్తున్నారు. ఇప్పటివరకు చేసిన



సర్వేలో బీపీ.. షుగర్ కేసులు అధికంగా కోస్తా జిల్లాల్లోనే ఎక్కువగా ఉన్నాయని తేల్చారు. ఆసక్తికరమైన అంశం ఏమంటే.. గిరిజనులు ఎక్కువగా ఉండే అల్లూరి సీతారామరాజు.. పార్వతీపురం మన్యం జిల్లాతో పాటు రాయలసీమ జిల్లాలు ఈ ఆరోగ్య సమస్యలు తక్కువగా ఉన్నట్లుగా గుర్తించారు.ఉప్పు తక్కువగా తినేవారు.. శారీరక శ్రమ ఎక్కువగా చేసే ప్రజలు ఉన్న జిల్లాల్లో అనారోగ్య సమస్యలుతక్కువగా నమోదవుతున్నట్లుగా తేల్చారు. బీపీ ఎక్కువగా ఉన్న 5 జిల్లాల్లో కోనసీమ 19.3 శాతం.. క్రిష్ణా 18.5 శాతం.. పశ్చిమగోదావరి జిల్లా 18.1 శాతం.. ఏలూరు జిల్లా 17.4 శాతం.. బాపట్ల జిల్లా 16.6 శాతం ఉండగా.. బీపీతో బాధ పడుతున్న వారు తక్కువగా ఉన్న జిల్లాల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా 7.6 శాతం.. కర్నూలు 7.6 శాతం.. అనంతపురం 7.8 శాతం.. శ్రీసత్యసాయి 7.9 శాతం.. పార్వతీపురం మన్యం 9.3 శాతం ఉన్నట్లుగా గుర్తించారు.షుగర్ లో టాప్ ఐదు జిల్లాల విషయానికి వస్తే క్రిష్ణా జిల్లా 14.9 శాతం.. బాపట్ల జిల్లా14.2 వాతం.. గుంటూరు 14.3 శాతం.. పశ్చిమగోదావరి జిల్లా 14 శాతం మంది బాధ పడుతున్నట్లు గుర్తించారు. అదే సమయంలో అతి తక్కువ షుగర్ కేసులు నమోదైన జిల్లాల జాబితాలో అల్లూరి సీతారామరాజు జిల్లా 2.6 శాతం.. కర్నూలు జిల్లా 4.8 శాతం.. పార్వతీపురం మన్యం 5.4 శాతం.. సత్యసాయి జిల్లా 5.9 శాతం ఉన్నట్లుగా గుర్తించారు. క్యాన్సర్ తో బాధ పడుతున్న వారి సర్వే ఫలితాలు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్నారు. మరికొద్ది వారాల్లోనే వెల్లడి కానున్నాయి.

# అమ్మ అడిగిందని ఆమెను తీసుకొని స్కూటర్ మీద తీర్థయాత్రలు



**కర్ణాటక :**అనుబంధాల చిక్కదనం తగ్గిపోతున్న ఈ రోజుల్లో అమ్మ కోసం.. ఆమె నోటి నుంచి వచ్చిన మాట కోసం లక్షల జీతాన్ని వదిలేసి.. ఆమెను తీసుకొని తీర్థయాత్రలు చేస్తున్న ఈ సూపర్ కొడుకు గురించి తెలుసు కోవాల్సింది. నలుగురికి చెప్పా ల్సిందే. తీర్థయాత్రల్ని స్కూటర్ మీద చేస్తున్న ఈ అమ్మాకొడుకులు.. ఇప్పటికి 92 వేల కి.మీ. ప్రయాణించారు. త్వరలోనే లక్ష కిలోమీటర్ల మార్కును చేరుకోవటానికి దగ్గరగా ఉన్నారు. ఇంతకూ ఆ అమ్మా.. కొడుకుల కథేంటి? వారెందుకు తీర్థయాత్రల ట్రిప్ పెట్టుకున్నారు? ఇంతకూ ఈ సూపర్ కొడుకు ఏమంటారు? అన్న వివరాల్లోకి వెళితే..కర్ణాటకలోని మైసూర్ కు చెందిన క్రిష్ణకుమార్ ఐటీ ఉద్యోగి. రూ.లక్షల్లో జీతం వచ్చేది. నాలుగేళ్ల క్రితం వారింట్లో చోటు చేసుకున్న విషాదం మొత్తం సీన్ మారిపోయేలా చేసింది. నాలుగేళ్ల క్రితం క్రిష్ణకుమార్ తండ్రి దక్షిణామూర్తి అకాలమరణం చెందారు. దీంతో అతడి తల్లి రత్నమ్మ మనోవేదనకు గురయ్యారు. ఒక్కడే కొడుకు కావటంతో ఇంటికి వచ్చేశారు క్రిష్ణకుమార్.తీర్థయాత్రలు చేద్దామని తల్లి కోరటంతో ఉద్యోగానికి రాజీనామా చేసిన అతను 2018 జనవరి 14న యాత్ర మొదలు పెట్టారు. తండ్రి ఇష్టంగా కొనుక్కున్న స్కూటర్ మీదనే ప్రయాణించాలని నిర్ణయించారు.ఇప్పటివరకు కేరళ.. తమిళనాడు.. పుదుచ్చేరి.. కర్ణాటక.. తెలంగాణ.. గోవా.. నాగాలాండ్.. త్రిపుర.. అసోం.. మేఘాలయ.. మిజోరం.. మహారాష్ట్ర.. ఆంధ్రప్రదేశ్ లతో పాటు నేపాల్.. భూటాన్.. మయన్మార్ దేశాల్లోని ఆలయాల్ని దర్శించినట్లు చెప్పారు. ఇప్పటివరకు 92,591 కిలోమీటర్లు తిరిగినట్లుగా చెప్పారు. ప్రస్తుతం కాకినాడలోని రాఘవేంద్రస్వామి మఠాన్ని సందర్శించారు. ఇలాంటి కొడుకులు ఎంతమందికి ఉంటారు చెప్పండి? అందుకే.. ఇతడు సూపర్ కొడుకుగా చెప్పాలి.

# ఒకటి తగ్గింది.. అతిథి మర్యాద లేకుండా చేసింది నెల్లూరులో యుద్ధం కంటిన్యూ



**నెల్లూరు:**ఒకరు నెల్లూరు పెద్దారెడ్డి.. ఇంకొకరు నెల్లూరు టీడీపీ పెద్ద మంత్రి. ఈ ఇద్దరి మధ్య కొన్నాళ్లుగా కొనసాగుతున్న అంతర్గత యుద్ధం ఇప్పుడు రోడ్డెక్కుతుందా? అనే అనుమానాలు మొదల య్యాయి. తన నియోజకవర్గంలో భారీ ఎత్తున చేపడుతున్న అభివృద్ధి పనులకు ప్రజలే అతిథులుగా పిలిచి శంకుస్థాపనలు చేయించిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అధికార పార్టీలో కలకలం రేపారు. పైకి ఆయన చెబుతున్న మాటలు ఆదర్శంగా కనిపిస్తున్నా, ఆయన కొట్టిన దెబ్బ తన పక్క నియోజకవర్గ ఎమ్మెల్యే, సాక్ష్యాత్తూ మున్సిపల్ మంత్రి నారాయణకు పెద్ద దెబ్బగానే పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. టీడీపీ ప్రభుత్వంలో అంతా బాగున్నా, కార్పొరేషన్ లో ఒకటి తగ్గింది అంటూ పదేపదే ఆ మధ్య చెప్పిన శ్రీధర్ రెడ్డి.. ఆ ఒకటి తగ్గడానికి ప్రతీకారంగా ఇప్పుడు 'అతిథి మర్యాద' తెరపైకి తెచ్చారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మంచి మాటకారి. వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన శ్రీధర్ రెడ్డి మాస్ లీడర్ గా గుర్తింపు తెచ్చుకున్నారు. అంతేకాకుండా ఆయనది విలక్షణ వ్యక్తిత్వంగా చెబుతారు. దూకుడుగా రాజకీయ చేయడంతోపాటు ప్రత్యర్థులను చిత్తుచేసేలా ఆయన పన్నే వ్యూహాలు ఒకంతట ఎవరికీ అంతుబట్టవు. ఈ శైలితోనే గత ప్రభుత్వంతో విభేదించి ఆయన టీడీపీలో చేరారు. అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉంటూనే అప్పట్లో తన ఫోన్ ట్యాపింగు జరుగుతోందని కోటంరెడ్డి చేసిన ఆరోపణలు భూకంపం తెప్పించాయి. ఇక నెల్లూరులో తిరుగులేదనుకున్న వైసీపీకి బీటలు వారాయి. కోటంరెడ్డి తర్వాత ఆ పార్టీ నుంచి కీలక నేతలు ఒక్కొక్కరుగా బయటకు వచ్చి టీడీపీలో చేరారు. దీంతో దాదాపు రెండు దశాబ్దాల తర్వాత నెల్లూరులో టీడీపీ క్లీన్ స్వీప్ చేసింది. ఈ పరిస్థితుల్లో కోటంరెడ్డికి టీడీపీలో మంచి స్థానం ఉంటుందని ఊహించారు. అయితే ఆయన అభిమానులు ఊహించిన దానికి ప్రస్తుతం జరుగుతున్నదానికి పొంతన లేకపోవడంతో శ్రీధర్ రెడ్డి మళ్లీ తన అస్త్రాలకు పదును పెడుతున్నట్లు చెబుతున్నారు.


నెల్లూరు నగరంలో రెండు నియోజకవర్గాలు ఉండగా, నెల్లూరు సిటీ నుంచి మంత్రి నారాయణ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రూరల్ నియోజకవర్గానికి కోటంరెడ్డి ఎమ్మెల్యే. మున్సిపల్ మంత్రిగా నారాయణ రూరల్ నియోజకవర్గానికి రూ.40 కోట్లతో 105 పనులు మంజూరు చేశారు. తన నియోజకవర్గానికి ఏ ఏ పనులు కావాలో అడిగి తీసుకున్న కోటంరెడ్డి మంత్రి నారాయణకు మాత్రం గట్టి ఝలక్ ఇచ్చారని టాక్ వినిపిస్తోంది. ఈ రోజు ఒకేసారి ప్రారంభమైన మున్సిపల్ పనులకు ప్రజలే అతిథులుగా ప్రకటించి మంత్రి నారాయణను పక్కన పెట్టేలా చేశారు కోటంరెడ్డి. ప్రజలు కాకుండా ఇంకెవరితో పనులు చేయించినా నారాయణతో డైరెక్ట్ ఫైటుకు దిగినట్లేనని సంకేతాలిచ్చినట్లు అవుతుందని భావించిన కోటంరెడ్డి తనదైన స్టైల్ లో ఇన్ డైరెక్ట్ స్ట్రోక్ ఇచ్చారని అంటున్నారు.నెల్లూరు కార్పొరేషన్ లో రూరల్ నియోజకవర్గానికి చెందిన 26 డివిజన్లు ఉన్నాయి. అయితే కార్పొరేషన్ పై తన ఆధిపత్యం ఉండేలా మంత్రి నారాయణ వ్యవహరిస్తున్నారని గత కొంత కాలంగా కోటంరెడ్డి గుర్రుగా ఉన్నారు. ఈ క్రమంలో కొద్ది నెలల క్రితం ఒకటి తగ్గింది అంటూ పుష్ప డైలాగ్ పేల్చి చర్చకు తెరలేపారు. అయితే వెంటనే టీడీపీ అధిష్టానం కలగజేసుకుని సర్దిచెప్పడంతో అప్పట్లో వివాదం టీ కప్పులో తుఫానులో తేలిపోయింది. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ ఉప ఎన్నికల్లో ఇద్దరూ కలిసి పనిచేసినా, మళ్లీ ఇప్పుడు నారాయణ ప్రభావం లేకుండా చేసేలా కోటంరెడ్డి వేసిన వ్యూహమే అంతుబట్టడం లేదు. ఇద్దరి మధ్య గ్యాప్ కంటిన్యూ అవుతుందా? అనే సందేహాలకు మరోమారు తెరలేపింది. ఏది ఏమైనా నెల్లూరు పెద్దారెడ్డిగా చెప్పే కోటంరెడ్డి ఆలోచన ఏంటో? తక్షణం తెలుసుకోవాల్సివుంది. లేదంటే మళ్లీ పాత రోజులకు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయని టీడీపీ కేడర్ హెచ్చరిస్తున్నారు.

# 'జట్టులో ఆడాలంటే కోడలపై చీటింగ్ కేసు పెట్టాలని ఒత్తిడి'



**నరసరావుపేట :**దివంగత మాజీ స్పీకర్ కోడెల శివప్రసాద్ పైనా.. ఆయన కొడుకు మీదా పెట్టిన చీటింగ్ కేసును రాజీ చేసుకున్నారు మాజీ రంజీ క్రికెటర్ నాగరాజు. తాజాగా నరసరావుపేట కోర్టులో జరిగిన లోక్అదాలత్ లో ఈ కేసుపై రాజీ పడినట్లుగా పేర్కొన్నారు. కేసు రాజీ అనంతరం మీడియాలో మాట్లాడిన నాగరాజు సంచలన విషయాల్ని వెల్లడించారు.తనపై వైసీపీ మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి.. ఆ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు ఒత్తిడి చేయటంతోనే తాను కోడెల శివప్రసాద రావు.. ఆయన కొడుకు శివరామక్రిష్ణ లపై చీటింగ్ కేసు పెట్టినట్లుగా స్పష్టం చేశారు. వారి పైన కేసు పెడితేనే రంజీ క్రికెట్ లో ఆడే అవకాశం ఇస్తామని బెదిరింపులకు దిగినట్లు చెప్పారు.ఈ కారణంగానే రైల్వే లో ఉద్యోగం ఇప్పిస్తామని రూ.15 లక్షలు లంచం అడిగారని.. కోడెల శివప్రసాదరావు.. ఆయన కొడుకు శివరామక్రిష్ణలపై కేసు పెట్టినట్లు చెప్పారు. ఆంధ్రా టీంలో ఆడనివ్వరన్న భయంతోనే కేసు పెట్టానని.. తన కంప్లైంట్ లోవాస్తవం లేదని పేర్కొన్నారు.ఈ కారణంగానే లోక్ అదాలత్ కు హాజరై కేసు విషయంలో రాజీ చేసుకున్నట్లుగా పేర్కొన్నారు.

# రష్యా నుంచి కొనుగోలు చేసిన ముడిచమురు లెక్కలు బయటకు



**రష్యా :**ఉక్రెయిన్ తో సాగుతున్న యుద్ధం వేళ రష్యా మీద పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించటం తెలిసిందే. దీంతో.. రష్యా తీవ్రమైన ఆర్థిక ఇబ్బం దులకు గురైంది. ఇలాంటి వేళ.. రష్యా నుంచి భారీ ఎత్తున ముడిచమురును తక్కువ ధరకు మన దేశం కొనుగోలు చేయటం తెలిసిందే. ఈ కొనుగోలుకు సంబం ధించిన ఆసక్తికర అంశాలు వెలుగు చూశాయి. ఉక్రెయిన్ తో యుద్ధం ఆరంభం నుంచి ఇప్పటివరకు రష్యా నుంచి భారత్ దాదాపు 112.5 బిలియన్ యూరోల ముడిచమురును కొనుగోలు చేసినట్లుగా సెంట్రల్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్ ఒక రిపోర్టులో వెల్లడించింది.మన రూపాయిల్లో చెప్పాలంటే ఇది రూ.1.5 లక్షల కోట్లతో సమానం. ఇందులో శిలాజ ఇంధనాలకు సంబంధించి రష్యాకు లభించిన చెల్లింపు వివరాలు ఇందులో ఉన్నాయి. యుద్ధం ఆరంభం నుంచి రష్యా శిలాజ ఇంధన ఎగుమతుల ద్వారా 835 బిలియన్ యూరోల ఆదాయాన్ని ఆర్జించింది. రష్యా నుంచి భారీగా ముడిచమురు కొనుగోలు చేసిన దేశాల్లోచైనా 235 బిలియన్ యూరోల ఇందనాల్ని కొనుగోలు చేసింది. భారత్ 205.84బిలియన్ యూరోల ఇంధనాల్ని కొనుగోలు చేసింది.ఇలా కొన్న ఇంధనాల్లో బొగ్గు.. గ్యాస్.. ముడి చమురు ఉన్నాయి. యుద్ధం కారణంగా విధించిన ఆంక్షలతో రష్యా చమురు చౌకగా లభిస్తున్న నేపథ్యంలో భారీ ఎత్తున కొనుగోళ్లు చేపట్టింది. దీంతో చౌకగా ఇంధనాలు లభించాయి. అయితే..ఇప్పుడు పరిస్థితుల్లో మార్పు వచ్చిందంటున్నారు. అప్పట్లో బ్యారెల్ కు 18 - 20 శాతం వరకు రాయితీ లభించగా.. ఇప్పుడు మాత్రం మూడు శాతం మాత్రమే రాయితీ లభిస్తున్నట్లుగా వెల్లడైంది.

# నా పరిస్థితి పగోడికి కూడా రావద్దు..బోరుగడ్డ అనిల్ సెల్ఫీ

**అనంతపురం:**గత నాలుగు నెలలుగా కూటమి ప్రభుత్వం తనపై కక్ష సాధింపు చర్యలు కొనసాగిస్తున్నదని బోరుగడ్డ అనిల్ ఓ ఎమోషనల్ వీడియో విడుదల చేశారు. కంటతడి పెట్టుకుంటూ ఈ వీడియోను పోస్ట్ చేస్తున్నానని ఆయన తెలిపారు.

తనకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ వల్ల ప్రాణహాని ఉందని, వాళ్ల నుంచి రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తనకు ఏదైనా జరిగితే, అందుకు పవన్ కల్యాణ్, లోకేశ్ బాధ్యత వహించాలని అన్నారు. తాను భగవంతుడు,



జగన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మినహా ఎవర్నీ నమ్మనని స్పష్టం చేశారు.అనంతపురంలో తనకు బెయిల్ వచ్చే సమయంలో పోలీసులు కుట్ర పన్నారని, థర్డ్ డిగ్రీ ఇచ్చారని.. నాకు బ్లడ్ కూడా క్లాట్ అయ్యిందని.. కర్నూలులో తనను చిత్రహింసలు పెట్టారని ఆరోపించారు. తన తల్లి అపోలో ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించుకున్నారని, ఆమెను చూసుకోవాల్సింది తానేనని పేర్కొన్నారు.అయితే, తన తల్లి ఆరోగ్యం విషయంలో తాను కోర్టుకు తప్పుడు ధ్రువ పత్రా లు సమర్పించానంటూ పోలీసులు ఆరోపిస్తున్నారని, ఆ సమ యంలో తాను జైల్లో ఉండగా నకిలీ ధ్రువపత్రాలు ఎలా సృష్టి స్తానని ప్రశ్నించారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని, న్యా యవ్యవస్థను గౌరవిస్తానని స్పష్టం చేశారు.ప్రస్తుతం చెన్నైలో ఉంటూ తన తల్లిని చూసుకుంటున్నానని, తనకు జగన్, వైసీపీ మినహా మరెవరూ దిక్కులేరని వాపోయారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కేరళ జాగిలాలు పసిగట్టాయి.. 16 రోజలకు దొరికిన మనుషుల ఆచూకీ



**కర్నూలు :**నాగర్ కర్నూలు జిల్లాలో ఎస్ ఎల్ బీ సీ టన్నెల్ కూలిన ఘటన విషాదకరంగా మారింది. ఈ ప్రమాదంలో 8 మంది కార్మికులు గల్లంతయ్యారు. వారి కోసం రాష్ట్ర ప్రభుత్వ బలగాలు, రెస్క్యూ మేనేజ్మెంట్లు నిరంతరం శ్రమిస్తున్నప్పటికీ, ఇప్పటి వరకు స్పష్టమైన ఆచూకీ లభించలేదు. రాష్ట్ర ప్రభుత్వం ర్యాట్ హోల్ మైనర్స్, సింగరేణి బృందాలు, కేంద్ర బలగాలను రంగంలోకి దింపినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. చివరి ప్రయత్నంగా కేరళ నుంచి క్యాడవర్ డాగ్స్‌ను రప్పించారు. బెల్జియన్ మాలినోస్ జాతికి చెందిన ఈ కుక్కలు 15 మీటర్ల లోతులో ఉన్న మనుషుల అవశేషాలను గుర్తించే సామర్థ్యం కలిగి ఉంటాయి. ప్రమాద స్థలానికి 100 మీటర్ల దూరంలోని డీ-2 పాయింట్‌లో ఈ కుక్కలు మనుషుల ఆనవాళ్లను గుర్తించినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు.- సహాయక చర్యలకు అవరోధాలుఎస్ ఎల్ బీ సీ టన్నెల్‌లో బురద భారీగా పేరుకుపోవడం, మట్టితో కూడిన నీరు ప్రవహించడంతో సహాయక చర్యలు అంతరాయానికి గురయ్యాయి. సొరంగం తవ్వుతున్న సమయంలో పై కప్పు ఒక్కసారిగా కూలిపోవడంతో, కార్మికుల ఆచూకీ కనుగొనడం కష్టమైపోయింది. గత 16 రోజులుగా సహాయక చర్యలు కొనసాగుతున్నప్పటికీ, ఆశించిన ఫలితాలు రాలేదు.కేరళ ప్రభుత్వం ప్రకృతి విపత్తుల సమయంలో ఈ క్యాడవర్ డాగ్స్‌ను విస్తృతంగా ఉపయోగిస్తుంది. చనిపోయిన వారి మృతదేహాలను పసిగట్టడంలో ఈ కుక్కలు ప్రత్యేక నైపుణ్యాన్ని కలిగి ఉన్నాయి. అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రత్యేక జాతి కుక్కలను సహాయక చర్యలకు వినియోగిస్తోంది. కుక్కలు మృతదేహాల ఆనవాళ్లను గుర్తించినప్పటికీ, వాటిని బయటకు తీసుకురావడం పెద్ద సవా లుగా మారింది.- మరిన్ని సవాళ్లుసహాయక చర్యల్లో ప్రధాన సమస్యగా విరిగిపడిన మట్టి, బురద, రాళ్లు మారాయి. భారీగా పేరుకున్న బురదను తొలగించకపోతే, కార్మికులను బయటికి తీసుకురావడం అసాధ్యమని అధికారులు చెబుతున్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు కొత్త మార్గాలను అన్వేషించాల్సిన అవసరం ఉంది. ఆదివారం సాయంత్రం వరకు కార్మికుల ఆచూకీపై కీలక సమాచారం వెల్లడి కావొచ్చని భావిస్తున్నారు. అయితే, నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇన్ని రోజులుగా టన్నెల్లో చిక్కుకుపోయిన కార్మికులు ప్రాణాలతో ఉన్న అవకాశాలు లేకపోలేదని వారు చెబుతున్నారు. కానీ, ప్రభుత్వం ఈ వాదనను ఖండిస్తోంది.ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, సహాయక బృందాలు మరింత మెరుగైన వ్యూహాలతో ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. బురదను, విరిగిపడిన మట్టిని తొలగించేందుకు అధునాతన పద్ధతులను అన్వేషించాలి. కార్మికుల ఆచూకీని మారింది.

# ఎంత సేపు పనిచేయాలి.. సౌమ్య స్వామినాథన్ ఆసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్ :**దేశంలో పనిగంటలపై చర్చ తీవ్రమవుతోంది. ప్రపంచ దేశాలతో పోటీ పడాలంటే ఎక్కువసేపు పని చేయాల్సి వస్తుందని కొందరు భావిస్తుంటే, మానసిక, శారీరక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పరిమిత గంటల పని చేయడం ఉత్తమమని మరికొందరు అంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ మాజీ ప్రధాన శాస్త్రవేత్త సౌమ్య స్వామినాథన్ కీలక వ్యాఖ్యలు చేశారు.-అధిక పని గంటలు.. శరీరంపై ప్రభావంస్వామినాథన్ మాట్లాడుతూ 'ఎక్కువసేపు పని చేయడం వల్ల సామర్థ్యం తగ్గుతుందని, అలసిపోయినప్పుడు శరీరం చెప్పినట్లు వినాలని' సూచించారు. కొంతకాలం పాటు అధికంగా పని చేయడం సాధ్యమేనని, అయితే దీర్ఘకాలం పాటు అలాంటి పని తీరు కొనసాగించడం శ్రేయస్కరమికాదని పేర్కొన్నారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో వైద్య, ఆరోగ్య రంగాల్లోని వారు రెండేళ్ల పాటు తీవ్ర ఒత్తిడిలో పనిచేశారని, దీని ప్రభావంగా కొందరు వృత్తులనే విడిచిపెట్టాల్సి వచ్చిందని వివరించారు.-ఉత్పాదకతకు విరామం అవసరంఉత్పాదకతను మెరుగుపరచాలంటే కేవలం గంటల



కొద్దీ పనిచేయడం కంటే, మానసిక విశ్రాంతిని కూడా ప్రాధాన్యత ఇవ్వాలని స్వామినాథన్ సూచించారు. "మీరు టేబుల్ వద్ద 12 గంటలు కూర్చుంటే సరిపోదు. ఎనిమిది గంటల తర్వాత మీ పనితీరు ఎలా ఉందో విశ్లేషించుకోవాలి. గంటల సంఖ్యకంటే పని నాణ్యత ప్రధానంగా ఉండాలి" అని ఆమె అభిప్రాయపడ్డారు. అదనంగా, మానవ శరీరానికి నిద్ర అత్యవసరమని, మంచి నిద్ర తీసుకోకపోతే ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తుతాయని హెచ్చరించారు.-భారత కార్మికులపై వివిధ అభిప్రాయాలుభారత యువత వారానికి 70 గంటలు పని చేయాలని ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి చేసిన వ్యాఖ్యలు పెద్ద చర్చకు దారితీశాయి. కొందరు దీనిని సమర్థిస్తుండగా, మరికొందరు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇటీవల ఎల్ అండ్ టి ఛైర్మన్ ఎస్.ఎన్. సుబ్రహ్మణ్యన్ ఈ వ్యాఖ్యలకు మరింత ఊతమిస్తూ, వారానికి 90 గంటలు పనిచేయాల్సిన అవసరం ఉందని చెప్పిన విషయం మరోసారి చర్చకు దారి తీసింది.- సమతుల్యమైన విధానం అవసరంపని గంటలు పెంచితేనే ఉత్పాదకత పెరుగుతుందని అనుకోవడం సరైన దృక్కోణం కాదని, దాని స్థానంలో సమతుల్యమైన పని-జీవిత సమతుల్యతపై దృష్టి సారించాలని నిపుణులు సూచిస్తున్నారు. దేశ అభివృద్ధికి, వ్యక్తిగత ఆరోగ్యానికి హానికరం కాకుండా సమతుల్య విధానాన్ని అవలంభించడం అవసరం. పునరాలోచన అవసరమైన ఈ సమస్యపై సమాజంలోని అన్ని వర్గాలు చర్చించి సమతుల్య నిర్ణయాన్ని తీసుకోవడం సమాజ హితానికి తోడ్పడుతుంది.

# మహిళ అనుమానాస్పద మరణం : హెూటల్ గదిలో మిస్టరీ



**విశాఖపట్నం:**విశాఖపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని ఓ హెూటల్ గదిలో ఎన్ఆర్ఐ మహిళ అనుమానాస్పదంగా మరణించడం స్థానికంగా సంచలనం సృష్టించింది. ఆమె మరణానికి సంబంధించిన అనేక అనుమానాలు తలెత్తుతుండటం, భర్త, పిల్లలు అమెరికాలో ఉండటం మరింత మిస్టరీగా మారింది. ఈ ఘటన గురువారం చోటుచేసుకోగా శనివారం వెలుగు చూడటం దీనిపై మరిన్ని ప్రశ్నలను లేవనెత్తుతోంది.
- ఈ మహిళ ఎవరు?సీతమ్మధారకు చెందిన 48ఏళ్ల ఈ మహిళ అమెరికాలో స్థిరపడ్డారు. విశాఖకు చెందిన డాక్టర్ శ్రీధర్ (52) కూడా అమెరికాలోనే స్థిరపడ్డారు. వీరి మధ్య స్నేహం ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల మహిళ విశాఖకు రావటానికి కారణం ద్వారకానగర్‌లోని ఒక ప్రైవేటు స్థలాన్ని లీజ్ ఒప్పందం చేసుకోవడమే. శ్రీధర్ కూడా నెల క్రితమే విశాఖకు వచ్చి, హెూటల్ గదిని అద్దెకు తీసుకుని ఉంటున్నాడు. ఆమె కూడా అదే హెూటల్ గదిలో ఉంటుండటం అనేక అనుమానాలకు తావిస్తోంది.- శ్రీధర్ ఫిర్యాదు ఏమిటి?గురువారం మధ్యాహ్నం బాత్రూంలోని షవర్‌కు ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య చేసుకున్నట్లుగా శ్రీధర్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు త్రీ టౌన్ సీఐ తెలిపారు. అయితే బాత్రూంలో ఉరి వేసుకున్న దాఖలాలు లేవని, ఆమె అనారోగ్యంతో మరణించినట్లు మరో స్టేట్ మెంట్ ఇచ్చారు. దీనిపై విచారణ జరిపే క్రమంలో డాక్టర్ శ్రీధర్ ఫోన్‌లో ఉన్న కొన్ని వీడియోలు బయటకు రావడం, వారిద్దరి మధ్య గొడవ జరిగినట్లు సమాచారం అందడం మరింత అనుమానాస్పదంగా మారింది.- ఆత్మహత్యా? హత్యా?ఈ పరిణామాల నేపథ్యంలో ఆమె మానసిక ఒత్తిడితో ఆత్మహత్య చేసుకున్నారా? లేక హత్యకు గురయ్యారా? అన్న దానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. పోస్టుమార్టం టైంకి శరీరం ఉబ్బిపోయి ఉండటంతో పాటు, దుర్వాసన వస్తోందని మార్చురీ వర్గాలు పేర్కొన్నాయి. మహిళ భర్త అమెరికా నుంచి విశాఖ రానున్నారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా మరణానికి గల అసలు కారణం తెలియనుంది. ఈ సంఘటన విశాఖలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.పోలీసులు ప్రస్తుతం ఈ కేసును లోతుగా విచారణ చేస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక వచ్చేదాకా ఏ విషయంపైనా తుది నిర్ణయానికి రావడానికి వీలు లేదని పోలీసులు తెలిపారు. మహిళ మృతితోపాటు, ఆమెకు, శ్రీధర్ మధ్య ఉన్న సంబంధం, గొడవల వివరాలు పూర్తిగా తెలియాల్సి ఉంది.దీనిపై పోలీసులు ఇప్పటివరకూ తెలియాల్సి ఉంది.

# 40 వేల కోట్లతో అమరావతి పనులు.. ముహూర్తం రెడీ!

**అమరావతి:**ఏపీ రాజధాని అమరావతి పనులు ప్రారంభం కానున్నాయి. గత ఐదేళ్లలో పాడుబడినట్టుగా మారిన రాజధాని ప్రాంతాన్ని గత 8 నెలలుగా శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందే. కూటమి సర్కారు రాగానే అమరావతిని ప్రాధాన్యంగా పెట్టుకుని పనులు చేపట్టింది. అయితే.. కొన్ని కొన్ని ప్రాంతాలు చిట్టడవిని తలపించాయి. పైగా.. గత ఐదేళ్లలో పట్టించుకోకపోవడంతో.. 5 అడుగుల మేరకు నీరు నిలిచిపోయి.. మరికొన్ని ప్రాంతాలు చెరువులు, కుంటలను తలపించాయి. దీంతో రూ.కోట్లు ఖర్చు చేసిన కూటమి సర్కారు వాటన్నింటినీ బాగు చేయించింది.ఈ క్రమంలోనే ఇప్పటికే ఉన్న నిర్మాణాల నాణ్యతపైనా హైదరాబాద్ ఐఐటీ నిపుణులను తీసుకువచ్చి పరిశీలనలు చేయించింది. వీటిని అన్ని కోణాల్లోనూ పరిశీలించిన నిపుణులు.. నాణ్యత పరంగా నిర్మాణాలు బాగున్నాయని తెలిపారు. ముమ్మందు కూడా ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు. పైగా రాజధాని కోసం వినియోగించిన స్టీల్, ఇసుక కూడా నాణ్యంగా ఉందని ఐఐటీ



నిపుణులు సర్టిఫికెట్ ఇచ్చారు. దీంతో ఇప్పటి వరకు జరిగిన నిర్మాణాలను యథాతథంగా కొనసాగించేందుకు అవకాశం ఏర్పడింది. మరోవైపు.. నూతన నిర్మాణాలకు కూడా ప్రభుత్వం టెండర్లు పిలిచింది.తాజాగా వీటిని ఈ నెల 10న ఖరారు చేయనున్నారు. అనంతరం.. 24 గంటల్లోనే పనులు చేపట్టాలని బిడ్డింగ్‌లో పాల్గొన్న అన్ని కంపెనీలకు ప్రభుత్వం తేల్చి చెప్పింది. అంటే.. మొత్తంగా ఈ నెల 12 నుంచి రాజధాని పనులు ప్రారంభం కానున్నాయి. ఈ విషయాన్ని తాజాగా మంత్రి నారాయణ చెప్పుకొచ్చారు. ఈ నెల 12 నుంచి రాజధాని నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్టు తెలిపారు. ఇప్పటి వరకు చేపట్టిన బిడ్డింగులో 20కి పైగా కంపెనీలు పాల్గొన్నాయని.. వీటికి రెండు రోజుల్లో టెండర్లు ఖరారు చేయనున్నామని వివరించారు. అనంతరం 12వ తేదీన సీఎం చంద్రబాబు చేతుల మీదుగా పనులు పునః ప్రారంభం అవుతాయని వివరించారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో చేపడుతున్న పనులను తొలి దశగా పేర్కొన్న మంత్రి నారాయణ.. ఈ దశలో 40 వేల కోట్ల రూపాయలతో పనులు చేపటనున్నట్టు తెలిపారు. వీటిలో మంత్రుల భవనాలు, క్యాపిటల్ సిటీ, న్యాయమూర్తులు,ఐఏఎస్ ల భవనాలు ఉన్నాయని తెలిపారు. సీడ్ క్యాపిటల్‌లో రహదారులను కూడా నిర్మించనున్నట్టు వివరించారు. పనులు వినియోగించనున్నట్టు మంత్రి తెలిపారు.

## చేనేత కార్మికులకు ప్రభుత్వం గుడ్ న్యూస్.. రుణమాఫీకి గ్రీన్ సిగ్నల్



**హైదరాబాద్ :**తెలంగాణలో చేనేత కార్మికులకు రాష్ట్ర సర్కారు గుడ్ న్యూస్ చెప్పింది. చేనేత కార్మికుల రుణమాఫీ పథకానికి రేవంత్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. చేనేత కార్మికులకు రూ.33 కోట్ల రుణమాఫీకి ప్రాథమిక అనుమతులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ పథకం ద్వారా ఒక్కో చేనేత కార్మికుడికి రూ.లక్ష వరకు రుణాలను ప్రభుత్వం మాఫీ చేయనుంది. 2017 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు ఉన్న రుణ బకాయిలను ప్రభుత్వం మాఫీ చేయబోతోంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.గతేడాది సెప్టెంబర్ 9న హైదరాబాద్ లోని జాతీయ చేనేత సాంకేతిక సంస్థ ప్రారంభోత్సవంలో చేనేత కార్మికుల రుణాలను మాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటి ంచారు. ఈ క్రమంలోనే రుణమాఫీపై ప్రభుత్వం కసరత్తు ప్రారంభించి.. తాజాగా ఉత్తర్వులను జారీ చేసింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేనేత కార్మికులు చేనేత సంఘాలు, వివిధ బ్యాంక్‌లు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను మాఫీ చేయనుంది. ఇదిలా ఉండగా.. గత బీఆర్ఎస్ సర్కారు చేనేత కార్మికులకు 2017 వరకు రుణమాఫీ చేసింది. జిల్లా సహకార బ్యాంకుల నుంచి, జాతీయ బ్యాంకుల నుంచి మాఫీ చేసింది.

## రైల్వే వ్యాగన్స్.. మేడిన్ తెలంగాణ



**వరంగల్ జిల్లా :** తెలంగాణలో మరో బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ శరవేగంగా రూపుదిద్దుకుంటోంది. దీనివల్ల వరంగల్ జిల్లా దశ దిశ మారడం ఖాయంగా కనిపిస్తోంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాదిమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించే ఈ ప్రాజెక్ట్ నిర్మాణం సగానికి పైగా పూర్తయింది. తుదిదశకు చేరుకుంటోంది.అదే- రైల్వే మ్యాను ఫ్యాక్చరింగ్ యూనిట్. 160 ఎకరాల విస్తీర్ణంలో ఖాజీపేట్ వద్ద నిర్మితమౌతోంది. దీని నిర్మాణ వ్యయం 716 కోట్ల రూపాయలు. ఇక్కడ వ్యాగన్లు తయారు కానున్నాయి. సంవత్సరానికి 2,400 వ్యాగన్ల తయారీ సామర్థ్యంతో ఈ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మాణం కొనసాగుతోంది.2023 జులై 8వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఆర్ఎంయు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. తొలుత దీన్ని వ్యాగన్ రిపేర్ వర్క్‌షాప్, పీరియాడికల్ ఓవర్‌హాలింగ్ యూనిట్‌గా ప్రతిపాదించారు. ఆ తరువాత కేంద్ర ప్రభుత్వం దీని స్థాయిని పెంచింది. రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌గా బదలాయించింది.దీనికి సంబంధించిన వివరాలు, ఫొటోలను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జీ కిషన్ రెడ్డి వెల్లడించారు. ఇందులో 68 శాతం మెయిన్ షాప్ అంటే వ్యాగన్ల తయారీ కోసం కేటాయించిన యూనిట్ నిర్మాణం పూర్తయింది. మిగిలిన వాటిల్లో పెయింట్ వర్క్‌షాప్- 57, స్టోర్ వార్డు- 92, పిట్ ట్రావెర్సెన్-57, టెస్ట్ షాప్- 45 శాతం మేర నిర్మాణాన్ని పూర్తి చేసుకున్నాయి.మరో ఏడాది కాలంలో నిర్మాణం పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా వివిధ జోన్లకు ఇక్కడి నుంచే రైల్వే వ్యాగన్లు సరఫరా కావడం ఖాయంగా కనిపిస్తోంది. సంవత్సరానికి 2,400 వ్యాగన్లను తయారు చేయాలంటూ రైల్వే మంత్రిత్వ శాఖ భావిస్తోన్న నేపథ్యంలో- వీటి కొరత తీరుతుందని జీ కిషన్ రెడ్డి చెప్పారు.

## స్కూళ్లకు వేసవి సెలవుల పై తాజా నిర్ణయం



**మంగళగిరి :**తెలుగు రాష్ట్రాల్లో ఎండ తీవ్రత పెరుగు తోంది. పరీక్షలు జరుగుతున్నాయి. ఈ నెల 15వ తేదీ నుంచి ఒంటి పూట బడులు అమలు కానున్నాయి. ఎండలు అప్పుడే రికార్డు స్థాయిలో నమోదు అవుతున్నాయి. దీంతో.. పరీక్షలు పూర్తవుతేనే ఈ సారి వేసవి సెలవులు ప్రకటించాలని డిసైడ్ అయ్యారు. ఈ వేసవి లో విద్యార్థులకు 45 రోజుల పాటు వేసవి సెలవులు రానున్నాయి. ఈ మేరకు విద్యా శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించింది.రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. పాఠశాలల నిర్వహణ.. పరీక్షల పైన విద్యా శాఖ అధికారులు అప్రమత్తం అవుతున్నారు. విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఈ నెల 15వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఒంటిపూట బడులు అమలు చేయనున్నారు. మార్చి మొదటి వారం నుంచే నిర్వహించాలని ఉపాధ్యాయులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయగా 15వ తేదీ నుంచి అమలు చేసేలా పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. ఇక, వేసవి సెలవుల విషయంలోనూ కీలక ప్రతిపాదన లు సిద్ధమయ్యాయి. విద్యా క్యాలెండర్ లో తీసుకున్న నిర్ణయం మేరకు వేసవి సెలవుల్లో భాగంగా 45 రోజులకు పైగా వేసవి సెలవులు ఇవ్వనున్నారు.ఏప్రిల్ 24నుంచి సెలవులు ప్రకటించి తిరిగి జూన్ 12 నుంచి తరగతులు తిరిగి ప్రారంభం కానున్నాయి. అయితే, ప్రభుత్వం అధికారికంగా ఈ నిర్ణయం ప్రకటించాల్సి ఉంది. ప్రభుత్వం తాజాగా విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించేందుకు యాక్టివ్ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణకు వీలుగా నిర్ణయం తీసుకుంది. ఈ కార్యక్రమాన్ని మంగళగిరి నియోజకవర్గంలోని నిడమర్రు పాఠశాలలో వేసవి సెలవుల వరకు ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. వచ్చే నూతన విద్యాసంవత్సరంలో అన్ని పాఠశాలల్లో కొనసాగించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమం ద్వారా నిత్యం విద్యార్థులు గంట సేపు ఆటలు ఆడేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

## ఓ గాడ్.. జస్ట్ మిస్.. హౌరా ఎక్స్‌ప్రెస్‌కు తప్పిన పెను ప్రమాదం !



**అహ్మదాబాద్ :**అహ్మదాబాద్ నుంచి హౌరా జంక్షన్ మధ్య నడిచే హౌరా ఎక్స్‌ప్రెస్‌కు పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటన గూడూరు రైల్వే జంక్షన్ పరిధిలో చోటు చేసుకుంది. తిరుపతి జిల్లాలోని గూడూరు అదవయ్య కాలనీ ప్రాంతంలో రైలు పట్టాలు విరిగాయి. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు వెంటనే లోకో పైలట్‌ను అప్రమత్తం చేశారు. రెడ్ క్లాత్ ద్వారా లోకోపైలట్‌ను సునీల్ అనే వ్యక్తి అప్రమత్తం చేశాడు. దాంతో ఆయన రైలును నిలిపివేశారు. పట్టాలు విరగడంతో ఆ మార్గంలో సుమారు గంటపాటు రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. ఇక రైల్వే అధికారులు మరమ్మతు పనులు చేపట్టారు.ఇక ఈ రైలు అహ్మదాబాద్ నుంచి ఉదయం 00:15 గంటలకు బయలుదేరి మూడవ రోజు మధ్యాహ్నం 13:30 గంటలకు హౌరా జంక్షన్ చేరుకుంటుంది. దాదాపు 2,087 కిలోమీటర్ల దూరాన్ని 37 గంటల 15 నిమిషాల్లో పూర్తి చేస్తుంది. ఈ ప్రయాణంలో గుజరాత్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, జార?ండ్, పశ్చిమ బెంగాల్ సహా పలు రాష్ట్రాల వెళ్తుంది.

## శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయం సిపి గౌస్ ఆలం



**కరీంనగర్ :**కరీంనగర్ క్రైమ్ ఆంధ్రప్రభశాంతి భద్రతల పరిరక్షణ తమ ధ్యేయమని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలియజేశారు. ఆది వారం సిపిగా బాధ్యతలు స్వీకరించిన అనం తరం మాట్లాడుతూ అమలు చేస్తామని అయితే చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవ హరి స్తామన్నారు.ప్రజలతో మమేకమై పనిచేస్తామని, సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అక్రమ గంజాయి, డ్రగ్స్ రవాణా పై పూర్తి నిఘా ఉంటుందన్నారు. బాధ్యతలు స్వీకరించిన సీపీకి కమిషనర్ పరిధిలోని పోలీసు అధికారులు భాకాంక్షలు తెలియజేశారు.

# ఏపీలో ఎండలకు తోడు వడగాల్పులు ఈ జిల్లాల్లో భీతావహం



**అమరావతి:**ఏపీలో ఎండల తీవ్రత అనూహ్యంగా పెరుగుతోంది. ఉక్కపోత జనాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. నడి వేసవి రాకముందే రోళ్లు పగిలేలా ఎండలు కాస్తోన్నాయి. ఫలితంగా ప్రజలు రోడ్ల మీదికి రావాలంటే హడలిపోయే పరిస్థితి నెలకొంది. ఇది ఇప్పట్లో ఆగేలా కనిపించట్లేదు. మున్ముందు ఎండ తీవ్రత మరింత పెరిగే అవకాశాలు లేకపోలేదు.ఇప్పటికే పలు ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రత దిమ్మతిరిగేలా చేస్తోంది. ఇదే తరహా వాతావరణం మరి కొన్నిరోజుల పాటు కొనసాగుతుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తోన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ పగటి ఉష్ణోగ్రత భారీగా నమోదవుతుందని, వడగాల్పులు వీస్తాయని స్పష్టం చేస్తోన్నారు.పెరుగుతున్న ఎండలకు వడగాల్పులు తోడు కానున్నాయి. వేడి గాలులు మరింతగా జనాన్ని ఇబ్బందులకు గురి చేస్తోన్నాయి. పలు జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రత నమోదవుతోంది. అనేక మండలాలు వడగాల్పుల బారిన పడుతున్నాయి. ఉదయం నుంచే ఎండ తీవ్రత అధికంగా ఉంటోంది. మధ్యాహ్నానికి ఇంట్లో నుంచి అడుగు బయటపెట్టలేని పరిస్థితి ఏర్పడుతోంది.మార్చి నెల మొత్తం కూడా ఉత్తరాంధ్ర, రాయలసీమల్లో ఎండ ప్రభావం ఎక్కవగా ఉంటుంది. చిత్తూరు, అన్నమయ్య రాయచోటి, తిరుపతి, అనంతపురం, శ్రీసత్యసాయి పుట్టపర్తి, కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా మిగిలిన చోట్ల సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని ఏపీ ఎస్డీఎంఏ తెలిపింది.శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని, ప్రజలు ఎండలో బయటకి వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్త చర్యలను తీసుకోవాలని ఏపీఎస్డీఎంఏ సూచించింది.

# శ్రీవారి భక్తులకు అలర్ట్ తిరుమలలో ఈకేవైసీ తప్పనిసరి?

**తిరుమల :**తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. శుక్రవారం నాడు 67,127 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 22,910 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.47 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది.వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో తొమ్మిది కంపార్ట్‌మెంటల్లో భక్తులు స్వామివారి దర్శనం కోసం వేచివున్నారు. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి ఎనిమిది నుంచి 10 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది అన్నప్రసాదం, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.పవన్ కళ్యాణ్ రియల్ క్యారెక్టర్‌పై రేణు దేశాయ్ షాకింగ్ కామెంట్స్‌కాగా- టీటీడీ అధికారులు త్వరలో ఈకేవైసీ విధానాన్ని అమలు చేయనున్నారు. 300 రూపాయల ప్రత్యేక దర్శనం, వివిధ రకాల ఆర్జిత సేవలు సహా అన్ని రకాల టికెట్లు/టోకెన్ల జారీ, తిరుపతి, తిరుమలల్లో ఉండే వసతి భవన సముదాయాల్లో గదుల బుకింగ్‌లో ఈకేవైసీ, ఆధార్ అథెంటికేషన్ వ్యవస్థ అమలులోకి రానుంది.దీనికి కారణాలు లేకపోలేదు. టికెట్ల బుకింగ్‌లో దళారుల జోక్యాన్ని నివారించడానికి టీటీడీ అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈకేవైసీ విధానాన్ని అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనికి అవసరమైన గెజిట్ నోటిఫికేషన్‌ను రెవెన్యూ (దేవాదాయం) శాఖ కార్యదర్శి వినయ్ చంద్ జారీ చేశారు.




ఆధార్ అథెంటికేషన్, ఈకేవైసీ విధానాన్ని అమలు చేయాలంటూ టీటీడీ కొత్త పాలక మండలి తన తొలి సమావేశంలో నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అంతకంటే ముందే- ఆధార్ అథెంటికేషన్‌కు అనుమతి ఇవ్వాలంటూ టీటీడీ కార్యనిర్వహణాధికారి.. రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. దీన్ని ప్రభుత్వం కేంద్రానికి పంపించింది.ఇప్పుడు తాజాగా కేంద్ర ఐటీ, ఎలక్ట్రానిక్ మంత్రిత్వ శాఖ అనుమతులను ఇచ్చింది. ఆధార్ అథెంటికేషన్, ఈకేవైసీ అమలు విధానం కేంద్రం పరిధిలో ఉన్నందున ఈ అనుమతులను తీసుకోవడం తప్పనిసరి అయిందని టీటీడీ అధికారులు చెబుతున్నారు.ఆధార్ అథెంటికేషన్, ఈకేవైసీ అమలు వల్ల టికెట్ల బుకింగ్‌లో మరింత పారదర్శకత ఏర్పడుతుందని, టికెట్/టోకెన్ తీసుకున్న వాళ్లకు బదులుగా వేరొకరు దర్శనాలకు రావడం, వాళ్ల పేర్ల మీద గదులను బుక్ చేయడం వంటి లోపాలను సరిచేయ వచ్చని అంటున్నారు. శ్రీవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులు స్వయంగా టోకెన్లు/టికెట్లను తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేస్తోన్నారు.

# నితీష్‌కు ఎన్నికల ఆఫర్‌పై తేజస్వి ఎంతమాట అన్నారంటే..?

**బీహార్ :**ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తిరిగి చెలిమికి ఆర్జేడీ మంతనాలు సాగిస్తోందని ఊహాగానాలు వెలువడుతున్నాయి. దీనిపై మీడియా అడిగిన ప్రశ్నకు ఆర్జేడీ నేత నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ ఆదివారంనాడు ఘాటు సమాధానం ఇచ్చారు.
నితీష్‌కు ఎన్నికల ఆఫర్‌పై తేజస్వి ఎంతమాట అన్నారంటే..?పాట్నా: బీహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ ప్రధాన పార్టీల మధ్య రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తిరిగి చెలిమికి ఆర్జేడీ మంతనాలు సాగిస్తోందని ఊహాగానాలు వెలువడుతున్నాయి. దీనిపై మీడియా అడిగిన ప్రశ్నకు ఆర్జేడీ నేత నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ ఆదివారంనాడు ఘాటు సమాధానం ఇచ్చారు. "ఇలాంటి ఐడియాలు మీకు ఎవరిస్తారు? ఆయనను మేము ఎందుకు ఆహ్వానించాలి? అలాంటి ఆఫర్



ఏమీ లేదు. డోంట్ టాక్ నాన్సెన్స్" అని మండిపడ్డారు. తనకు, లాలూజీకి తప్పితే ఇతరులెవ్వరికీ ఆఫర్ ఇచ్చే అథారిటీ లేదనీ, అలాంటి ఆఫర్ ఏదీ తమ వద్ద లేనేలేదని స్పష్టం చేశారు.రాజకీయ కూటములు తరచు మారే అలవాటు నితీష్ కుమార్‌కు ఉంది. ప్రస్తుతం ఎన్డీయే కూటమిలో ఉన్న ఆయన ఎన్నికలకు ముందు కానీ, ఆ తర్వాత కానీ ఫిరాయింపులకు పాల్పడే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. ఆర్జేడీ వ్యవస్థాపకుడు లాలూ యాదవ్‌కు ఒకప్పుడు ప్రత్యర్థిగా ఉన్న నితీష్ 2015 రాష్ట్ర ఎన్నికల్లో ఆర్జేడీతో పొత్తుపెట్టుకుని విజయం సాధించారు. ఎన్నికలైన రెండేళ్ల తర్వాత ఆర్జేడీతో తెగతెంపులు చేరుకుని తిరిగి బీజీపేతో చేతులు కలిపి సీఎం అయ్యారు. 2020 ఎన్నికల్లో జేడీయూ, బీజేపీ కలిసి పోటీ చేశాయి. ఆ తర్వాత మళ్లీ రెండేళ్ల తర్వాత ఆర్జేడీ కూటమితో చెలిమిచేశారు. 2024లో లోక్‌సభ ఎన్నికలకు ముందు చివరిసారిగా నితీష్ ఎన్డీయేలో చేరారు.కౌంటర్..ఎన్‌కౌంటర్‌కాగా, గత కొద్ది రోజులుగా నితీష్ కుమార్, తేజస్వి మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరుకుంటోంది. లాలూ ప్రసాద్‌ను తానే ముఖ్యమంత్రిని చేశానని నితీష్ ఇటీవల అసెంబ్లీలో తేజస్విపై విరుచుకుపడ్డారు. లాలూ సొంత కులస్థులే (యాదవులు) వ్యతిరేకించినా తాను మాత్రం లాలూను సపోర్ట్ చేశానని చెప్పారు. ఇందుకు తేజస్వి ఘాటు రిప్లయ్ ఇచ్చారు. ఆర్జేడీ సపోర్ట్‌తోనే నితీష్ రెండుసార్లు సీఎం అయ్యారని, ఆయన పార్టీని కాపాడింది కూడా తామేనని చెప్పారు. నితీష్ కంటే ముందే లాలూ ప్రసాద్ రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా ఎన్నికయ్యారని గుర్తు చేసారు.

# ఖాళీ అయ్యే 5 ఎమ్మెల్సీ స్థానాలకు సిట్టింగులకు నో ఛాన్స్




**అమరావతి:**ఖాళీ అయ్యే ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించిన ఎన్నికల వేడి ఇప్పటికే ఏపీ రాజకీయాల్లో హీట్ రేపుతోంది. అయితే.. తాజాగా దీనికి సంబంధించిన ఒక ఆసక్తికర అంశంపై చర్చ నడుస్తోంది. దీని సారాంశం ఏమంటే.. ఇప్పుడు ఖాళీ అయ్యే ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో సిట్టింగులకు సీటు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సుముఖంగా లేరన్న మాట బలంగా వినిపిస్తోంది.ప్రస్తుతం ఎమ్మెల్సీలుగా వ్యవహరిస్తున్న వారిలో యనమల రామక్రిష్ణుడు.. అశోక బాబు.. బీటీ నాయుడు.. దువ్వారపు రామారావుల పదవీ కాలం ఈ నెలాఖరుకు పూర్తి కానుండగా.. వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చిన జంగా క్రిష్ణమూర్తి గతంలోనే రాజీనామా చేయటం తెలిసిందే. తాజాగా ఐదు ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావటం.. నామినేషన్ల కార్యక్రమం షురూ అయ్యింది.శనివారం కూటమి అభ్యర్థిగా ప్రముఖ సినీ నటుడు నాగబాబు నామినేషన్లు దాఖలు చేయటం తెలిసిందే. మిగిలిన నాలుగు స్థానాల సంగతేంటి? అందులో అధికార టీడీపీకి దక్కేస్థానాలు ఎన్ని? అభ్యర్థులు ఎవరు? అన్నది చర్చ. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం ఒక స్థానాన్ని బీజేపీకి కేటాయిస్తారని చెబుతున్నారు. అదే జరిగితే మిగిలేది మూడు స్థానాలే. కానీ.. బీజేపీ ఫోకస్ మొత్తం రాజ్యసభ స్థానాల మీదనే తప్పించి ఎమ్మెల్సీల మీద వారి ఫోకస్ లేదంటున్నారు. దీంతో.. మిగిలిన నాలుగు స్థానాలు టీడీపీకే వెళ్లనున్నట్లుగా చెబుతున్నారు.మరి.. అభ్యర్థులుగా ఎవరెవరు బరిలో నిలుస్తారు? అన్నదిప్పుడు చర్చగా మారింది. ప్రసత్నతం సిట్టింగులుగా ఉన్న నలుగురికి అవకాశంలభించదన్న మాట బలంగా వినిపిస్తోంది. అత్యంత సీనియర్ అయిన యనమల రామక్రిష్ణుడ్ను ఈసారి రెన్యువల్ అవకాశం దాదాపు లేదని స్పష్టం చేస్తున్నారు. యువ నాయకత్వాన్ని పెంచటంతో పాటు.. వారికి పదవుల్ని కేటాయించటం ద్వారా కొత్త రక్తాన్ని నింపాలన్న ఆలోచనలో ఉన్నట్లుగా తెలుస్తోంది.సీనియర్లకు ఇప్పటికే పలుమార్లు అవకాశాలు కల్పించిన నేపథ్యంలో.. ఇప్పటికి వారికే పదవులు కేటాయిస్తే.. యువతరానికి అవకాశం లభించేది ఎప్పుడూ అనేది ప్రశ్నగా మారింది. నిజానికి ఈ ప్రశ్న గతంలోనూ ఉన్నా పార్టీ సీరియస్ గా తీసుకోలేదు. విపక్ష హోదాలో గడిచిన ఐదేళ్ల అనుభవాన్ని పరిగణలోకి తీసుకొని పార్టీకి కొత్త రక్తం అవసరాన్ని గుర్తించినట్లుగా తెలుస్తోంది.
ముగ్గురు సీనియర్లను పక్కన పెట్టటం ఓకే అనుకున్నా.. వైసీపీ నుంచి వచ్చిన జంగాను సైతం పక్కను పెట్టేసే అంశంపై హాట్ చర్చ నడుస్తోంది. అయితే.. అభ్యర్థుల ప్రకటన తర్వాతే.. పార్టీ ఎలాంటి వ్యూహాన్ని అనుసరిస్తుందన్న దానిపై మరింత క్లారిటీ వచ్చే వీలుందని చెప్పక తప్పదు.

# కేంద్రీయ విద్యాలయాల్లో సీటు దక్కాలంటే అర్హతలు, మార్గదర్శకాలు

**హైదరాబాద్ :** కేంద్రీయ విద్యాలయాల్లో సీట్ల భర్తీ కోసం నోటిఫికేషన్ జారీ అయింది. 2025-26 విద్యా సంవత్స రానికి సంబంధించి కేంద్రీయ విద్యాలయ సంఘటన్ అర్హతలు.. దరఖాస్తు విధానం గురించి స్పష్టత ఇచ్చింది. 11వ తరగతి వరకు ప్రవేశాలు కల్పించనుండగా ఒకటో తరగతిలో ప్రవేశాలకు మాత్రమే ఆన్?లైన్?లో దరఖాస్తు అవకాశం కల్పించింది. మిగిలిన తరగతుల్లో ప్రవేశాలకు విద్యాలయా లకు వెళ్లి నేరుగా దరఖా స్తులు సమర్పించాలి.విద్యార్థుల వయో పరిమితి పైన నోటి ఫికేషన్ లో స్పష్టత ఇచ్చారు.తాజా నోటిఫికేషన్‌కేంద్రీయ విద్యాలయాల్లో 2025-26 అడ్మిషన్లకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఒకటో తరగతిలో చేరేందుకు మార్చి 31వ తేదీ నాటికి ఆరు నుంచి 8 ఏళ్ల మధ్యలో వయసు ఉన్న విద్యార్థులు అర హ్హలుగా పేర్కొన్నారు. జనన, కుల ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి. దరఖాస్తులను పరిశీలించి, లాటరీలో ఎంపికైన విద్యార్థుల వివ రాలను విద్యాలయం సంఘటన్ నేరుగా ఆయా కేవీఎస్?లకు అందజేస్తుంది. మిగిలిన తరగతుల్లో ప్రవేశాలకు విద్యాలయాలకు వెళ్లి నేరుగా దరఖాస్తులు సమ




ర్పించాలి. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు లాటరీ పద్ధతిలో సీట్ల కేటాయించనున్నారు. తొలి జాబితా ఈనెల 25న, రెండో జాబితా ఏప్రిల్?2న, మూడో జాబితా ఏప్రిల్?7న ఉంటుంది.వీరికి ప్రాధాన్యతఇక, అడ్మిషన్లలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు, మాజీ సైనిక ఉద్యోగుల పిల్లలకు ప్రథమ ప్రాధాన్యం ఉంటుంది. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వ అనుబంధ సం స్థల ఉద్యోగుల పిల్లలకు ద్వితీయ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు తృతీయ ప్రాధాన్యం కల్పిస్తారు. రాష్ట్ర ప్రభుత్వ అనుబంధ సంస్థల ఉద్యోగుల చిన్నారులకు నాలుగో ప్రాధాన్యం ఉంటుంది. విద్యాహక్కు చట్టం కింద 10 సీట్లు పాఠశాలకు ఐదు కిలోమీటర్ల పరిధిలోని వారు అర్హులుగా పేర్కొన్నారు. కేంద్రీయ విద్యాలయాల్లో 1 నుంచి 11వ తరగతి వరకు ప్రవేశాలకు రిజర్వేషన్ ఎస్సీ 15 శాతం, ఎస్టీ 7.5 శాతం, ఓబీసీ 27 శాతం, దివ్యాంగులకు 3 శాతం ఉంటుంది.ఎంపిక ఇలారెండో తరగతిలో ప్రవేశానికి 7-9 ఏళ్లు, 3, 4వ తరగతుల విద్యార్థులకు 8-10ఏళ్ల వయస్సు, 5వ తరగతికి 9-11, ఆరుకు 10-12గా వెల్లడించారు. అదే విధంగా 7వ తరగతికి 11-13, 8వ తరగతికి 12-14, 9వ తరగతికి 13-15, 10వ తరగతికి 14-16 ఏళ్ల మధ్య ఉండాలని నోటిఫి కేషన్ లో స్పష్టం చేసారు. రిజర్వుడ్ కేటగిరీ విద్యార్థులకు వయోపరిమితిలో సడలింపు ఇస్తారు. కేంద్రీయ విద్యాలయాల్లో ప్రతి తరగతికి రెండు సెక్షన్లు, ప్రతి సెక్షన్‌కు 40 సీట్ల చొప్పున 80 మందికి ప్రవేశం ఉంటు ందని వివరించారు.ఒకటో తరగతిలో ప్రవేశాలకు ఆన్‌లైన్ లాటరీ సిస్టమ్ ద్వారా ఎంపిక చేయనుండగా 2నుంచి 8వ తంగతి వర కు ప్రాధాన్యతల ఆధారంగా సీట్లు కేటాయిస్తారు.

# ఇక కన్ఫామ్ టికెట్ ఉంటేనే రైల్వే కీలక నిర్ణయం



**ఢిల్లీ:**రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రయాణీకుల రద్దీకి అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యల పైన ఉన్నత స్థాయి సమీక్ష జరిగింది. ఢిల్లీలో జరిగిన తొక్కిసలాట.. పలువురు ప్రాణాలు కోల్పోవ టంతో తక్షణ చర్యల పైన రైల్వే శాఖ ఫోకస్ చేసింది. మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక సమీక్ష చేసారు. అందులో భాగంగా రైల్వే స్టేషన్లలో ప్రధాన రైళ్లు వచ్చే వేళ.. అధికంగా రద్దీగా ఉండే స్టేషన్లు గా దేశ వ్యాప్తంగా గుర్తించిన 60 స్టేషన్లలో ఒక ప్లాట్ ఫాం పైకి అనుమతించే విషయంలో నిర్ణయం తీసుకున్నారు.
కన్ఫామ్ టికెట్ ఉంటేనేఇకపై కన్ఫామ్ టికెట్ ఉన్న ప్రయాణికులను మాత్రమే ప్లాట్‌ఫామ్‌పైకి అనుమతించనున్నారు. దేశంలో అతిపెద్దవైన 60 రైల్వే స్టేషన్లలో ఈ విధానాన్ని అమలు చేయనున్నారు. స్టేషన్లలో రద్దీని తగ్గించడంతో పాటు ప్రయాణికుల భద్రతను నిర్ధారించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. ప్రయాణీకులను సాగన ంపేందుకు కోసం బంధువులు, మిత్రులు ప్రధాన స్టేషన్లలో పెద్ద సంఖ్యలో వస్తున్న విషయాన్ని రైల్వే అధికారులు వివరించారు. దీని కారణం గా అసలైన ప్రయాణీకులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయనే అంశం పైన ఈ సమీక్ష లో చర్చ జరిగింది. దీంతో, ఈ నిర్ణయం తీసుకున్నారు.ఈ స్టేషన్లలో అమలుదేశ వ్యాప్తంగా రద్దీ ఎక్కువగా ఉండే 60 ప్రధాన రైల్వే స్టేషన్లలో ఈ విధానం ముందుగా అమలు చేయాలని డిసైడ్ అయ్యారు. ఢిల్లీ, ముంబాయి, చెన్నై, బెంగళూరు సిటీ, ఛత్రపతి రైల్వే స్టేషన్ తో పాటుగా పలు ముఖ్యమైన జంక్షన్లు అందులో ఉన్నాయి. ప్లాట్ ఫాం మీదకు ప్రయాణీకులను మాత్రమే అమలు చేయనున్నారు. ఇక, వారితో వచ్చే వారికి ప్లాట్ ఫాం మీదకు అనుమతించరు. స్టేషన్ ప్రాంగణంలోనే వారికి వీడ్కోలు పలకాల్సి ఉంటుంది. తొలి విడతలో ఈ 60 స్టేషన్లలో అమలు ప్రక్రియ పరిశీలించిన తరువాత విడతల వారీ గా దేశ వ్యాప్తంగా అమలు చేయాలని రైల్వే శాఖ భావిస్తోంది.కీలక నిర్ణయాలుఇదే సమీక్షలో మరి కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎంపిక చేసిన స్టేషన్లలో ప్లాట్ ఫాంల పైన రద్దీని పర్యవేక్షించి.. నియంత్రించేందుకు సీసీ కెమెరాలతో పాటుగా ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ప్లాట్ ఫాం ల పైన సమన్వయం కోసం స్టేషన్లలో పని చేసే రైల్వే సిబ్బందిని అదనంగా నియమించనున్నారు. ఈ నిర్ణయాలు తక్షణం అమల్లోకి తీసుకురావాలని డిసైడ్ అయ్యారు. దీంతో, ఇక ఈ 60 రైల్వే స్టేషన్లలో కన్ఫర్మ్ టికెట్ ఉంటేనే ప్లాట్ ఫాం పైకి ఎంట్రీ దక్కనుంది.

# అమరావతికి మరో మణిహారం

**అమరావతి :**ఏపీ రాజధాని అమరావతి కేంద్రంగా ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకుంది. రాజధాని పనులు ఈ నెల 15 లోగా ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఇప్పటికే టెండర్లను పిలి చింది. దాదాపు రూ 40 వేల కోట్ల విలువైన పనులు ప్రారంభిస్తోంది. కేంద్రం ఇప్పటికే అమరావతి ప్రత్యేక రైల్వే లైన్ కు ఆమోదం తెలిపింది. ఇప్పుడు అమరావతితో పాటుగా శ్రీకాకుళంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాల ఏర్పాటు దిశగా కసరత్తు మొదలైంది.గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాలురాజధాని అమరావతి కేంద్రంగా గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయ ఏర్పాటు దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. రెండు గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాల ఏర్పాటుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఒకటి అమరావతిలో.. మరొకటి శ్రీకాకుళం జిల్లాలో ఏర్పాటుచేయాలని ఆలోచన చేస్తోంది. ఇందు కోసం ప్రీ-ఫీజిబిలిటీని పరిశీలించేందుకు సాంకేతిక, ఆర్థిక సాధ్యాసాధ్యాల నివేదిక (టీఈఎఫ్ఆర్) రూపొందించేందుకు కన్సల్టెంట్ల నియామకానికి ఏపీ విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ (ఏపీఏడీసీ) టెండర్లను ఆహ్వానించింది. ఆన్‌లైన్‌లో టెండర్ల దాఖలుకు ఈ నెల 21 వరకు గడువు ఇచ్చింది. ఈ నెల 24న సాంకేతిక బిడ్‌లు, 27న ఫైనాన్షియల్ బిడ్‌లు తెరవనుంది. అమరావతి అంతర్జా తీయ విమానాశ్రయం ఏర్పాటుకు ఏ ప్రాంతం అనుకూలమో కూడా కన్సల్టెన్సీ సంస్థే సూచించా లని నిబంధనల్లో పేర్కొంది.ఏ విధానంలో వెళ్లాలిశ్రీకాకుళం జిల్లాలో సముద్ర తీరానికి సమీపంలో నిర్మించనున్నట్లు ఏపీఏడీసీ వివరించింది. తాజా మార్గదర్శకాలకు అనుగుణంగా విమానాశ్రయాల నిర్మాణానికి కాన్సెప్ట్ మాస్టర్‌ప్లాన్, ఫైనాన్షియల్ మోడల్, ప్రాజెక్ట్ స్ట్రక్చర్లను రెడీ చేయాలని తెలిపింది. ఒక్కో విమానాశ్రయ నిర్మాణానికి అయ్యే ఖర్చు ఎంత.. ఎన్ని దశల్లో వీటిని చేపట్టాలనేది సూచించాలని స్పష్టం చేసింది. అదే విధంగా ప్రభుత్వ - ప్రైవేట్ భాగస్వామ్యం, జాయింట్ వెంచర్ వంటి



విధానాల్లో దేనిని అనుసరిస్తే ప్రయోజనం ఉంటుందో సూచించాలని పేర్కొంది. ఈ రెండు ప్రాంతాల్లో విమానాశ్రయాల ఏర్పాటు ద్వారా రాష్ట్రానికి వచ్చే ఆదాయం ..అంచనాలను సిద్ధం చేయాలని సూచించింది.మాస్టర్ ప్లాన్‌విమానాశ్రయాలకు రాష్ట్రంలో భవిష్యత్ లో ఉండే డిమాండ్.. ఏయిర్ ట్రాఫిక్ వృద్ధి ఎలా ఉంటుం దనే అంశాలనూ శోధించాలని స్పష్టం చేసింది. ప్రభుత్వం నుంచి అందించాల్సిన ప్రోత్సాహ కాల పైన సూచనలు చేయాలని నిర్దేశించింది. విమానాశ్రయాలకు చేరుకునేందుకు అభివృద్ధి చేయా ల్సిన రవాణా మార్గాలపైనా కన్సల్టెన్సీ సంస్థలు రిపోర్ట్ ఇవ్వాలని సూచించింది. రాబోయే 35 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కాన్సెప్ట్ మాస్టర్‌ప్లాన్ రూపొందించాలని వివరించింది. ఏపీఏ డీసీ పేర్కొన్న అంశాల మేరకు నివేదికలు వచ్చిన తరువాత అమరావతి, శ్రీకాకుళంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాల ఏర్పాటు పైన తదుపరి నిర్ణయాలు జరిగే అవకాశం కనిపిస్తోంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## నూతన ఆర్ఎస్ ఫర్నిచర్ షాప్ ప్రారంభించిన ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షెట్కార్



**నారాయణఖేడ్ : మార్చి 9,** నారాయణాఖేడ్ మున్సిపాల్టీ లో అర్ఎస్ ఫర్నిచర్ షాప్ ను ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్, డీసీసీ ప్రధానకార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డితో కలిసి ప్రారంభిచారు.ఈ సందర్బంగా ఫర్నిచర్ షాప్ యాజమాన్యం కు శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసం సందర్బంగా ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొనడం జరిగింది.వారితో నారా యణఖేడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు తాహిర్ అలీ, నారాయణఖేడ్ నియోజికవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు నెహ్రు నాయక్,జిల్లా దిశ కమిటీ సభ్యులు ప్రకాష్ రాథోడ్, మోహిద్ పటేల్,మాజీ ఎంపీటీసీ లు పండరి రెడ్డి,ముంతాజ్, మోహినొద్దీన్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## సాలూరు టౌన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, మార్చి 9,** మార్చి 8 న ప్రపంచ వ్యాప్తంగా మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు.వివిధ రంగాలలో విశేష సేవలందించిన వారికి సత్కరించడం ఆనవాయితీ.అంతర్జాతీయ మహిళా దినోత్సవ దినం సందర్బంగా సాలూరు వాసవి క్లబ్ విజయం, వనితా శ్రీ వారు సంయుక్తంగా నిర్వహించిన టీచర్స్ , మహిళా పోలీస్ వారికీ సన్మానం జరిగింది. మహిళ అంటే ఆదిపరాశక్తి కి మరో రూపం గా అభివర్ణించారు.

## తొలుత మార్కుల ప్రకటన.. అభ్యంతరాలుంటే రీకౌంటింగ్

**తరువాతే 1:2 నిష్పత్తిలో గ్రూప్-1 జాబితా**




**హైదరాబాద్: మార్చు 9** రాష్ట్రంలో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి నిర్వహించిన రాతపరీక్షల్లో అభ్యర్థులు పొందిన ప్రాథమిక మార్కుల వివరాలు సోమవారం వెల్లడికానున్నాయి. తొలుత టీజీపీఎస్సీ అభ్యర్థుల మార్కులను ప్రకటిస్తుంది. తరువాత అభ్యంత రాలున్న వారి నుంచి రీకౌంటింగ్ ఆప్షన్లు స్వీకరిస్తుంది. ఆ ప్రక్రియ ముగిశాక 1:2 నిష్పత్తిలో జాబితాను వెల్లడించనుంది. తొలుత గ్రూప్-1 ఆరు పేపర్లలో సాధించిన మార్కులను కలిపి మెరిట్ జాబితాతో పాటు సబ్జెక్టుల వారీగా సాధించినవి అభ్యర్థుల వ్యక్తిగత లాగిన్‌లో పొందుపరుస్తుంది. తుది మార్కుల లెక్కింపుపై సందేహాలుంటే అభ్యర్థులు 15 రోజుల్లోగా ఒక్కోపేపర్‌కు రూ.వెయ్యి చెల్లించి రీకౌంటింగ్‌కు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఇలా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, ఆయా పేపర్లలో మార్కులను మరోసారి గణిస్తారు. లెక్కింపులో పొరపాట్లు ఉంటే సరిచేసిన తర్వాత మెరిట్ ఆధారంగా 1:2 నిష్పత్తిలో ధ్రువీకరణ పత్రాల పరిశీలన జాబితాను టీజీపీఎస్సీ వెల్లడించనుంది. కాగా గ్రూప్-1 ప్రధాన పరీక్షలకు 21,093 మంది అభ్యర్థులు హాజరుకాగా, ఒక్కో పోస్టుకు దాదాపు 38 మంది పోటీపడుతున్నారు.

## విద్యార్థులు,కార్మికులతో మమేకమైన కార్మిక శాఖ మంత్రి

**బ్రేక్ ఫాస్ట్ లో చిట్ చాట్ విద్యార్థులతో ముచ్చట్లు స్టాల్స్ పరిశీలన**



**అనకాపల్లి : మార్చి 9,** అనకాపల్లిలో ఆదివారం ఉదయం జరిగిన జాతీయ భద్రత వారోత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కార్యక్రమం అనంతరం విద్యార్థులు కార్మికులతో మమేకమయ్యారు. ఉదయం ఫలహారం చేస్తూ చిన్నారులతో ముచ్చటించారు. మరి విద్య ఆటపాటలు గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే కార్మికులతో కూడా కలసి అల్ప హారం చేసిన మంత్రి వారి సమస్యలను తెలుసుకుంటూ కాసేపు ముచ్చటించారు. పనిలో పనిగా కార్మికుల కూడా వారి బాధలను మంత్రికి చెప్పుకున్నారు. వారం దరూ తో కలిసి నడిచిన మంత్రి అనంతరం అక్కడి ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను పరిశీ లించారు. విద్యార్థులతో కార్మికులతో కలసి అల్పాహారం హారం చేయడం ఎంతో ఆనందంగా ఉందని, స్వయంగా వారి అభిప్రాయాలు తెలుసుకోగలిగామని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు.

## 54 వ జాతీయ భద్రత వారోత్సవాల జెండా ను ఆవిష్కరించి మంత్రి

**జెండా ఊపి నడక ప్రారంభించిన రాష్ట్ర కార్మిక, కర్మాగార శాఖ మంత్రి వసంశెట్టి సుభాష్**




**అనకాపల్లి : మార్చి 09,**

54 వ జాతీయ భద్రతా వారోత్సవాల భాగంగా కార్మిక, కర్మాగార బాయిలర్, వైద్య భీమా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎన్ టి ఆర్ స్టేడియం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ఆంధ్రప్రదేశ్ కార్మిక, కర్మాగార బాయిలర్ ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పాల్గొన్నారు. 54 వ జాతీయ భద్రతా జెండాను ఆవిష్కరించి స్టేడియం నుండి పెంటకోట కన్వెషన్ సెంటర్ వరకు భద్రత పై అవగాహన వాక్ థన్ ను (నడక) ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, యలమంచలి శాసనసభ్యులు సుందరపు విజయ కుమార్, కర్మాగార శాఖ డైరెక్టర్ చంద్ర శేఖర్ మూర్తి, కర్మాగార సంయుక్త ముఖ్య తనిఖీ అధికారి జె శివ శంకర్ రెడ్డి, జిల్లా పరిశ్రమల కేంద్రం జి ఎం నాగ రాజు రావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈ ఈ ముకుందా రావు, ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, నేవీ, ఫైర్ సర్వీసెస్, బృందాలు, ఎన్ టి పి సి, హేటరో ఫార్మా కంపెనీ, అచ్చుతాపురం, పరవాడ కర్మాగారల కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# నేటి అరోగ్య సలహాలు వేసవి కాలంలో వచ్చే వ్యాధులు అనారోగ్య సమస్యలు,జాగ్రత్తలు

**మార్చి 9,** :వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరగడంతో పలు రకాల ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. దాహం, డీహైడ్రేషన్, వడదెబ్బ, జీర్ణ సమస్యలు, చర్మ వ్యాధులు వంటి సమస్యలు వేడికి సంబంధించిన ప్రతికూల ప్రభావాలుగా కనిపిస్తాయి.వేసవి కాలంలో ఎక్కువగా వచ్చే ఆరోగ్య సమస్యలు1, డీహైడ్రేషన్, వడదెబ్బ అధిక ఉష్ణోగ్రతల వల్ల శరీరంలో నీటి శాతం తగ్గిపో తుంది, దాంతో శరీరానికి అవసరమైన ఎలక్ట్రోలైట్స్ లోపించి అలసట, తలనొప్పి, వడదెబ్బ వచ్చే అవకాశం ఉంటుంది. ఎండలో ఎక్కువసేపు ఉన్నప్పుడే కాకుండా, తగినంత నీరు తాగక పోయినా డీహైడ్రేషన్ సమస్య ఏర్పడుతుంది.2,ఆస్తమా – ఊపిరితిత్తుల సమస్యలువేసవిలో గాలి పొల్యూషన్ ఎక్కువగా ఉండడం వల్ల ఆస్తమా,శ్వాసకోశ వ్యాధులు ఎక్కువగా ప్రభావితం అవుతాయి.ధూళి, పొగ, పొల్యూషన్ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఉండటాన్ని నివారించాలి.ఆస్తమా ఉన్నవారు తమ వెంట ఇన్హేలర్,మెడిసిన్స్ తప్పనిసరిగా ఉంచుకోవాలి.3,చర్మ సమస్యలు – అలర్జీలుచెమట అధికంగా కారడం వల్ల చర్మం మురికితో ముడిపడి ఫంగల్ ఇన్ఫెక్షన్లు, రాషెస్ ఏర్పడతాయి.శోభి మచ్చలు (తినియా



వెర్సికలర్) వేసవిలో అధికంగా ప్రబలతాయి.యూవీ రేడియేషన్ కారణంగా చర్మం కమిలిపోవడం, సన్‌బర్న్, మచ్చలు ఏర్పడే ప్రమాదం ఉంది.విరేచనాలు – కలరా.వేసవిలో భోజనం త్వరగా పాడవడం, నీటి కాలుష్యం పెరగడం వల్ల విరేచనాలు, కలరా వంటి సమస్యలు వస్తాయి.రహదారి పక్కన ఉన్న ఆహారం, కలుషితమైన నీరు తాగడం వల్ల బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశముంది. మూత్రనాళ ఇన్ఫెక్షన్లు కిడ్నీ సమస్యలువేసవిలో నీటి తగ్గుదల వల్ల మూత్రంలో మలినాలు పేరుకుని యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్లు సోకే అవకాశం ఉంటుంది.తగినంత నీరు తాగకపోతే కిడ్నీ రాళ్లు ఏర్పడే అవకాశం కూడా ఎక్కువ.

వేసవి జాగ్రత్తలు, నివారణ చర్యలు రోజూ కనీసం 3–4 లీటర్ల నీరు తాగాలి. ఒకసారి ఉడికించిన లేదా ఫిల్టర్ చేసిన నీరు తాగాలి. పొడిగా, వేడిగా ఉండే ఆహారాన్ని తగ్గించి, పండ్లు, కూరగాయలు ఎక్కువగా తినాలి.పొల్యూషన్ ఎక్కువగా ఉన్న ప్రదేశాలకు వెళ్లినప్పుడు మాస్క్ ధరించడం ఉత్తమం.

పొడిపోతే ఊపిరితిత్తుల సమస్యలున్నవారు వైద్యుల సూచనల ప్రకారం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఎక్కువ నీరు తాగాలి, ఎక్కువ ఉప్పు ఉన్న ఆహారాన్ని తగ్గించాలి.ఎండలో ఎక్కువసేపు ఉండడం వల్ల సన్‌బర్న్, డీహైడ్రేషన్ సమస్యలు వస్తాయి, కాబట్టి సన్‌స్క్రీన్ వాడడం, హాట్ టైమ్‌లో బయటికి వెళ్లకుండా ఉండటం మంచిది.హైడ్రేటింగ్ ఫుడ్స్ (కాకర, దోసకాయ, ముజ్జిగ, కొబ్బరి నీరు) తినడం వల్ల వేడి తగ్గుతుంది. “ఆరోగ్యమే మహాభాగ్యం” వేసవిలో ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, సరైన జాగ్రత్తలు తీసుకుని ఆరోగ్యంగా ఉండండి.

# ఆశా వర్కర్ పై అత్యాచారానికి పాల్పడ్డ నిందితునిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ,అత్యాచారం కేసు నమోదు చేయాలీ

**సి ఐ టి యు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**
**సిఐటియు జిల్లా కార్యదర్శి ముంజం. శ్రీనివాస్**




**కొమరం భీమ్ ఆసిఫాబాద్ :మార్చి 09** : జగిత్యాల జిల్లా లో ఆశా వర్కర్ పై అత్యాచారానికి పాల్పడ్డ నిందితునిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదివారం కాగజ్ నగర్ పట్టణ ము లో వివిధ వార్డులనుండి అంబేడ్కర్ విగ్రహం నుండి రాజీవ్ గాంధీ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ.. జగిత్యాల జిల్లా రాయికల్ లో దళిత మహిళ అయిన ఆశ వర్కర్ డ్యూటీ పూర్తి చేసుకుని ఇంటికి తిరిగి వెళుతుండగా, ఒక కామాంధుడు దౌర్జన్యం చేసి, బెదిరించి అత్యాచారానికి పాల్పడ్డాడు.

మహాశివరాత్రి రోజున ఘటన జరిగి పది రోజుల అవుతున్నా, నిందితున్ని పోలీసులు ఇప్పటివరకు అరెస్టు చేయలేదు. తక్షణమే నిందితునిపై ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలి, పోలీసుల నిర్లక్ష్యం, ప్రభుత్వం కఠినంగా వ్యవహరించక పోవడంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. ఇవి పునరావృతం కాకుండా రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు అధికార యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించి, చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, మహిళల రక్షణ కోసం తగిన చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నదని అన్నారు.

ఈ ఘటనలో బాధితురాలికి సరైన వైద్యం అందించలేదు. పోలీస్ యంత్రాంగం నిందితునికి అండగా ఉండి బాధితురాలికి అన్యాయం చేసే వైఖరి అవలంబిస్తున్నట్టు కనబడుతుంది. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు అధికారుల మీద చట్టపరంగా చర్యలు తీసుకోవాలి. ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి నిందితున్ని కఠినంగా శిక్షించాలి. బాధితురాలికి సరైన వైద్యం అందించి,50 లక్షల రూపాయలు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఇంటి స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాజేందర్ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, శంకర్,కార్యదర్శి ఆర్ త్రివేణీ. పద్మ, అంగన్వాడి టీచర్స్, వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు రాజేశ్వరీ, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు,ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పద్మా శారదా, ఆఫీసు బేరర్ వెలిశాల క్రిష్ణమాచారి,గ్రామ పంచాయితీ జిల్లా అధ్యక్షులు మోరేశ్వర్, ఐకేపీ ఉద్యోగుల యూనియన్ జిల్లా అధ్యక్షులు రోజా, కోశాధికారి ధన్రాజ్ తదిత రులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల మెటీరియల్ అందజేత

**-పేదరికంపై యుద్ధానికి చదివే ఆయుధం**
**-లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాసుల రవికుమార్**



**చెన్నారావుపేట: 9 మార్చి** :వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల 10వ తరగతి చదువుతున్న 46 మంది విద్యార్థులకు లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాసుల రవికుమార్ ఆదివారం పరీక్ష ప్యాడ్లు అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి రవికుమార్ మాట్లాడుతూ: విద్యార్థులు రానున్న పదవ తరగతి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని, తాము ఎంచుకున్న రంగాల్లో విజయం సాధించాలని అన్నారు. ఆదర్శ పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ తన సంపాదనలో కొంత భాగము గ్రామీణ ప్రాంత విద్యార్థుల విద్యాసేవకై కేటాయిస్తూ రవికుమార్ ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారని స్పెషల్ ఆఫీసర్ జ్యోతి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు పరీక్షల మెటీరియల్ తో పాటు, గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తూ తనవంతుగా

ఎన్నో సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటున్న రవికుమార్ దారిలో నడుస్తూ ముందుకు వెళు తున్నట్లు పదవ తరగతి విద్యా ర్థుల అవగాహన సదస్సులో పాల్గొన్న జాయిన్ హ్యాండ్స్ ఫౌండేషన్ సభ్యులు రంజిత్ కువ ార్, సందీప్, రాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో లీడ్ ఫౌండేషన్ చెన్నారావుపేట మండల ఇన్చార్జి, ఎన్.హెచ్.ఆర్.సి జిల్లా అధికార ప్రతినిధి నర్మెట్ట యాదగిరి, ఉపాధ్యాయులు సు జాత, షాహినా, సుజాత ఉమా రాజ్యలక్ష్మి, యశోద అనిత, భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న తోటి డ్రైవర్లు



**హుజూర్నగర్ :మార్చి 9.** :పరిమళించిన మానవత్వం ఆపదలో ఉన్న తోటి డ్రైవర్ మిత్రుడికి మేము న్నామంటూ చేయుత. వివరాల్లోకి వెళితే సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం వేపల సింగారం గ్రామ వాసి ఉల్లెందుల రాజేష్ తండ్రి శంభయ్య అను యువకుడు వృత్తి రిత్య కారు డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈమధ్య తీవ్ర అనారోగ్యంతో బాధపడు తున్నాడు.అతని వైద్య ఖర్చులకు పెద్ద మొత్తంలో ఖర్చువగా, ప్రస్తుతం వైద్యం చేయించుకునే స్తోమత లేక ఇబ్బంది పడుతున్నాడు.ఈ విషయం తెలుసుకున్న హుజూర్నగర్ ది లైట్ మోటార్ వెహికల్ యూనియన్ డ్రైవర్ మిత్రులందరూ నీకు మేమున్నాం అంటూ వారి చేతనైన ఆర్థిక సహాయంతో పాటు 50 కేజీల బియ్యం బ్యాగు ఇవ్వటం జరిగింది. దీనితోపాటు వీల్ చైర్, స్వీట్లు,పండ్లు ఇచ్చి అతని పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు చామకూరు అంజి, యూనియన్ నాయకులు,సభ్యులు అందరూ పాల్గొనడం జరిగింది.

## మక్కువ లో ఛలో పిఠాపురం పోస్టర్ ఆవిష్కరణ



**పార్వతీపురం మన్యం జిల్లా,సాలూరు,మార్చి 9** జనసేన సాలూరు నియోజకవర్గ సమన్వయకర్త గేదెల రిషవర్ధన్ ఆధ్వర్యంలో మార్చి 14న పిఠాపురం చిత్రాడ వద్ద నిర్వహించనున్న జనసేన ఆవిర్భావ దినోత్సవ సభకు పెద్ద ఎత్తున జనసైనికులు, వీర మహిళలు పార్టీ నాయకులు తరలి రావాలని, అదే విధంగా బైక్ లపై వెళ్ళాలనుకునేవారు హెల్మెట్ తప్పకుండా ధరించాలని, మిగిలిన వాహనాలలో వెళ్ళేవారు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ పవన్ కళ్యాణ్ గౌరవం పెంచే విధంగా తగు జాగ్రత్తలు పాటిస్తూ వెళ్లి రావాలి అని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సాలూరు మండల అధ్యక్షులు శివ కృష్ణ మాట్లాడుతూ ఇది ఆవిర్భావ సభ మాత్రమే కాదు ఆనంద సభ సంతోష సభ అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మెంటాడ మండల జనసేన నాయుకులు సబ్బవరపు రాజశేఖర్ , జగదీష్ , రాజు ,చంటి ,శ్రీనివాస్, శేఖర్, కిరణ్ ,శంకర్ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా బండి మహంకాళమ్మ జాతర మహొత్సవం



**విజయనగరం జిల్లా, మెంటాడ:మార్చి 9,** కొత్త వాహన పూజలతో, కోరిన కోర్కెలు తీర్చే దేవతా మూర్తి గా ప్రసి ద్ధిగాంచిన శ్రీబండి మహ ంకాళమ్మ జాతర మహొ త్సవం పెద్ద మేడపల్లి గ్రామ ంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం 5 గంటలకు ప్రారంభమైన పూజా కార్యక్రమాలకు గ్రామం నుండి ఇతర గ్రామాల నుండి సుమారు పదివేల మంది వివిధ పూజ సామగ్రితో అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులను పొందుకున్నారు. కోరిన కోర్కెలను తీర్చే అమ్మవారిగా వాహన సంరక్షణ దేవతగా ఆయురారోగ్యాలు ప్రసాదించే తల్లిగా ఏటేటా బండి మహంకాళమ్మ జాతరను ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదని భక్తులు తెలిపారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆలయ నిర్వహకులు ఆలయ సంరక్షకులు బొడ్డు బుచ్చయ్య మాట్లాడుతూ భక్తుల కోర్కెలను తీర్చడంలో ప్రధాన దేవతగా బండి మహంకాలమ్మను కొలుస్తారని ప్రతి ఆదివారం, బుధవారం కొత్తగా కోరికలు కోరుకునే భక్తులు , కోరిన కోర్కెలు నెరవేరిన తర్వాత మ్రక్కులు తీర్చుకునే భక్తులు వచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందుకుంటారని చెప్పారు. ఈ జాతరలో ఎంపీటీసీ రెడ్డి ఎర్నాయుడు, పూడి ధనుంజయ్ రావు, కిలాడి సన్యాసిరావు, రెడ్డి సింహాచలం మాస్టారు, వజ్రపు బంగారాజు, కొవ్వాడ సన్యాసిరావు (సన్నీ), కుమరాపు ధర్మ, గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించిన కంచర్ల శ్రీవాణి



**గుర్రంపోడు: మార్చి 9,** :శివ జ్యోతి నగర్ కాలనీ వాసులు అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా శివ జ్యోతి కాలనీ మహిళలందర్ తో గుర్రంపోడు మండల బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు కంచర్ల శ్రీవాణి రెడ్డి కేక్స్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుంటూ పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు,.ఈ కార్యక్రమంలో మహిళా మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేద్దాం జనసేన సమన్వయకర్త డాక్టర్ బి.వి నరేష్




**కుప్పం మార్చి 09,** :జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుక "ఛలో పిఠాపురం" ఆత్మీయ సమావేశంను విజయవంతం చేయాలని జనసేన కుప్పం నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ బి.వి నరేష్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మార్చి 14న పిఠాపురంలో నిర్వహించిన చలో పిఠాపురం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్క జన సైనికులు, వీర మహిళలు ముందుకు రావాలని కోరారు. మండల అధ్యక్షులతో సమావేశం నిర్వహించామని నియోజ కవర్గంలోని నాలుగు మండలాల జనసైనికులు, వీర మహిళలు పిఠాపురంలో నిర్వహించే ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేసేందుకు కుప్పం నుంచి భారీగా తరలి వెళ్ళనున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయా లన్నారు. అనంతరం చలో పిఠాపురం గోడపత్రికను ఆవిష్కరించారు. సమావేశంలో రామ మూర్తి వేణు మునెప్ప వామన మూర్తి పవన్ మహేష్, అమీర్, హరీష్, కిషోర్, నవనీత, సురేష్, గణేష్, హంసాగిరి, బాలు, పవన్, భాస్కర్, పాండు, చంద్రశేఖర్, రాహుల్ తదితరులు ఉన్నారు

# కోనాపురం శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి ఆహ్వానం



**చెన్నారావుపేట: 9 మార్చి** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో నేడు జరగబోయే 11వ వార్షిక కళ్యాణ మహోత్సవానికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డిని ఆహ్వానించారు. ఆదివారం హనుమకొండలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఆలయ అర్చకులు శివకృష్ణచార్యులు, పార్టీ నాయకులు జాతరకు ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి అందజేశారు.ఆలయ నిర్మాణం ప్రారంభమైన తర్వాత గుట్టపై ఎంతో వైభవంగా జాతర వేడుకలు నిర్వహిస్తున్నట్లు, 10 మార్చి సోమవారం జరిగే 11వ వార్షిక కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానిస్తూ నర్సంపేట నియోజకవర్గంలో ఎంతో వైభవంగా నిర్వహించే ఈ జాతరకు ముఖ్య అతిథులుగా వారిని పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు కళ్లెపు రాజశేఖర్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ మండల నరసింహరాములు పాల్గొన్నారు.

# హెూలీ నాడు మీ ఇంట్లో ఈ వస్తువులు ఉంటే నష్టాలు తప్పవా ..!



దేశ వ్యాప్తంగా ప్రజలందరూ జరుపుకునే పండుగల్లో హెూలీ ఒకటి. హెూలీ పండుగ తమ జీవితాల్లో కొత్త రంగులు తీసుకురావాలని అంతా కోరుకుంటారు. సాధారణంగా ప్రతి ఏడాది హెూలీ పండగను భారతదేశంలో ఫాల్గుణ మాస పౌర్ణమి రోజున నిర్వహిస్తారు. ఈ సంవత్సరంలో పౌర్ణమి మార్చి 14న వచ్చింది. అయితే హెూలీ పండగ నిర్వహించ డానికి ముందు హెూలికా దహనం చేయాల్సి ఉంటుంది. అది కూడా శుభ ముహూర్తం నిర్ణయించి రాత్రి సమయంలో నిర్వహిస్తారు. అయితే ఈ ఏడాది హెూలికా దహనాన్ని మార్చి 13న అంటే గురువారం రోజున నిర్వహించాలి. అయితే హెూలికా దహనం భద్ర కాలంలో చేయకూడదు. అయితే మార్చి 13 గురువారం రాత్రి 10.37 వరకు భద్ర కాలం ఉంది. అందువల్ల చాలా ప్రాంతాల్లో శుభ ముహూర్తం చూసుకొని గురువారమే హెూలికా దహనం చేయడానికి నిర్ణయించారు. దీంతో హెూలీ పండుగ మార్చి 14 శుక్రవారం రోజున ఫిక్స్ అయ్యింది.అయితే కొన్ని వాస్తు నియమాలు పాటించడం ద్వారా హెూలీ సంతోషంతో పాటు సంపద కూడా తీసుకువస్తుందని వేద పండితులు చెబుతున్నారు. వాస్తు శాస్త్రం ప్రకారం హెూలికా దహనం ముందు మీ ఇంటి నుంచి ఈ వస్తువులను కచ్చితంగా తొలగించాలని సూచిస్తున్నారు. లేదంటే తీవ్ర నష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

# మానుకోట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అసాంఘిక కార్యక్రమాలు, మందు సీసాల దర్శనం

**సమయపాలన పాటించని ప్రభుత్వ డాక్టర్లు**
**పర్యవేక్షణ చేయని ఆసుపత్రి సూపర్డెంట్ ను ,**
**సూపర్వైజింగ్ చేయని హెల్త్ ఇన్ స్పెక్టర్ లను వెంటనే సస్పెండ్ చేయాలి**
**జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలని డిమాండ్**
**బోడ రమేష్ నాయక్**
**లంబాడి హక్కుల పోరాట సమితి**
**జిల్లా అధ్యక్షుడు.మహబూబాబాద్**





**-మహబూబాబాద్** :మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ప్రతినిత్యం రోగులతో కిటకిటలాడే ప్రదేశంలో బీరు సీసాలతో మందు బాటిల్లతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటాన్ని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు ఆసుపత్రికి వెళ్ళగానే హాస్పిటల్ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి కాంటీన్ వద్దగల చెత్తబుట్టలలో బీరు సీసాలు దర్శనమిచ్చాయి. నిత్యం రోగులతో కిటకిటలాడే ఆసుపత్రులో పరిశుభ్రంగా ఉండాల్సిన ప్రదేశాలలో మందు సీసాలు దర్శనమిస్తున్నాయని అన్నారు. ఈ విషయంలో గతంలో కూడా ఆసుపత్రి సూపరిండెండెంట్ దృష్టికి వెళ్లిన కూడా పట్టించుకోవడం లేదు. హెల్త్ ఇన్స్పెక్టర్ ఎటువంటి సూపర్వైసింగ్ చేయడం లేదని అన్నారు. అదేవిధంగా ఆసుపత్రిలో పనిచేసే కొంతమంది డ్యూటీ డాక్టర్లు సమయపాలన పాటించకుండా రోగులకు అందుబాటులో ఉండకుండా కేవలం తమ హాజరు వేసుకోవడం కోసమే బయోమెట్రిక్ లో హాజరు వేసుకుని తిరిగి తమ తమ ప్రైవేటు క్లినిక్లలో వెళ్లిపోతున్నారని అన్నారు. వారు కేవలం తమకు రావాల్సిన నెల జీతం వస్తే చాలని అనుకుంటున్నారని అన్నారు. ఈ విషయంపై కూడా గతంలో చాలా సార్లుగా ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా కమిటీ ఆసుపత్రి సూపరిండెంట్ కు మరియు జిల్లా కలెక్టర్ కు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నీ పర్యవేక్షణ చేసి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని పదుల సంఖ్యలో వినతి పత్రం అందజేసిన కూడా ఎటువంటి పర్యవేక్షణలు చేయడం లేదు. గతంలో తప్పు చేసిన, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకొని ఉంటే ఈరోజు ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. ఇంకా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు కల్పించకపో వడంతో రోగులు చాలా రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఈ విధమైన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ్డ మరి యు ఎటువంటి పర్యవేక్షణలు చేయని ఆసుపత్రి సూపరిండెంట్ మరియు హెల్త్ ఇన్స్పెక్టర్ లను వెంటనే సస్పెండ్ చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. లేనియెడల జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ముందు 1000 మందితోని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ ధరావత్ హాతిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రజా నాయకుడు ఐలయ్య

**మా బంధం విడదీయరానిది**
**కాసాని ఐలయ్య సంస్మరణ సభలో**
**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** దివంగత కాసాని ఐలయ్య ఉత్తమ కమ్యూనిస్టు ఉత్తమ ప్రజా నాయకుడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సుజాతనగర్ లోని సిపిఎం సీనియర్ రాష్ట్ర నాయకులు దివంగత కాసాని ఐలయ్య సంస్మరణ సభలో ఎమ్మెల్యే పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాసాని ఐలయ్య నిరంతరం కృషి చేశారని మాస్ లీడర్ గా ప్రజల తరపున పోరాడే నిజమైన నాయకుడిగా కాసాని ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపారని పేర్కొన్నారు. సిపిఎం సిపిఐ మధ్య భిన్నమైన అభిప్రాయాలు ఉన్నప్పటికీ ప్రజా సమస్యల విషయంలో కాసాని ఐలయ్య ఎప్పుడు రాజీ పడలేదని గుర్తు చేశారు. వామపక్ష ఐక్యత కృషి చేశారని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా తనను గెలిపించడం కోసం తీవ్ర అనారోగ్యంతో ఉండి కూడా ఒకవైపు చేతికి సెలైన్ బాటిల్ ఎక్కుతుంటే మరోవైపు ఎన్నికల ప్రచారంలో పాల్గొని సిపిఐ గెలుపు కోసం వామపక్ష ఐక్యత కోసం సిపిఎం నాయకుడిగా కాసాని ఐలయ్య చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. మరణించడానికి ఒక్కరోజు ముందు వరకు కూడా సుజాతనగర్ పాత పంచాయతీలోని పరిస్థితి ఏడు పంచాయతీలు కార్పొరేషన్ లో కలపొద్దని ఉద్యమం చేస్తూ ప్రజల మధ్యలోనే గడిపాడని గుర్తు చేశారు. శ్రామిక ప్రజల విముక్తి కోసం కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని నమ్మి కడవరకు అదే బాటలో పయనించిన ఆదర్శ నాయకుడిగా ఐలయ్య జీవితం నేటి కమ్యూనిస్టు కార్యకర్తలందరికీ ఆదర్శప్రాయంగా ఉంటుందని పేర్కొన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి షా బీర్ భాష మాట్లాడుతూ కాసాని ఐలయ్య పోరాట స్ఫూర్తితో సిపిఎం సిపిఐ కలిసి జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పోరాటాలు నిర్వహించాలని వామపక్ష ఐక్యతను బలోపేతం చేయాలని అదే కాసాని అయిలయ్యకు నివాళి అని పేర్కొన్నారు.ఆదర్శ కమ్యూనిస్టు ఐలయ్య..కాసాని ఐలయ్య ఆదర్శ కమ్యూనిస్టు నాయకుడని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం కొనియాడారు. అమరజీవి కాసాని ఐలయ్య సంస్మరణ సభ సిపిఎం మండల కార్యదర్శి ఈర్ల రమేష్ అధ్యక్షతన సుజాతనగర్ గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ మంచి కమ్యూనిస్టు ఎలా ఉంటాడు అంటే కాసాని ఐలయ్యలాగా ఉంటాడని చెప్పుకోవచ్చు అని తమ్మినేని పేర్కొన్నారు. కొత్తగూడెం ప్రాంతంలో ఉద్యమాన్ని నిర్మించడంలో కాసాని ఐలయ్య అనేక రకాల ఆటుపోట్లను నిర్బంధాలను ఎదుర్కొని ముందుకు సాగాడని పేర్కొన్నారు. నేడు దేశంలో మితవాద మతోన్మాద రాజకీయాలు ఆధిపత్యంలో ఉన్నాయని ప్రజల ఐక్యతను విచ్ఛిన్నంచేయటంకోసం కోసం బిజెపి మతాన్ని పావులాగా వాడుకుంటుందని పేర్కొన్నారు. మతానికి సిపిఎం పార్టీ వ్యతిరేకం కాదని మతం పేరుతో విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలనే మతోన్మాద చర్యలకు మాత్రమే సిపిఎం వ్యతిరేకమని తమ్మినేని పేర్కొన్నారు. కాసాని ఐలయ్య ఆశయాలను సాధించటం అంటే సామ్యవాద సమాజాన్ని తీసుకురావడం కోసం బలమైన వర్గ పోరాటాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాసాని ఐలయ్య జీవించినంత కాలం ప్రజల్లో కలిసిపోయారని అదే పద్ధతుల్లో పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల మధ్యకు వెళ్లి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. కాసాని ఐలయ్య సిపిఎం నాయకుడిగా మాత్రమే కాక ప్రజల నాయకుడిగా ప్రజల నుండి గుర్తింపు పొందాడని తెలిపారు. నేడు కమ్యూనిస్టు ఉద్యమం అనేక ఆటంకాలు ఎదుర్కొంటుందని ఈ ఆటంకాలు అన్నిటిని అధిగమించి ముందుకు పోయే అవకాశాలు వేగంగా వస్తున్నాయని వాటన్నింటినీ అందిపుచ్చుకొని సిపిఎం అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. పెట్టుబడిదారీ విధానాలు మతోన్మాద సిద్ధాంతం కలిసి ప్రజలపై ఆర్థిక భారాలు వేస్తున్నాయని ఫలితంగా ప్రజల మధ్య ఆర్థిక సామాజిక అసమానతలు నానాటికి తీవ్రమవుతున్నాయని వీటన్నిటినీ ప్రతిఘటిస్తూ బలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మించడం ద్వారా కాసాని ఐలయ్య ఆశయ సాధనకు పార్టీ శ్రేణులు యావత్తు కృషి చేయాలని తమ్మినేని పిలుపునిచ్చారు.కాసాని స్ఫూర్తితో లౌకిక రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమాలు చేస్తాం...కాసాని ఐలయ్య పోరాటాల స్ఫూర్తితో లౌకిక రాజ్యాంగ పరిరక్షణ కోసం మతోన్మాద భావజాలానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పేర్కొన్నారు. కాసాని ఐలయ్య సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులు ఆదివాసీలు మహిళలు బలహీన వర్గాలపై దాడులు తీవ్రంగా సాగుతున్నాయని ఈ దాడులను ప్రతికటిస్తూ సామాజిక న్యాయం పరిరక్షణ కోసం సిపిఎం అభ్యుదయ శక్తులన్నింటినీ ఐక్యం చేయడం కోసం కృషి చేస్తుందని జాన్ వెస్లీ తెలిపారు. కాసాని ఐలయ్య జీవితకాలం శ్రామిక వర్గం యొక్క అభ్యున్నతి కోసం అట్టడుగు ప్రజల యొక్క అభివృద్ధి కోసం పనిచేశారని ఆయన బాటలోనే సిపిఎం ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై గ్రామ గ్రామాన పోరాటాలను నిర్మించడానికి కృషి చేస్తుందని తెలిపారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పట్ల పేదల సంక్షేమం పట్ల తీవ్రమైన వివక్షతను ప్రదర్శిస్తుందని విమర్శించారు. కార్పొరేట్ల సేవలో తరిస్తున్న బిజెపి విధానాలను అడ్డుకోవడంలో రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్ విఫలం చెందుతున్నాయని విమర్శించారు. బిజెపి విధానాలు ప్రజల మధ్య తెచ్చే చీలికలను ఎదుర్కోవటం కోసం సిపిఎం పార్టీ విశాలమైన ప్రజా ఐక్య పోరాటాలను నిర్మించడం కోసం గట్టి ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. బిజెపి విధానాలతోటి కాంగ్రెస్, బిఆర్ యస్ రాజీ పడుతున్నాయని విమర్శించారు. రాజ్యాంగం మీద రాజ్యాంగం ప్రసాదించిన పౌర హక్కుల మీద దాడి జరుగుతుంటే కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నాయని వెస్లీ విమర్శించారు. ప్రజల ఆహారపు అలవాట్లు పైన వస్త్రధారణ పైన భాష పైన బిజెపి తన ఆధిపత్య భావజాలాన్ని రుద్దటానికి ప్రయత్నం చేస్తుందని వీటన్నిటిని ప్రతిఘటిస్తూ ప్రజల నిజమైన సమస్యలను వెలుగులోకి తెచ్చి వాటి పరిష్కారం కోసం సిపిఎం పోరాడుతుందని తెలిపారు. అట్టడుగు ప్రజల హక్కుల కోసం సమరశీల ఉద్యమాలు నిర్మించడం ద్వారా కాసాని ఐలయ్యకు నివాళులు అర్పించాలని పార్టీ శ్రేణులకు జాన్ వెస్లీ పిలుపునిచ్చారు.

కాసాని ఐలయ్య సంస్మరణ సభ పార్టీ మండల కార్యదర్శి ఈర్ల రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కోనేరు చిన్ని సుజాతనగర్ సొసైటీ అధ్యక్షులు మండే వీరహనుమంతరావు టీజేఏసీ నాయకులు మల్లెల రామనాథం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు అవునూరి మధు సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు కందగట్ల సురేందర్ డీసీఎంఎస్ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు కొత్తల శ్రీనివాసరావు కాంగ్రెస్ నాయకులు బరపటి వాసుదేవరావు జాతనగర్ టిఆర్ఎస్ నాయకులు లావుడియా సత్యనారాయణ సిపిఐ సుజాతనగర్ మండల కార్యదర్శి భూక్య దస్రు తదితర నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

# మహిళల హక్కులు, చట్ట సభలలో సమన్యాయం సాధించే వరకు పోరాడాలి





**- భారత జాతీయ మహిళా సమాఖ్య మేడ్చల్ జిల్లా నాయకురాలు పాలభిందెల సింధూరీ**

**నిజాంపేట్ :** భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మార్చి 3వ తేదీ నుండి 10వ తేదీ వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుతున్న సందర్భంగా నిజాంపేట్ పరిధిలోని ఇంద్రన్న కాలనీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఎన్ఎఫ్ఐడబ్ల్యూ మేడ్చల్ జిల్లా నాయకురాలు పాలభిందెల సింధూరీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) భారత జాతీయ మహిళా సమాఖ్య ఏర్పడి 70 సంవత్సరాల అయిందని, నాటి నుండి దేశ వ్యాప్తంగా మహిళాల కోసం అనేక పోరాటాలు చేసి సాధించుకున్న అని, అటి హక్కులను కాపాడుకునే బాధ్యత మహిళలుగా మన పైన వుంది అని అన్నారు. పూర్వం కాలంలో మహిళా చదువుకునే హక్కు లేదు అని . ఖర్కానాలో పని చేసే మహిళలు తమ పసి పిల్లలకు పాలు ఇచ్చే హక్కు కూడా లేదు అని, ఆ టైం ను కూడా లెక్క వేసి జీతం లోనుండి కట్ చేసే దౌర్భాగ్యపు పరిస్థితులు చూశారు అని అన్నారు. మనువాదులు, బ్రాహ్మణవాదులు మహిళలను వంట గదికే పరిమితం చేశారు అని, అ స్థాయి నుండి ఇప్పుడు ఆకాశమే హద్దుగా ఎక్కడ చూసిన మహిళలు, ప్రతి పనిలో మహిళలు పురుషునితో సమాన హక్కు సాధించం అని అన్నారు . ఈ ప్రయాణంలో అనేక మంది మహిళ మూర్తులు,సావిత్రి బాయి లాంటి వారు అనేక పోరాటాలు చేశారు అని అన్నారు. ఇప్పుడు ఇంకా మహిళ పై లైంగిక దాడులు, అత్యాచారాలు పెరుగుతూనే వున్నాయిఅని అన్నారు. మనం గతంలో బాల్కిస్ బాను పై అత్యాచారం, అలాగే మణిపూర్లో మహిళ పై అకృత్యాలు ప్రతికలో చూసాము. కనుక మహిళా పై జరుగుతున్న అకృత్యాల ఆగిపోయే వరకు పోరాటాలు నిరహించాలని, చట్ట సభలో 33% రిజర్వేషన్ కల్పించేవరకు పోరాటం చేయాలనీ వారు డిమైండు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు రాధిక, రమ, తులసి, ఆదిలక్ష్మి, అలివేలు, గంగామణి,ఉషారాణి,సుజాత, పావని, పద్మ, సునీత, సంధ్య కుమారి, మేఘన, కుమారి, శ్యామల, అరుణ, శిరీష, లక్ష్మి, సుధా, అనిత, వనిత,తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు దోహదం ఎస్సై పవన్ కుమార్, ఎంపిఐ గంట రవిందర్



**పాలకుర్తి :**వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు దోహదపడతాయని స్థానిక ఎస్సై దూలం పవన్ కుమార్ తెలిపారు. మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేశారు. సంస్థ ప్రతినిధులతో పాటు మహిళా కమీషన్ సభ్యురాలు చిట్యాల శ్వేతతో కలిసి ఎస్సై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
సామాజిక బాధ్యతతో స్వచ్ఛంద సంస్థలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం. అభినంద నీయమన్నారు. వేసవి తాపం నుంచి ఉపశమనానికి చల్లటి నీళ్లు అందించేందుకు మహాత్మా హెల్పింగ్ హాండ్స్ చొరవ చూపడం ప్రశంసనీయమన్నారు. రాజీవ్ చౌరస్తాలో బస్సులు నిలపడం వల్ల ట్రాఫిక్ సమస్యలు.తలెత్తుతున్నాయని గ్రహించి పోలీస్ శాఖ, ఆర్టీసీ సంస్థల సమన్వయంతో బస్టాండ్ లో బస్సులు నిలిపేలా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రయాణికుల రద్దీని గుర్తెరిగి దాహార్తి తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థలు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆహ్వానించదగిందన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో వ్యవహరించడం అవసరమని తెలిపారు.

మహాత్మ హెల్పింగ్ హాండ్స్ సేవా కార్యక్రమాల పరంపర నిర్విరామంగా కొనసాగడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మహిళా కమీషన్ సభ్యులు చిట్యాల శ్వేత, ఎంఈఓ పోతుగంటి నర్సయ్య, రెండో ఎస్సై మేకల లింగా రెడ్డి, హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు ఎడవెల్లి సోము, ఎలుమకంటి సందీప్, వనం నరేష్, శీల లింగయ్య, కూనబోయిన కుమారస్వామి, కానిస్టేబుల్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి నిరోధకులుగా నిషేధిత మావోయిస్టులు

**ఆదివాసి ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం హేయమైన చర్య**

**భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలను నిషేధిత మావోయిస్టులు భయభ్రా ంతులకు గురి చేయడం హేయమైన చర్య అని మావోయిస్టులు తమ మనుగడ కోసమే పలు రకాల దుశ్చర్యలకు పాల్పడుతున్నారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొంటూ ఒక ప్రకటన విడుదల చేయడం జరిగింది. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే అమాయక ఆదివాసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. ఆదివాసీ ప్రజలు తమ జీవనం సాగించడానికి నిత్యం సంచరించే ప్రదేశాలలో మందు పాతరలను అమర్చుతూ వారు ప్రాణాలు కోల్పోయే విధంగా మూర?పు చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. మూడు రోజుల క్రితం చత్తీస్గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఉసూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన కుంజం పాండే తన సోదరితో కలిసి ఉట్లపల్లి అటవీ ప్రాంతంలో కట్టెల కోసం వెళ్లి తిరిగి వస్తుండగా నిషేధిత సిపిఐ మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి తీవ్ర గాయాల పాలయ్యి తన కుడి కాలును కోల్పోవడం జరిగిందన్నారు. సంఘటన జరిగిన వెంటనే సమాచారం తెలుసుకున్న చర్ల పోలీసులు భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించి ఆమెకు వైద్య చికిత్సలు చేపించడం జరిగిందని తెలిపారు. అమాయకపు ఆదివాసీ ప్రజల పట్ల అమానుషంగా వ్యవహరిస్తున్న మావోయిస్టుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని భావించి ఇలాంటి అకృత్యాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు విద్య వైద్యం రవాణా వంటి సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ కృషి చేస్తుంటే నిషేధిత మావోయిస్టులు అభివృద్ధి నిరోధకులుగా మారి అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకునే విధంగా చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. అభివృద్ధిని అడ్డుకునే చర్యలకు స్వస్తి పలకాలని ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు.

## రక్షణ కోసం ఒచ్చిన ప్రేమికుడిపై హత్యాయత్నం

**పోలీసులు ఏం చేస్తున్నారు**

**గొంతుకోసిన దుండగుణ్ణి కఠినంగా శిక్షించాలి**

**బీసీ సేన జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్**



**షాద్ నగర్ మార్చ్09:**షాద్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ప్రేమికుడిపై అమ్మాయి వాళ్ల మామయ్య గొంతు కోయడం సిగ్గుచేటు అని బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై స్పందిస్తూ, ఆయన పేర్కొన్నారు:
"ప్రజలకు న్యాయం జరిగే స్థలమైన పోలీస్ స్టేషన్‌లోనే నేరాలు జరుగుతున్నాయి అంటే, అది భద్రతా వ్యవస్థలో ఉన్న లోపాలను వెల్లడిస్తోంది. న్యాయాన్ని చేతుల్లోకి తీసుకోవడం ఎంతటి పరిస్థితుల్లోనూ సమర్థనీయమికాదు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకొని, బాధితుడికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి."బీసీ సేన డిమాండ్: 1. దాడికి పాల్పడిన నిందితుడిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి. 2. పోలీస్ స్టేషన్ భద్రతా ప్రమాణాలను సమీక్షించి, మరింత కట్టుదిట్టమైన నియంత్రణ విధించాలి.
3. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పోలీస్ శాఖ చర్యలు తీసుకోవాలి. "సమాజంలో శాంతి నెలకొనేలా, న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగేలా ప్రభుత్వ యంత్రాంగం బాధ్యతగా వ్యవహరించాలి" అని పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ అన్నారు.

## ఎస్సారెస్పీ కాలువ ప్రమాదవశాత్తు పడి మృతి చెందిన సోమరపు ప్రవీణ్ కుటుంబాన్ని పరామర్శించిన

## ఎదల్ల యాదవ రెడ్డి



**:-నెల్లికుదురు :**మహబూబాబాద్ జిల్లా.నెల్లికుదురు మండలం మేచ రాజ్ పల్లి గ్రామానికి చెందిన సోమారపుప్రవీణ్ తో పాటు కూతురు కొడుకు ఎస్సారెస్పీ కెనాల్ లో పడి మృతి చెందిన కుటుంబాల్ని పరామర్శించిన ప్రగాఢ సానుభూతి తెలిపిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డిఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ మాజీ సర్పంచ్ దేవేందర్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు, అధికార ప్రతినిధి మట్ట వెంకటరెడ్డి పార్టీ కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు

## సింగరేణిలో కాళీ పోస్టుల భర్తీకి వ్రాత పరీక్ష



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో :**సిం గరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న జూని యర్ మైనింగ్ ఆఫీసర్(ఈ1-గ్రేడ్), జూనియర్ ఆఫీసర్(ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్ ఈ1-గ్రేడ్), జూనియర్ సర్వే ఆఫీసర్(ఈ1-గ్రేడ్) పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఆది వారం సింగరేణి మహిళా డిగ్రీ పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించటం జరిగింది. జూనియర్ మైనింగ్ ఆఫీసర్(ఈ1-గ్రేడ్) 87 ఖాళీలకు గాను అర్హులైన 21మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా 17 మంది అభ్యర్థులు హాజరయ్యారు. జూనియర్ ఆఫీసర్( ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్ ఈ1-గ్రేడ్) 4 ఖాళీలకు గాను అర్హులైన 6 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా 5 మంది అభ్యర్థులు హాజరయ్యారు. జూనియర్ సర్వే ఆఫీసర్(ఈ1-గ్రేడ్) 64 ఖాళీలకు గాను అర్హులైన 71 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా 67 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది.సింగరేణి మహిళా డిగ్రీ పీజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం(ఈ అండ్ ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావు, జిఎం(పర్సనల్) ఈఈ సిఎస్ఆర్ అండ్ ఆర్సి బెనెడిట్ట్ నికోలస్ పర్యవేక్షించారు. పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. ఈ పరీక్ష ఫలితాలు సింగరేణి వెబ్ సైట్ సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో డిజిఎం(పర్సనల్) పి.వేణు గోపాలరావు, డిజిఎం(విజిలెన్స్) డి.వీరయ్య, పర్సనల్ మేనేజర్ కే.ప్రకాశ రావు, డివైపిఎం
డి.నాగేశ్వరరావు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ యండి.జాకీర్ హుస్సేన్, విజిలెన్స్ ఆఫీసర్ జి.రాంచందర్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతా శారద, ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది ఉద్యోగులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌కి ఘన సన్మానం బండారి లక్ష్మణ్‌కు నివాళులు అర్పించిన బీజేపీ నేతలు



**షాద్ నగర్ మార్చ్09:** మహబూబ్ నగర్ పర్యటనలో భాగంగా బీజేపీ కేంద్ర మంత్రి శ్రీ బండి సంజయ్ షాద్ నగర్ బైపాస్ వద్ద బీజేపీ రాష్ట్ర నాయకులు, కార్యకర్తల నుండి ఘన స్వాగతం అందుకున్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ అందే బాబయ్య, శ్రీ నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలు సుకుని సన్మానం చేశారు. ఈ సంద ర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణలో బీజేపీ బలపడేందుకు బండి సంజయ్ నాయకత్వం కీలకమైనదని, ప్రజా సమస్యలపై ఆయన చేస్తున్న నిరంతర పోరాటం పార్టీకి మరింత బలం చేకూర్చిందని అభిప్రాయపడ్డారు. అంతేకాక, బీజేపీ రాష్ట్ర ట్రెజరర్ శాంతి కుమార్ తండ్రి బండారి లక్ష్మణ్ ఆకస్మిక మరణం పట్ల బీజేపీ నేతలు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. బండి సంజయ్, అందే బాబయ్య , నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, కుటుంబాన్ని ప్రత్యక్షంగా కలుసుకుని పరామర్శించారు. బండారి లక్ష్మణ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి అన్ని విధాలుగా మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, శాంతి కుమార్ కుటుంబ సభ్యులు, అభిమానులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## ప్రతి సోమవారం యధావిధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు



**తేదీ, మార్చి 09, 2025,నిర్మల్:**-పట్టణంలో కలెక్టర్ కార్యాలయంలో
రేపటి నుంచి(10.03.2025) ప్రతి సోమ వారం యధావిధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.
శాసనమండలి ఎన్నికల ప్రవర్తన నియమావళి కారణంగా గత కొన్ని రోజులుగా రద్దు చేయబడిన ప్రజావాణి కార్యక్రమాన్ని రేపటి నుంచి తిరిగి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కలెక్టోరేట్ లో నిర్వహించి ప్రజావాణి కార్య క్రమ ంలో ప్రజలు తమ సమస్యల అర్జీలను సమర్పించవచ్చునని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## దాసరి మల్లయ్య

# మృతి తీరనిలోటు



**-తొర్రూరు :**దాసరి మల్లయ్య మృతి ఈ ప్రాంత ప్రజలకు తీరనిలోటని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. స్వాతంత్ర సమరయోధుడు దాసరి మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న దయాకర్ రావు ఆదివారం సందర్శించి ఆయన కుటుంబ సభ్యులు,మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల మహేష్ లను పరామర్శించారు.అనంతరం దాసరి మల్లయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాల మహానాడు సీనియర్ నాయకులు తొర్రూరు ఉప సర్పంచ్ గా, డిసిసి ప్రధాన కార్యదర్శిగా, పిఎసిఎస్ వైస్ చైర్మన్, చైర్మన్ గా, పిసిసి సభ్యులుగా సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉండి అనేకమంది యువకులను ప్రోత్సహించి రాజకీయ ప్రజాసేవలు అందించిన వ్యక్తి దాసరి మల్లయ్య అని కొనియాడారు. ఆయన సేవలను ఈ ప్రాంత ప్రజలు మరువలేనని అన్నారు. తొర్రూరులో దాసరి మల్లయ్య విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్,మాల మహానాడు జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్,రాష్ట్ర నాయకులు దాసరి ప్రకాష్, జిల్లా నాయకులు కందుకూరి వెంకటాద్రి,
జిల్లా నాయకులు ఎన్నమల్ల రాకేష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బిందు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా సిద్దెల తిరుమలరావు జన్మదిన వేడుకలు



**మణుగూరు :**ఆదివారం హైదరాబాదు హైమత్ నగర్ మినర్వా హెూటల్లో మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దేల తిరుమలరావు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి, అలాగే మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాతకోటి కరణ్, బీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, లంజపల్లి రాంప్రసాద్, లంజపల్లి రవీందర్ సాయి కృష్ణ వెల్ఫేర్ ఆఫీసర్ ఇంద్ర కిరణ్ రవికాంత్, హరీష్ మాదిగ జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 16న ఆరవ తరగతిలో చేరుటకు ప్రవేశ పరీక్ష పాఠశాల ప్రిన్సిపాల్ వందన బి దాస్



**భద్రాచలం :**2025-26 విద్యా సంవత్సరానికి చర్ల ఏకలవ్య మోడల్ రెసిడె న్షియల్ పాఠశాల భద్రాచలంలో ఆరవ తర గతిలో ప్రవేశానికి ఈ నెల 16న ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సి పాల్ వందన. బి దాస్ ఆదివారం నాడు ఒక ప్రక టనలో తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు %http://tsemrs.cgg.gov.in% వెబ్సైట్ నుండి హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలని ఆమె కోరారు.

## రైతు చైతన్యంతోనే మన గ్రామాభివృద్ధి దేశాభివృద్ధి భారతీయ కిసాన్ సాంగ్ లక్ష్యం



**9/3/2025 :నారాయణపేట** జిల్లా ఉట్కూరు మండలం పగడి మరి గ్రామం నందు గ్రామ అధ్యక్షులు మన్నె నాగార్జున ఆధ్వర్యంలో భారతీయ కిసాన్ సాంగ్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగినది రైతులు సంఘటితమంగా ఉండి సమస్యని పరిష్కరించడంలో భారతీయ కిసాన్ సాంగ్ ముందుండి రైతాంగ సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కారం దృష్టి సాదిస్తుంది.న్యాయమైన సమస్యలు పరిష్కారానికి భారతీయ కిసాన్ సాంగ్ రైతాంగం ముఖ్య భూమిక పోషిస్తుంది వివిధ రైతాంగానికి సంబంధించిన విద్యుత్ సమస్యలను గాని రెవెన్యూ సమస్యలు గానీ నీటి సమస్యలు గానీ పంటల ధరలపై ఎప్పటికప్పుడు పరిష్కరించే రైతులకు న్యాయం చేయడానికి ముందుంటుందని బికేస్ గ్రామ అధ్యక్షులు నాగార్జున తెలియపరచడం జరిగినది ప్రత్యక్షంగా ఈ సంవత్సరం ఇప్పుడు వేసవికాలం ఉన్నందుకు భూములు దూకి దున్ను కొని చదును చేసుకోవడం జరుగుతుంది ప్రస్తుతము భూమికి పశువుల ఎరువులు వేసుకొని దుక్కి దున్నుకొని తొలసరి వర్షాలకు పంటలు వేసుకోవడానికి తయారు చేసుకోవాలి ప్రతి రైతు ఆర్థికంగా ఎదగాలి ప్రతి ఒక్కరికి ఆరోగ్యకరమైన సేంద్రియ పంటల ఆహారం అందించాలి సేంద్రియ పంటలు తయారు చేయాలి. ప్రతినెల సమావేశం కావడానికి ప్రతి ఆదివారము నెలకు ఒక్కసారి కూర్చోవాలని సభ్యులు గ్రామ కమిటీ సభ్యులందరూ పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది

## వికేఆర్ కన్స్ట్రక్షన్ అధినేత వెలగపూరి కరుణాకర్ రావు కు జన్మదిన శుభాకాంక్షలు




**గుర్రంపోడు :మార్చి 9,**
:నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం బొల్లారం గ్రామ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వికేఆర్ కన్స్ట్రక్షన్ అధినేత వెలగ పూరి కరుణాకర్ రావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన గుర్రంపోడు మాజీ జెడ్పిటిసి గాలి రవికుమార్,మాజీ సర్పంచ్ సయ్యద్ మియా. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని,చేపట్టిన పనుల్లో విజయం సాధించాలని,ఉన్నత పదవులు పొందాలని, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో సిరి సంపద కలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కరుణాకర్ రావు, అభిమానులు,యువత తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట ఆలయ చైర్మన్ లక్ష్మీనరసింహ మూర్తి ఆధ్వర్యంలో ప్రముఖులతో సమావేశం



**యాదగిరిగుట్ట : మార్చి 9,**
:యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర్సింహా స్వామి దేవాలయం చైర్మన్ నర్సింహా మూర్తి ఆధ్వర్యంలో,తెలంగాణ స్టేట్ చారిటబుల్, హిందూ రిలీజియస్ ఇన్స్టిట్యూషన్స్ ఫౌండర్ ట్రస్టీస్ అసోసియేషన్, మెంబెర్స్ ఆలయ ధర్మకర్తలు అందరు సమావేశం అయినారు. ఆలయాలు సంరక్షణ కోసం అలాగే ఉమ్మడి జిల్లాల వారిగా ప్రెసిడెంట్స్, వైస్ ప్రెసిడెంట్స్,జనరల్ సెక్రటరీ పోస్టులు నియమించాలి అని,ఆలయ సంపదను కాపాడే దిశగా ట్రస్టు పని చెయ్యాలని నిర్ణయించారు. సమావేశం లో యాదగిరిగుట్ట చైర్మన్ ప్రెసిడెంట్ నరసింహమూర్తి, ఎక్స్ ప్రెసిడెంట్ గౌరవ సలహాదారు జైపాల్ రెడ్డి ,జనరల్ సెక్రెటరీ నాగిళ్ల శ్రీనివాస్, దేశ్ పాండే రాఘవేంద్ర రావు , చారిటబుల్ ట్రస్ట్ మెంబర్స్ అందరూ కూడా హాజరు అయ్యారు. సమావేశం అనంతరం ఆలయంలో ప్రత్యేక దర్శనం చేసుకున్నారు.

# రెచ్చిపోతున్న స్పిన్నర్లు..

## కివీస్‌ను కాచుకోగలమా..

టైటిల్ ఫైట్‌లో భారత స్పిన్నర్లు చెలరేగి బౌలింగ్ చేస్తున్నారు. న్యూజిలాండ్ బ్యాటర్లకు మిట్ట మధ్యాహ్నం చుక్కలు చూపిస్తున్నారు కుల్దీప్ అండ్ కో. అయితే ఇదే అంశం టీమిండియాకు నెగెటివ్‌గా మారే ప్రమాదం కూడా ఉంది. దీని గురించి మరింతగా తెలుసుకుందాం..భారత్-న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న చాంపియన్స్ ట్రోఫీ-2025 ఫైనల్‌లో అనుకున్నదే జరుగుతోంది. దుబాయ్ పిచ్ ఊహించిన విధంగానే పూర్తిగా స్పిన్‌కు అనుకూలిస్తోంది. ఇప్పటిదాకా కివీస్ ఇన్నింగ్స్‌లో పడిన వికెట్లలో అన్నీ స్పిన్నర్లకే పడ్డాయి. కుల్దీప్ యాదవ్ 2 వికెట్లు, వరుణ్ చక్రవర్తి-రవీంద్ర జడేజా ఒక్కో వికెట్ పడగొట్టారు. ఇన్నింగ్స్ ఆరంభంలో మహ్మద్ షమి-హార్దిక్ పాండ్యాను ప్రత్యర్థి బ్యాటర్లు రచిన్ రవీంద్ర-విల్ యంగ్ ఉతికి ఆరేశారు. దీంతో స్పిన్నర్లను దింపాడు రోహిత్. వాళ్లు బ్యాక్ టు



బ్యాక్ వికెట్లు తీస్తూ రచ్చ రచ్చ చేశారు. అయితే ఇదే అంశం ఇప్పుడు భారత్‌ను భయపెడుతోంది. దీని గురించి క్లారిటీగా తెలుసుకుందాం..మామూలోళ్లేం కాదు..దుబాయ్ పిచ్ రెండో ఇన్నింగ్స్‌లోనూ స్పిన్నర్లకు బాగా అనుకూలిస్తుంది. ఒకవేళ అదే జరిగి.. బంతి బాగా టర్న్ అయితే టీమిండియాకు కూడా ఇబ్బందులు తప్పవు. కివీస్ టీమ్‌లో కెప్టెన్ మిచెల్ శాంట్నర్‌తో పాటు రచిన్ రవీంద్ర, గ్లెన్ ఫిలిప్స్ రూపంలో క్వాలిటీ స్పిన్నర్లు ఉన్నారు. ముఖ్యంగా శాంట్నర్ చాలా ప్రమాదకారి. భారత్ మీద అతడికి అద్భుతమైన ట్రాక్ రికార్డు కూడా ఉంది. ముఖ్యంగా విరాట్ కోహ్లీని అతడు పలుమార్లు ఇబ్బందులు పెట్టాడు. రచిన్-ఫిలిప్స్ కూడా తరచూ బంతితో మెరుస్తున్నారు. వీళ్లను కాచుకొని ఛేజ్ చేయడం రోహిత్ సేనకు అంత ఈజీ కాదు. కాబట్టి ఒకవైపు వికెట్లను కాపాడుకుంటూనే మరోవైపు స్ట్రైక్ రొటేషన్, అడపాదడపా భారీ షాట్లు బాదుతూ పోవాలి. మరి.. ఛేదనలో భారత్ ఎలాంటి వ్యూహంతో బరిలోకి దిగుతుందో చూడాలి.

# తొలుత అదరగొట్టి.. తర్వాత తడబడుతున్న కివీస్ బ్యాటర్లు.. స్కోర్ అంచనా ఎంతంటే

ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ భారత్, న్యూజిలాండ్ మధ్య దుబాయి వేదికగా జరుగుతోంది. కివీస్ జట్టుకు ఓపెనర్లు యంగ్, రచిన్ రవీంద్ర శుభారంభాన్ని అందించారు. పది ఓవర్లకే న్యూజిలాండ్ 69 పరుగులు చేసింది. మొదటి మూడు ఓవర్లలో పది పరుగులు చేసిన న్యూజిలాండ్, నాలగో ఓవర్‌లో 16 పరుగులు, ఐదో ఓవర్‌లో 11 పరుగులు చేసింది. ఎనిమిదో ఓవర్‌లో యంగ్ అవుట్ కావడంతో భారత బౌలర్లు కొంత ఊపిరి పీల్చుకున్నారు. మొదటి పది ఓవర్ల వరకు రచిన్ రవీంద్ర భారత బౌలర్లను ధీటుగా ఎదుర్కొన్నాడు. మొదటి పవర ప్లేలో పది ఓవర్లకు ఒక వికెట నష్టానికి 69 పరుగులు చేసిన న్యూజిలాండ్ 11వ ఓవర్ తొలి బంతికే రచిన్ రవీంద్ర పెవిలియన్ చేరాడు. 13వ ఓవర్‌లో కేన్ విలయమ్‌సన్‌ను కుల్దీప్ పెవిలయన్ పంపాడు.




దీంతో 15 ఓవర్ల తర్వాత న్యూజిలాండ్ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 250 నుంచి 260 పరుగులు చేయవచ్చని స్పోర్ట్స్ అనలిస్ట్‌లు అంచనా వేస్తున్నారు. ఒకవేళ భారత బౌలర్లు సమర్థంగా బౌలింగ్ చేసి వెంటవెంటనే వికెట్లు తీస్తే మాత్రం కివీస్‌ను 200 పరుగులలోపు కట్టడిచేసే అవకాశం ఉంది.అన్ని విజయాలే..ఛాంఫియన్స్ ట్రోపీలో ఇప్పటివరకు ఆడిన అన్నింటిలో భారత్ గెలుస్తూ వచ్చింది. దీంతో ఫైనల్ మ్యాచ్‌లో ఈజీగా గెలుస్తామనే నమ్మకాన్ని క్రికెట్ అభిమానులు వ్యక్తం చేస్తున్నప్పటకీ న్యూజిలాండ్ బ్యాటింగ్, బౌలింగ్ లైనఫ్ చూస్తే ఫైనల్స్‌లో గెలుపు అవత ఈజీ కాదనే సంకేతాలు వినిపిస్తున్నాయి. సౌతాఫ్రికాతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో కేన్ విలియమ్‌సన్, రచిన్ రవీంద్ర సెంచరీలతో అదరగొట్టారు. దీంతో న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 362 పరుగులు చేసింది. ఆ మ్యాచ్‌లో ఇద్దరు సెంచరీలు చేశారు. ప్రస్తుత ఫైనల్ మ్యాచ్‌లో రవీంద్ర అవుట్ కావడం భారత్‌కు ప్లస్‌గా చెప్పుకోవచ్చు. విలియమ్‌సన్ పెవిలియన్‌కు చేరడంతో న్యూజిలాండ్‌ను 250 పరుగులలోపు కట్టడి చేసే అవకాశం లేకపోలేదు.కుల్దీప్ అదుర్స్‌భారత బౌలర్ కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో అదరగొడుతున్నాడు. తాను వేసిన మొదటి ఓవర్ మొదటి బంతికే డేంజరస్ బ్యాట్స్‌మెన్ రచిన్ రవీంద్రను అవుట్ చేసిన కుల్దీప్, తాను వేసిన రెండో ఓవర్ రెండో బంతికి మరో డేంజరస్ బ్యాట్స్‌మెన విలియమ్‌సన్ పెవిలియన్ చేరడంతో భారత అభిమానులు పండుగ చేసుకుంటున్నారు. దక్షిణాఫ్రికాతో జరిగిన సెమీఫైనల్స్ మ్యాచ్‌లో సెంచరీలు చేసిన న్యూజిలాండ్ బ్యాటర్లు రచిన్ రవీంద్ర, కేన్ విలియమ్‌సన్ అవుట్ కావడంతో భారత్ కొంత ఊపిరిపీల్చుకున్నట్లైంది. మరో రెండు వికెట్లు త్వరగా పడితే మాత్రం న్యూజిలాండ్‌ను తక్కువ స్కోరుకే కట్టడి చేయొచ్చు.


# పెట్టుబడి పదివేలు.. రాబడి రూ.50వేలు.. మహిళలు ఇంటి చేయగలిగే బెస్ట్ బిజినెస్ ఐడియా..




ఈ రోజుల్లో ఇంట్లో నుంచే పని చేసి ఆదాయం సంపాదించాలని అనుకునే మహిళల సంఖ్య పెరుగుతోంది. అయితే, ఏ పని చేయాలి? ఎక్కడి నుంచి ప్రారంభించాలి? ఎంత పెట్టుబడి అవసరం? అనే సందేహాలు చాలా మందికి ఉంటాయి. అయితే, తక్కువ పెట్టుబడితోనే ఇంట్లో నుంచి సులభంగా ప్రారంభించగల వ్యాపారాలు కూడా ఉన్నాయి. ఇప్పుడు చెప్పబోయే రెండు బిజినెస్ ఐడియాలు మహిళలు ఎక్కడైనా, ఇంట్లో నుంచే సులభంగా ప్రారంభించవచ్చు.బ్యూటీ-పార్లర్‌బ్యూటీ పార్లర్ సేవలకు ఎప్పుడూ మంచి డిమాండ్ ఉంటుంది. మహిళలు అందంగా ఉండడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. మేకప్, ఫేషియల్, హెయిర్ కటింగ్, మెహందీ డిజైన్, పెడిక్యూర్, మేనిక్యూర్ వంటి సేవలను అందించడానికి ఇంట్లోనే చిన్న స్థాయిలో పార్లర్ ప్రారంభించవచ్చు. ప్రాథమికంగా బ్యూటీ థెరపీ మీద ఓ చిన్న కోర్సు చేస్తే ఇంకా నైపుణ్యం పెరుగుతుంది. ప్రారంభ దశలో కుటుంబ సభ్యులు, స్నేహితులు, పొరుగు వారితో ట్రై చేసి, వారి అభిప్రాయాలను తెలుసుకోవాలి. నెమ్మదిగా మంచి నైపుణ్యం సంపాదించుకొని, కస్టమర్లను పెంచుకుంటూ వెళ్లాలి. మీ సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటివాటిని ఉపయోగించుకోవచ్చు. ఈ బిజినెస్ ప్రారంభించడానికి చాలా తక్కువ పెట్టుబడితో సరిపోతుంది. ప్రాథమికంగా రూ.10,000 నుంచి రూ.20,000 పెట్టుబడి ఉంటే చాలనే చెప్పవచ్చు. మంచి ప్రమోషన్ చేస్తూ కస్టమర్ల నమ్మకాన్ని పొందితే.. నెలకు కనీసం 30,000 నుంచి 1 లక్ష రూపాయల వరకూ సంపాదించగలరు. జ్యూవెలరీ-బిజినెస్‌ఇప్పుడు హ్యాండ్‌మేడ్ జ్యూవెలరీకి విపరీతమైన డిమాండ్ ఉంది. ముఖ్యంగా యువత, మహిళలు యూనిక్ డిజైన్లు కలిగిన చెవిపోగులు, గాజులు, నెక్‌లెస్‌లను ఎక్కువగా ఇష్టపడుతున్నారు. ఈ బిజినెస్ మొదలు పెట్టడానికి పెద్ద స్కిల్స్ అవసరం లేదు. యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వంటివాటిలో వీటిని తయారు చేసే పద్ధతులు నేర్చుకోవచ్చు. మొదట తక్కువ పెట్టుబడితో మెటీరియల్స్ కొనుగోలు చేసి చిన్నగా ప్రారంభించాలి. కొద్దిగా ప్రాక్టీస్ చేసి మంచి డిజైన్లు సృష్టిస్తే, వాటిని ఇంట్లో నుంచే అమ్ముకోవచ్చు. మీరు వాట్సాప్ బిజినెస్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ లాంటి సోషల్ మీడియా ద్వారా కస్టమర్లను సంప్రదించవచ్చు. అంతే కాకుండా అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ లాంటి ఈ-కామర్స్ ప్లాట్‌ఫాంలలో కూడా మీ ఉత్పత్తులను లిస్టింగ్ చేయవచ్చు. ఈ వ్యాపారం కోసం కేవలం రూ.5000 నుంచి రూ.10000 పెట్టుబడితో మొదలుపెట్టొచ్చని చెప్పవచ్చు. ఒకసారి మంచి కస్టమర్ బేస్ ఏర్పడిన తర్వాత నెలకు రూ.50,000 లేదా అంతకంటే ఎక్కువ ఆదాయం పొందే అవకాశం ఉంటుంది.

# అప్పు చేయకపోయినా క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉందా

అప్పు చేసి తిరిగి చెల్లించకపోతే క్రెడిట్ స్కోర్ దెబ్బతింటుందన్న విషయం తెలిసిందే. కానీ, ఇంతవరకు రుణం తీసుకోకపోయినా మీ క్రెడిట్ స్కోర్...అప్పు చేయకపోయినా క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉందా? అప్పు చేసి తిరిగి చెల్లించకపోతే క్రెడిట్ స్కోర్ దెబ్బతింటుందన్న విషయం తెలిసిందే. కానీ, ఇంతవరకు రుణం తీసుకోకపోయినా మీ క్రెడిట్ స్కోర్ చాలా తక్కువగా ఉందా..? అందుకు కారణాలేంటో తెలుసుకుందాం..క్రెడిట్ హిస్టరీ లేకపోవడంఇప్పటివరకు మీరు రుణం తీసుకోలేదు, క్రెడిట్ కార్డు కూడా వాడటం లేదనుకోండి.. క్రెడిట్ బ్యూరోల వద్ద మీ డేటా ఉండకపోవడం వల్ల స్కోర్ తక్కువగా ఉండే అవకాశం ఉంది. సాధారణంగా యువతీ యువకులు, విద్యార్థులు, సదా నగదు లేదా డెబిట్ కార్డు ద్వారా చెల్లింపులు చేపట్టే వారి స్కోర్ తక్కువగా ఉంటుంది.క్రియారహిత క్రెడిట్ కార్డుమీరు క్రెడిట్ కార్డు తీసుకున్నారు. కానీ దాన్ని వినియోగించకపోతే మీ రుణ నిర్వహణ తీరుపై క్రెడిట్ బ్యూరోలకు సమాచారం ఉండదు. కాబట్టి, క్రియారహిత క్రెడిట్ కార్డు కారణంగా మీ స్కోర్ తగ్గకపోయినప్పటికీ పెరగడం మాత్రం జరగదు.రుణ తిరస్కరణమీరు గతంలో క్రెడిట్ కార్డు లేదా వ్యక్తిగత రుణం




కోసం దరఖాస్తు చేసుకున్నారు. కానీ, ఆ దరఖాస్తు తిరస్కరణకు గురైన పక్షంలోనూ క్రెడిట్ స్కోర్ తగ్గుతుంది. అయినప్పటికీ, అది తాత్కాలికమే.తక్కువ క్రెడిట్ హిస్టరీక్రెడిట్ స్కోర్ ఆల్గోరిథమ్స్ సుదీర్ఘ క్రెడిట్ హిస్టరీ కలిగిన వారికి ప్రాధాన్యమిస్తాయి. మీరు ఈ మధ్య కాలంలోనే క్రెడిట్ కార్డు లేదా ఏదైనా రుణ సాధనాన్ని తీసుకున్నారనుకోండి.. తొలుత మీ స్కోర్ తక్కువగానే ఉంటుంది. ఆపై మీ రుణ నిర్వహణ తీరును బట్టి స్కోర్ పెరగడం లేదా తగ్గడం జరుగుతుంది.క్రెడిట్ నివేదికలో తప్పులుఇతర వ్యక్తుల వ్యక్తిగత రుణం లేదా ఆలస్య చెల్లింపుల వివరాలు పొరపాటున మీ క్రెడిట్ రిపోర్టులో చేర్చిన పక్షంలోనూ స్కోర్ తగ్గే ప్రమాదం ఉంది.క్రెడిట్ మిక్స్ లేకపోవడంసాధారణంగా ఒకే రుణ సాధనం కలిగిన వారి స్కోర్ తక్కువగానే ఉంటుంది. క్రెడిట్ కార్డు, వ్యక్తిగత రుణం.. ఇలా భిన్న రుణ సాధనాలను ఉపయోగించుకోవడంతో పాటు వాటి నిర్వహణ తీరు బాగుంటే భవిష్యత్‌లో స్కోర్ పెరిగేందుకు అవకాశం ఉంటుంది.క్రెడిట్ కార్డు పరిమితిలో 30 శాతానికి మించి వినియోగంమీకు క్రెడిట్ కార్డు ఉంటే, తరచుగా దాని పరిమితిలో 30 శాతానికి మించి తగ్గుతుంది.

# ఫైనల్ మ్యాచ్‌లో చాహల్ సందడి..

## అతడితో ఉన్న బ్యూటీ ఎవరంటే..



దుబాయ్ వేదికగా జరుగుతున్న చాంపియన్స్ ట్రోఫీ-2025 ఫైనల్‌లో సాధారణ అభిమానులతో పాటు పెద్ద ఎత్తున సెలెబ్రిటీలు కూడా హాజరయ్యారు. అందులో సినీ, వ్యాపార ప్రముఖులు ఉన్నారు. ఈ మ్యాచ్‌కు టీమిండియా స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ కూడా అటెండ్ అయ్యాడు. కివీస్ ఇన్నింగ్స్ సమయంలో వికెట్లు పడిన ప్రతిసారి అతడు నవ్వుతూ, ఎంజాయ్ చేస్తూ కనిపించాడు. భారత ఆటగాళ్లను అతడు ఎంకరేజ్ చేశాడు. అయితే అతడి పక్కన ఓ మిస్టరీ గర్ల్ కూడా సందడి చేసింది. దీంతో ఎవరామె.. అని అంతా ఆలోచించసాగారు. మరి.. ఆ బ్యూటీ ఎవరో ఇప్పుడు చూద్దాం..పుకార్లకు ఊతం..చాహల్ పక్కన కూర్చొని అతడితో సన్నిహితంగా కనిపించిన బ్యూటీ మరెవరో కాదు.. ప్రముఖ ఆర్జే మహ్వాష్ అని తెలుస్తోంది. స్టార్ స్పిన్నర్‌తో ఆమె డేటింగ్ చేస్తోందని ఈ మధ్య బాగా పుకార్లు వచ్చాయి. వీళ్లిద్దరూ రెస్టారెంట్‌లో సందడి చేసిన పలు ఫొటోలు దీనికి మరింత ఊతమిచ్చాయి. ఇప్పుడు ఇద్దరూ కలసి చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో హల్‌చల్ చేయడం, సన్నిహితంగా కనిపించడంతో ఆ వార్తలు నిజమేననే అనుమానాలు మరింత బలపడే అవకాశం ఉంది.

కాగా, చాహల్-ధనశ్రీ జంటకు విడాకులు కన్ఫర్మ్ అయ్యాయని.. బాంద్రా కోర్టు వీళ్లకు డివోర్స్ మంజూరు చేసిందని వినిపిస్తోంది. విడాకుల వార్తల వేళ మరో బ్యూటీతో చాహల్ సందడి చేయడం చర్చనీయాంశంగా మారింది.

# కివీస్‌కు చుక్కలు చూపిస్తున్న కుల్దీప్.. బాల్‌ను బొంగరంలా తిప్పుతూ..



చాంపియన్స్ ట్రోఫీ-2025లో పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు టీమిండియా స్పిన్నర్ కుల్దీప్ యాదవ్. గ్రూప్ దశ మ్యాచులతో పాటు సెమీఫైనల్‌లోనూ అతడు అంత ఎఫెక్టివ్‌గా బౌలింగ్ చేయలేదు. మొత్తం బౌలర్లలో అతడే కాస్త ఎక్కువగా పరుగులు సమర్పించుకున్నాడు. అంతగా వికెట్లు కూడా తీయలేదు. దీంతో ఫైనల్ మ్యాచ్‌లో మెన్ ఇన్ బ్లూకు అతడు బిగ్ మైనస్ అవుతాడని అంతా భావించారు. కానీ దీన్ని తారుమారు చేశాడు కుల్దీప్. న్యూజిలాండ్‌తో జరుగుతున్న టైటిల్ ఫైట్‌లో అతడు చెలరేగి బౌలింగ్ చేస్తున్నాడు.

గూగ్లీతో గుక్క తిప్పుకోకుండా..దుబాయ్ వేదికగా జరుగుతున్న భారత్-కివీస్ పోరులో కుల్దీద్ యాదవ్ రెచ్చిపోయి బౌలింగ్ చేస్తున్నాడు. ఫోర్లు, సిక్సులతో హోరెత్తించిన రచిన్ రవీంద్ర (37)ను క్లీన్‌బౌల్డ్ చేసిన చైనామన్ బౌలర్.. ఆ తర్వాత డేంజరస్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ (11)కు పెవిలియన్ దారి చూపించాడు. 11వ ఓవర్‌లో బౌలింగ్‌కు దిగిన స్టార్ స్పిన్నర్ వేసిన తొలి బంతికే వికెట్ పడగొట్టాడు. అద్భుతమైన గూగ్లీతో రచిన్‌ను బోల్తా కొట్టించాడు. అనంతరం కేన్ మామను ఔట్ చేసి భారత శిబిరంలో సంతోషాన్ని డబుల్ చేశాడు. ప్రస్తుతం 17.3 ఓవర్లలో కివీస్ 3 వికెట్లకు 93 పరుగులతో ఉంది. డారిల్ మిచెల్ (15 నాటౌట్)తో పాటు టామ్ లాథమ్ (7 నాటౌట్) క్రీజులో ఉన్నారు. కుల్దీప్‌కు తోడుగా ఇతర స్పిన్నర్లు, పేసర్లు ఇలాగే అద్భుతంగా బౌలింగ్ చేస్తే ప్రత్యర్థి జట్టు 200 పరుగుల్లోపే చాప చుట్టేసినా ఆశ్చర్యపోనక్కర్లేదు. మరి.. కుల్దీప్ మ్యాజిక్ ఏ రేంజ్ వరకు కంటిన్యూ అవుతుందో చూడాలి.

# టాస్ ఓడినా భారత్‌కు అదిరిపోయే న్యూస్.. అసలైనోడే ఆడట్లేదు




చాంపియన్స్ ట్రోఫీ-2025 ఆఖరాట మొదలైపోయింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన న్యూజిలాండ్ ఫస్ట్ బ్యాటింగ్ చేయాలని డిసైడ్ అయింది. వన్డే క్రికెట్‌లో వరుసగా 15వ సారి టాస్ ఓడిపోయింది టీమిండియా. సారథి రోహిత్ టాస్ కోల్పోవడం ఇది 12వ సారి కావడం గమనార్హం. టాస్ మళ్లీ హ్యాండ్ ఇవ్వడంతో అభిమానులు నిరాశలో కూరుకుపోయారు. అయితే ఒక విషయం మాత్రం మనకు కలిసొచ్చింది. అదే ప్లేయింగ్ ఎలెవన్. న్యూజిలాండ్ తుదిజట్టులో అనూహ్యంగా ఓ మ్యాన్ విన్నర్‌ను తీసుకోలేదు. అతడు ఎవరు అనేది ఇప్పుడు చూద్దాం..కీలక మ్యాచ్‌కు దూరంకివీస్ స్టార్ పేసర్ మ్యాట్ హెన్రీని ప్లేయింగ్ ఎలెవన్‌లోకి తీసుకోలేదు. అతడు మొత్తం చాంపియన్స్ ట్రోఫీ నుంచి తప్పుకున్నాడు. గాయం కారణంగా హెన్రీని ఆడిం చడం లేదని తెలుస్తోంది. అతడి స్థానంలో మరో స్పీడ్‌స్టర్ నాథన్ స్మిత్‌ను రీప్లేస్ చేస్తున్నట్లు కివీస్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ తెలిపాడు. గ్రూప్ దశలో భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో హెన్రీ చెల రేగి బౌలింగ్ చేశాడు. ఏకంగా 5 వికెట్లు పడగొట్టాడు. క్వాలిటీ పేస్‌తో బౌలింగ్ చేస్తూ శుబ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, హార్దిక్ పాండ్యా సహా రవీంద్ర జడేజా, మహ్మద్ షమీని అతడు పెవి లియ న్‌కు పంపించాడు. అలాంటి డేంజర్ బౌలర్ లేకపోవడం భారత్‌కు ప్లస్ పాయింటే. ఇది కివీస్‌కు బిగ్ షాక్ అనే చెప్పాలి. మరి.. హెన్రీ స్థానంలో వచ్చిన నాథన్ స్మిత్ ఎంతమేరకు రాణిస్తాడో చూడాలి.

# ఫైనల్ మ్యాచ్.. ప్లేయింగ్ 11తో ట్విస్ట్ ఇచ్చిన రోహిత్




చాంపియన్స్ ట్రోఫీ-2025 ఫైనల్ మ్యాచ్‌లో భలే ట్విస్ట్ ఇచ్చాడు భారత సారథి రోహిత్ శర్మ. ఊహించని విధంగా సేమ్ టీమ్ కాంబినేషన్‌ను ఎంచుకున్నాడు. టాస్ కోసం గ్రౌండ్‌లోకి వచ్చిన హిట్‌మ్యాన్.. కివీస్‌తో ఫైనల్‌లో ఏయే ప్లేయర్లను బరిలోకి దింపుతున్నాడో ప్రకటించాడు. సెమీఫైనల్ ఆడిన జట్టునే కంటిన్యూ చేస్తున్నట్లు ప్రకటించాడు. ప్లేయింగ్ ఎలెవన్‌లో ఎలాంటి మార్పులు చేయడం లేదని.. విన్నింగ్ టీమ్‌నే కంటిన్యూ చేస్తున్నానని వెల్లడించాడు.భారత జట్టురోహిత్ శర్మ (కెప్టెన్), శుబ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, మహ్మద్ షమి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఒకప్పటి లవర్స్.. ఆత్మీయ ఆలింగనం

ఐఫా అవార్డు వేడుకలో ఆసక్తికర అంశం చోటు చేసుకుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నటీనటులు షాహిద్ కపూర్ కరీనాకపూర్ పక్కపక్కనే ఉండి మాట్లాడుకోవడమే కాకుండా.. ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు,వీడియోలు వైరల్ అవుతున్నాయి. సుమారు 18 ఏళ్ల తర్వాత వీరిద్దరూ కలిసి కనిపించడం బీటౌన్ ప్రియులను విశేషంగా ఆకర్షిస్తోంది. 2007లో విడుదలైన 'జబ్ వి మెట్'తో క్యూట్ పెయిర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు షాహిద్, కరీనా. ఈ సినిమా కంటే ముందు వీరిద్దరూ 'చుప్ చుప్ కే', 'ఫిదా', '36 చైనా టౌన్' వంటి ప్రాజెక్టుల్లో కలిసి పని చేశారు. దీంతో వీరిద్దరూ కొంతకాలం పాటు ప్రేమలో ఉన్నారు. 2007లో విడిపోయారు. ఆ తర్వాత కలిసి నటించినా, ఏదైనా



ఈవెంట్స్‌లో పాల్గొంటే మాత్రం దూరం పాటిస్తూనే ఉన్నారు.

తాజాగా జరిగిన ఐఫా కార్యక్రమంలో వీరిద్దరూ పక్కపక్కనే నిల్చొని కనిపించారు. తొలుత కొన్ని క్షణాల పాటు మాట్లాడుకోవడానికి ఇబ్బంది పడ్డారు. ఫైనల్‌గా సరదాగా మాట్లాడుకున్నారు. నవ్వుకుంటూ ఫొటోలు దిగారు. హగ్ చేసుకున్నారు. ఈ రీయూనియన్‌పై నెటిజన్లు స్పందిస్తూ.. "ఆదిత్య, గీత్‌లను(జబ్ వి మెట్‌లో వీరి పాత్రలు) ఇలా చూడటం సంతోషంగా ఉంది" అని కామెంట్స్ చేస్తున్నారు. దీనిపై షాహిద్ కపూర్ మాట్లాడారు. "ఇది మాకు ఏమాత్రం స్పెషల్ కాదు. చాలా కార్యక్రమాల్లో మేమిద్దరం కలుస్తూనే ఉంటాం. మాకు సాధారణ విషయమే. మా మీట్ ప్రేక్షకులను ఆకర్షిస్తే మంచిదే" అని అన్నారు.

# కోరిన మార్పు వచ్చింది.. ఇంకా రావాలి

జైపూర్‌లో జరిగిన ఐఫా ఉత్సవంలో బాలీవుడ్ తారలు సందడి చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నటి మాధురీ దీక్షిత్ మాట్లాడారు. "చిత్రసీమలోని మహిళలు ప్రతిసారీ తమని తాము నిరూపించుకోవాల్సి వస్తోంది. హీరోల్లాగే మేమూ ప్రేక్షకులను ఆకర్షించగలం. అందరం సమానమే. పారితోషికం విషయంలో కూడా వ్యత్యాసం అలాగే కొనసాగుతుంది. నా కెరీర్‌లో ఎన్నో గొప్ప బలమైన పాత్రలు చేయగలిగాను. 'బేటా', 'దిల్', 'రాజా', 'దిల్ తో పాగల్ హై'.. ఇలా చాలా ఉన్నాయి. నిజంగా నేను ఎంతో ఆస్వాదిస్తూ చేసిన ఒకే ఒక్క చిత్రం 'మృత్యుదండ్'. మాధురీ కమర్షియల్ చిత్రాలే బాగా చేయగలదు అనుకొనేవారు. అలాంటి సమయంలో నాకు ఈ చిత్రంలో అవకాశం వచ్చింది. మహిళా సాధికారతను గొప్పగా



చూపించిన పాత్రను ఇందులో నేను పోషించాను. ఓ మహిళ తలెత్తుకొని నిలిచి తనేంటో చెప్పిన చిత్రం. ఒకప్పుడు హెయిర్ డ్రెస్సింగ్ లాంటి ఒకటో రెండో విభాగాల్లో మాత్రమే స్త్రీలు కనిపించేవారు. నెమ్మదిగా అది మారుతూ వచ్చింది. ఇప్పుడు సినిమాకు సంబంధించిన ప్రతి విభాగంలో ఉన్నారు. నిజంగా ఇది చాలా పెద్ద మార్పు" అని అన్నారు.ఆస్కార్ అవార్డ్ గ్రహీత గునీత్ మోంగా మాట్లాడుతూ "పారితోషికం విషయంలో హీరోహీరోయిన్ల మధ్య చాలా వ్యత్యాసం ఉంది. ఈ విషయంలో నటులు స్పందించాల్సిన అవసరం ఉంది. నాయికా ప్రాధాన్య చిత్రం 'స్త్రీ 2' భారీగా వసూళ్లు తీసుకొచ్చింది. ఇలాంటి అద్భుతాలు ఎన్నో చేయగల సత్తా మహిళల్లో ఉంది. దాని కోసం అవకాశాలు మనమే సృష్టించుకోవాలి. గణాంకాలు చూస్తుంటే కాస్త బాధగానే ఉంది. దర్శకుల్లో మహిళలు మూడు శాతం కంటే తక్కువే ఉన్నారు. నటుల్లో 9 శాతం కంటే తక్కువే ఉన్నారు. కానీ ఈ పరిస్థితి మారాలి" అన్నారు. ఇదే అందరూ కోరుకునేది: మధుబాల"ఏది చెబితే అది చేయాల్సిన పరిస్థితి ఒకప్పుడు నాయికలకు ఉండేది. కానీ రోజులు ఎప్పుడూ ఒకేలా ఉండవు కదా. ఇప్పుడు మారాయి. నేటితరం పక్కా ప్రణాళికతో సినిమాల్లోకి వస్తున్నారు. అందరూ సమానమే అనే ఆలోచనతోనే పనిచేస్తున్నారు.

# ఆ యాడ్ కారణంగా తిప్పల్లో పడ్డ బాలీవుడ్ స్టార్ హీరోలు..

చిత్ర పరిశ్రమలోని నటీనటులు పలు యాడ్స్ లో కనిపిస్తూ ఉంటారు. అటు సినిమాలు చేస్తూనే తమ బ్రాండ్ వాల్యూతో పలు ఉత్పత్తులను సైతం ప్రచారం చేస్తూ ఉంటారు. ఈ లిస్ట్ లో టాలీవుడ్ నుంచి మహేష్ బాబు ముందు ఉంటే ఎన్టీఆర్, రామ్ చరణ్, అల్లు అర్జున్, విజయ్ దేవరకొండ సహా పలువురు నటులు యాడ్ లలో కనిపిస్తున్నారు. ఇక అలానే బాలీవుడ్ లో సైతం బిగ్ బీ అమితాబ్ బచ్చన్ నుంచి యంగ్ హీరో టైగర్ ష్రాఫ్ వరకు పలు అడ్వర్టైజ్మెంట్ లలో సందడి చేస్తూనే ఉంటారు.హిందీ చిత్ర పరిశ్రమలో ఎక్కువగా యాడ్ లలో కనిపించే వారిలో అమితాబ్ తర్వాత షారూఖ్ ఖాన్, అజయ్ దేవ్ గన్ లతో పాటు పలువురు యంగ్ హీరోలు ఉన్నారు. కొంత మంది హీరోలు ఆరోగ్యానికి హానికరమైనటువంటి వాటి యాడ్స్‌కి దూరంగా ఉంటారు. అయితే ఇప్పుడు బాలీవుడ్ స్టార్లు షారుఖ్ ఖాన్, అజయ్ దేవగన్, టైగర్ ఓ యాడ్ కారణంగా చిక్కుల్లో పడ్డారు. అందుకు కారణం వారు ప్రమోట్ చేసిన పాన్ మసాలా యాడ్ అని తెలుస్తోంది. ఈ క్రమంలోనే వారికి జైపూర్‌లోని వినియోగదారుల కమిషన్ నోటీసులు జారీ చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.



ఆ యాడ్ లో.. ఆరోగ్యానికి హానికరమైన గుట్కా ఉత్పత్తిని హీరోలు ప్రమోట్ చేస్తున్నారని జైపూర్‌కు చెందిన న్యాయవాది యోగేంద్ర సింగ్ బడియాల్ కోర్టులో ఫిర్యాదు చేశారు. ప్రజలను తప్పుదారి పట్టించేలా ప్రకటన ఉందని పేర్కొన్నారు. అంతే కాకుండా ఆ యాడ్ లో 'దానె దానె మే కెసర్ కా దమ్' అనే ట్యాగ్‌లైన్ వాడారని గుర్తు చేశారు. కానీ వారు చెప్పినట్లు ఆ ఉత్పత్తిలో అసలు కేశర్ కలిపి లేదని ఆరోపించారు. ఈ క్రమంలోనే కోర్టు హీరోలతో పాటు విమల్ పాన్ మసాలా తయారు చేసే ఇండస్ట్రీస్ చైర్మన్ విమల్ కుమార్ అగర్వాల్‌కు కూడా నోటీసులు జారీ చేసింది.మార్చి 19న కోర్టుకు హాజరు కావాలని ఆదేశించింది. లేకపోతే వారు లేకుండానే విచారణ జరుగుతుందని, నోటీసులు అందుకున్న 30 రోజుల్లోగా స్పందించాలని నటులు, కంపెనీకి ఆదేశాలు ఇచ్చింది. ఈ ప్రకటనలు చూసి సామాన్య ప్రజలు పాన్ మసాలాను విపరీతంగా తింటున్నారని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. ఇది ఆరోగ్యానికి హానికరమని.. క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులకు కారణం అవుతుందని మండిపడ్డారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రకటనలతో జేబీ ఇండస్ట్రీస్ కోట్లాది రూపాయలు సంపాదిస్తోందంటూ యోగేంద్ర సింగ్ ఫైర్ అయ్యారు.మార్కెట్లో కుంకుమ పువ్వు ధర కిలోకు రూ.4 లక్షలు, పాన్ మసాలా ధర కేవలం రూ.5 మాత్రమేనని.. అలాంటిది పాన్ మసాలాలో కుంకుమ పువ్వును ఎలా కలుపుతారంటూ ప్రశ్నించారు. తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసి, సాధారణ ప్రజలను మోసం చేసినందుకు ఉత్పత్తి సంస్థ, ప్రకటనల్లో పాల్గొన్న నటులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారు డిమాండ్ చేశారు. ఈ ప్రొడక్ట్‌ను ఉత్పత్తి చేస్తున్న సంస్థకు భారీ జరిమానా విధించాలని కోరారు. ప్రజల ఆరోగ్యాన్ని నిషేధించాలన్నారు.

# మహేష్ బాబు-రాజమౌళి సినిమాలోని సీన్ లీక్..మోకాళ్లపై అలా నిల్చొని



దర్శక ధీరుడు రాజమౌళి ప్రస్తుతం మహేష్ బాబుతో తన కొత్త సినిమా చేస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా కోసం యావత్తు భారతదేశం మొత్తం కూడా ఎంతో అత్రుతుగా ఎదురు చూస్తోంది. సినిమా తర్వాత రాజమౌళి దర్శకత్వం వహించే సినిమా ఇదే. ఇప్పటి వరకు ప్యాన్ ఇండియా రేంజ్‌లో హిట్లు కొట్టిన రాజమౌళి మహేష్ బాబుతో చేయబోయే సినిమాతో పాన్ వరల్డ్‌పై గురి పెట్టారు. ఆఫ్రికన్ ఫారెస్ట్ నేపథ్యంలో ఉంటుందని కథ రచయిత, రాజమౌళి తండ్రి విజయేంద్ర ప్రసాద్ ఇప్పటికే పలు ఇంటర్వ్యూల్లో చెప్పడం జరిగింది. మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి సైతం ఈ సినిమాకు సంబంధించి రీ రికార్డింగ్ పనులు మొదలుపెట్టారని విజయేంద్ర ప్రసాద్ తెలిపారు. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమాలోని ఓ సీన్ లీక్ అయింది. బెంగళూరు అడవుల్లో చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ సినిమాలోని ఓ సన్నివేశాన్ని ఫోన్‌లో రికార్డ్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ సీన్‌లో మహేష్ బాబు నడుచుకుంటూ వెళ్తోన్న సమయంలో దర్శనం ఇచ్చాయి.

## లక్కీ ఛాన్స్ కొట్టేసిన పవన్ కళ్యాణ్ హీరోయిన్ 'నిధి అగర్వాల్'..



అక్కినేని నాగ చైతన్య సరసన "సవ్యసాచి" సినిమాలో నటించి టాలీవుడ్ కి పరిచయం అయింది 'నిధి అగర్వాల్ '. ఆ తర్వాత అఖిల్ హీరోగా వచ్చిన మిస్టర్ మజ్నులో కూడా నటించింది నిధి. డైనమిక్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ తెరకెక్కించిన "ఇస్మార్ట్ శంకర్" చిత్రం బ్లాక్‌బస్టర్ కావడంతో అమ్మడి దశ మారిపోయింది. పలు వరుస సినిమాల్లో నటించిన ఈ భామ ప్రస్తుతం ఈమె పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న హరిహర వీరమల్లు సినిమాలో నటిస్తుంది. తమిళ్‌లో ఈమెకు అదిరిపోయే క్రేజ్ ఉంది. సోషల్ మీడియా లోనూ యాక్టివ్ గా ఉండే ఈ భామ తన భారీ అందాలను ఆరబోస్తూ కుర్రకారును ఫిదా చేస్తుంది.అయితే మొదట్లో ఈ సినిమాకు క్రిష్ దర్శకత్వం వహించగా పలు కారణాలతో ఆయన చిత్రం నుంచి వైదొలిగారు. ప్రస్తుతం ఈ మూవీకి జ్యోతి కృష్ణ దర్శకత్వం వహిస్తుండగా.. షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ఇప్పటికే ఈ సినిమా రిలీజ్ కావాల్సి ఉండగా.. పాలిటిక్స్ కారణంగా పోస్ట్ పోన్ అవుతూ వచ్చింది. మార్చి 28న ఈ సినిమా పార్ట్ 1 ప్రేక్షకుల ముందుకు రానుంది. అలానే మారుతి దర్శకత్వంలో ప్రభాస్ చేస్తున్న రాజా సాబ్ సినిమాలో కూడా నటిస్తోంది. అయితే ఈ భామకు ఇప్పుడు మరో లక్కీ ఛాన్స్ దక్కినట్టు సమాచారం."నిజమైన ప్రేమ అయితే నా జీవితంలోకి మళ్లీ వస్తావ్.. రష్మి ఎమోషనల్ పోస్ట్"తొలిప్రేమ సినిమాతో డైరెక్టర్ గా పరిచయం అయిన వెంకీ అట్లూరి ప్రస్తుతం ఫుల్ స్వింగ్ లో దూసుకుపోతున్నారు. రంగ్ దే సినిమా తర్వాత రూట్ మార్చిన వెంకీ.. సార్, లక్కీ భాస్కర్ సినిమాలతో వరుసగా హిట్స్ అందుకున్నాడు. ప్రస్తుతం ఆయన సూర్యతో మూవీ ప్లాన్ చేస్తున్నాడు. ఈ సినిమాను సితార ఎంటర్‌టైనమెంట్స్ నిర్మించబోతున్నట్లు సమాచారం.

## అనసూయ చీర కడితే ఆ కిక్కే వేరబ్బా..!



యాంకర్ అనసూయ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. న్యూస్ రీడర్‌గా కెరీర్ మొదలుపెట్టిన అనసూయ తర్వాత యాంకర్‌గా అవతారం ఎత్తింది. ముఖ్యంగా జబర్దస్త్ షో ద్వారా ఫుల్ పాపులారిటీని సంపాదించుకున్న అనసూయ ..తద్వారా పలు సినిమాల్లో కూడా ఛాన్సులు కొట్టేసింది. క్షణం, రంగస్థలం,కథనం, విమానం , పుష్ప, కిలాడి మొదలగు సూపర్ హిట్ సినిమాల్లో నటించింది. ముఖ్యంగా రంగస్థలం సినిమాలో రంగమ్మత్తగా అనసూయ నటనకు మంచి గుర్తింపు లభించింది.అందం, నటనతో అనసూయ చాలామంది అభిమానులను సంపాదించుకుంది. సోషల్ మీడియాలో చెక్కు చెదరని అభిమాన గణం ఆమె సొంతం. అనసూయకు సోషల్ మీడియాలో మిలియన్ల సంఖ్యలో ఫాలోవర్లు ఉన్నారు. ఈ హాట్ బ్యూటీ 40 ఏళ్ల వయస్సులో కూడా యంగ్ స్టార్స్‌కు గట్టి పోటినిస్తోంది. ఫిజిక్ మెయిన్‌టైన్ చేసే విషయంలో ఆమె చూపించే శ్రద్ధకు ఎవరైనా ఫిదా అవాల్సిందే. చీరకట్టిన, మోడ్రన్ డ్రెస్ వేసిన తన చూపులతోనే గుచ్చేసే అనసూయ.. తాజాగా సోషల్ మీడియాలో కొన్ని ఫొటోస్ షేర్ చేసి కుర్రాళ్ళ మతి పోగొట్టింది. అనసూయ తన లేటెస్ట్ ఫొటోలోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.చీరలో ముగ్ధ మనోహరంగా సిద్ధమై కనిపించింది. నవ్వులు చిందిస్తూ అభిమానులకు వినోదం పంచింది. నిండైన చీరలో అనసూయ అభిమానుల మనసులు దోచేసింది.చీర కట్టులో వయ్యారాలన్నీ ఒలకబోస్తూ అనసూయ కుర్రాళ్లకు కను విందు చేసింది. చీరలో కూడా అనసూయ తనదైన శైలిలో అందాలు ఆరబోసింది.

## మలయాళ దర్శకుడితో.. శివ కార్తికేయన్



ఇటీవల కాలంలో ఓ భాషలో సినిమా హిట్ అయితే ఆయా దర్శకులతో సినిమా చేసేందుకు ఆరాట పడుతున్నారు హీరోలు. భాషతో సంబంధం లేకుండా సినిమా చేయడానికి ముందుకొస్తున్నారు. తెలుగు హీరో- తమిళ దర్శకుడు, తమిళ హీరో – మలయాళ దర్శకుడు ఇలా కాంబినేషన్స్ సెట్ అవుతున్నాయి. తాజాగా ఇలాంటి ఒక కాంబినేషన్ సెట్ అయిందని తెలుస్తోంది. 'అమరన్' విజయంతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు శివ కార్తికేయన్. దీంతో ప్రస్తుతం ఆయనతో సినిమాలు చేసేందుకు పరభాషా దర్శకులు కథలు సిద్ధం చేసుకునే పనిలో పడ్డారు. ఈ క్రమంలోనే ఇప్పుడాయన మలయాళ దర్శకుడు చెప్పిన కథకు పచ్చజెండా ఊపినట్లు తెలిసింది. '2018' విజయంతో ఇటు దక్షిణాదిలోనూ.. అటు ఉత్తరాదిలోనూ గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు జూడ్ ఆంథనీ జోసెఫ్. తాజా సమాచారం ప్రకారం అయన దర్శకత్వంలోనే శివ కార్తికేయన్‌తో ఓ చిత్రం చేయనున్నారని తెలిసింది. ఇప్పటికే కథా చర్చలు పూర్తయ్యాయని.. ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ దీన్ని నిర్మించే అవకాశముందని కోలీవుడ్ లో వార్తలు వస్తున్నాయి.

## రెండు సినిమాల్లోనూ డ్యూయెల్ రోల్..



తమిళ స్టార్ సూర్య చేతిలో ప్రస్తుతం మూడు సినిమాలున్నాయి. రెట్రో సూర్య 45 వాడివాసల్ చిత్రాలతో ఆయన బిజీగా ఉన్నారు. వీటిలో సూర్య వరుసగా ద్విపాత్రాభినయం చేయనున్నారని టాక్ నడుస్తోంది. ఆర్జే బాలాజీ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. దీన్ని డ్రీమ్ వారియర్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తోంది. త్రిష కథానాయిక. చిత్రీకరణ దశలో ఉన్న ఈ పాన్ ఇండియా చిత్రంలో సూర్య న్యాయవాదిగా, అయనార్‌గా రెండు పాత్రల్లో కనువిందు చేయనున్నట్లు సమాచారం. ప్రస్తుతం అయనార్ పాత్రకు సంబంధించిన సన్నివేశాల చిత్రీకరణ కొనసాగుతున్నట్లు కోలీవుడ్ మీడియా చెబుతోంది. ఇది ఆధ్యాత్మిక అంశాలతో నిండిన యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది. ఇక ఈ సినిమా తర్వాత సూర్య చేయనున్న 'వాడివాసల్'లోనూ.. ఆయన తండ్రీ-కొడుకుగా ద్విపాత్రాభినయంతో అలరించనున్నట్లు తెలుస్తోంది. దీనికి వెట్రిమారన్ దర్శకుడిగా వ్యవహరించనున్నారు. గతేడాది కంగువా చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చారు .

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861